





# సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
బుధవారం 23-4-2025 పేజీలు: 18

## ఉత్తరాంధ్ర
విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం


### ప్రభుత్వ నిర్లక్ష్యంతో
## తిరుపతిలో గోవులు.. శ్రీకూర్మంలో తాబేళ్లు మృతి
### వైసీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్



**గార, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ :** తిరుపతిలో గోవులు మృతి చెందిన విషాద ఘటనను ప్రజలు ఇంకా మరిచిపోకముందే, ఇప్పుడు శ్రీకూర్మంలో తాబేళ్ల మరణం జరగడం ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని స్పష్టంగా చూపుతోంది. పవిత్ర జంతువులు ప్రాణాలు కోల్పోతున్నాయంటే అది సామాన్యమైన విషయం కాదు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఈ పరిస్థితులు ఏర్పడ్డాయి.. అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ విమర్శించారు.

మంగళవారం ఉదయం శ్రీకూర్మం ఆలయాన్ని సందర్శించిన ఆయన, తాబేళ్ల మరణం జరిగిన ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ, "తిరుపతి గోవుల ఘటన ఇంకా ప్రజల మనసులో ఉంది. అలాంటి ఘటన మర్చిపోకముందే ఇక్కడ తాబేళ్ల మృతి జరుగుతోంది. ఆలయాలు మన సంస్కృతికి ప్రతీకలు. అటువంటి స్థలాల్లో ఉన్న జంతువులను కూడా రక్షించలేకపోతే, అది పాలకుల వైఫల్యమే," అని ధర్మాన పేర్కొన్నారు. "భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చర్యలు తీసుకోవాలి. తాబేళ్ల మరణానికి బాధ్యులెవరో తెలుసుకొని, వారిపై కఠిన చర్యలు తప్పక తీసుకోవాలి. ఇటువంటి దుర్వినియోగాలను భర్తీ చేసేందుకు ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరించాలి," అని ఆయన స్పష్టం చేశారు. ఈ పర్యటనలో ధర్మాన కృష్ణ దాస్ వెంట పార్టీ సీనియర్ నాయకులు ఎంవీ పద్మావతి, గొండు రఘురాం, గొండు కృష్ణమూర్తి, మార్పు పృథ్వి, అంబటి శ్రీనివాస్, మూకళ్ళ తాతబాబు, బరాటం నాగేశ్వరరావు, వైవీ.శ్రీధర్, గేదెల పురుషోత్తం, పొన్నాడ రుషి తదితరులు ఉన్నారు.

## 28న మేయర్ పదవికి ఎన్నిక



**విశాఖపట్నం , ఏప్రిల్ 22:** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ పదవికి ఎన్నికను 2025 ఈనెల 28న ఉదయం 11 గంటలకు నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ ఆదేశాలను జారీ చేశారని విశాఖ జిల్లా కలెక్టర్ , జీవీఎంసీ ఇన్చార్జి కమిషనర్ ఎమ్. ఎన్. హరేందిర ప్రసాద్ మంగళవారం పత్రికా ప్రకటనలో తెలియజేశారు. ఈ నోటిఫికేషన్ ప్రకారం ఈ నెల 24వ తేదీ లోపల మేయర్ ఎన్నికల షెడ్యూల్‌ను ఫారమ్-2 ప్రకారం జీవీఎంసీ ఎన్నికైన సభ్యులు, ఎక్స్-ఆఫీషియో సభ్యులకు మేయర్ ఎన్నికల నిమిత్తం ప్రత్యేక సమావేశానికి హాజరు కావాలని నోటీసు ఇవ్వడం జరుగుతుందన్నారు. మేయర్ ఎన్నికల కోసం ప్రత్యేక సమావేశం ఈనెల 28న ఉదయం 11 గంటలకు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు.




# అల భోగాపురానికి.. రయ్.. రయ్..

- **గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్ట్ కనెక్టివిటీకి 15 రహదారుల అభివృద్ధి**
- **రూ.392 కోట్లతో రోడ్ల నిర్మాణాలకు ప్రణాళికలు**
- **వచ్చే ఏడాది జూన్ నాటికి పూర్తి చేయాలని లక్ష్యం**
- **త్వరలోనే పనులు చేపట్టనున్న ఆర్ అండ్ బీ, వీఎంఆర్‌డీఏ, జీవీఎంసీ**

(మేజర్ న్యూస్, సిటీ ప్రతినిధి)

భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్‌కు కొత్త రహదారులు ఏర్పాటు కానున్నాయి. విశాఖ నుంచి విమానాశ్రయానికి వేగంగా రాకపోకలు సాగించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు త్వరలోనే అందుబాటులోకి రానున్నాయి. ఇందు కోసం 15 కొత్త రహదారుల నిర్మాణాలకు ప్రణాళికలు సైతం సిద్ధమయ్యాయి. త్వరలోనే టెండర్లు పిలిచేందుకు వీఎంఆర్‌డీఏ అధికారులు కసరత్తు చేస్తున్నారు. మరో నెల రోజుల్లో రహదారుల నిర్మాణ పనులు ప్రారంభించే లక్ష్యంతో చర్యలు చేపడుతున్నారు. ఎయిర్‌పోర్టు నుంచి తొలి విమానం ఎగిరేలోపు వచ్చే ఏడాది జూన్ నాటికి ఈ రోడ్లను అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. రూ.392 కోట్ల అంచనా వ్యయంతో 82.08 కిలోమీటర్ల మేరకు విస్తరణ, కొత్త రోడ్లను అభివృద్ధి చేయనున్నారు.

**మార్పులు.. చేర్పులు..**

విశాఖ నుంచి భోగాపురం విమానాశ్రయానికి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు జాతీయ రహదారికి అనుసంధానంగా 15 ప్రత్యామ్నాయ రోడ్లను అభివృద్ధి చేయాలని గతంలో వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. వీటిని మాస్టర్ ప్లాన్‌లో కూడా చేర్చింది. ఇప్పటికే ఒక రోడ్డు పూర్తి కాగా.. మిగిలిన 14 రహదారుల నిర్మాణానికి అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ఈ రహదారుల్లో మార్పులు చేయాలని నిర్ణయించింది. గతంలో వైఎస్సార్‌సీపీ నేతలు తమకు అనుకూలంగా మాస్టర్‌ప్లాన్ రహదారులను ఏర్పాటు చేసుకున్నారని కూటమి ప్రజాప్రతినిధులు ఆరోపణలు (తరువాయి 2వ పేజీలో)

### నేడే పదో తరగతి
## ఫలితాలు



**విశాఖపట్నం, ఏప్రిల్ 22, మేజర్‌న్యూస్ :** ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న పదో తరగతి పరీక్షా ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విడుదలకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసింది. ఈ సారి ఏకంగా ఫలితాలను ఆయా విద్యార్థుల మొబైల్ ఫోన్లకు అందించేందుకు కూడా ఏర్పాట్లు చేసింది. విశాఖ జిల్లా నుండి 29,927 మంది విద్యార్థిని విద్యార్థులు పరీక్షలు రాశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 17వ తేదీ నుంచి ప్రారంభమై ఏప్రిల్ 1వ తేదీ వరకు జరిగాయి. ప్రతీ రోజు ఉదయం 09.30 గం. నుండి మధ్యాహ్నం 12.45 వరకు

(తరువాయి 2వ పేజీలో)

## మేయర్‌ను తొలగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు



**విశాఖపట్నం, ఏప్రిల్ 22, మేజర్‌న్యూస్ :** మహా విశాఖ నగర పాలక సంస్థ మేయర్ గొలగాని వెంకట హరికుమారిని తొలగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈనెల 19న కూటమి నేతలు అవిశ్వాసం పెట్టడం.. 74 మంది కార్పొరేటర్ అవిశ్వాసానికి ఓటు వేయడంతో మేయర్‌పై అవిశ్వాసం నెగ్గింది. దీంతో ఇన్‌చార్జి కమిషనర్, ప్రీసైడింగ్ ఆఫీసర్ ఎమ్.ఎన్. హరేందిర ప్రసాద్ ఈ అవిశ్వాసంపై సమగ్ర నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి అందజేశారు. దీంతో రాష్ట్ర పట్టణ పురపాలక శాఖ మంగళవారం మేయర్‌ను తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

## తారకరామా తీర్థసాగర్‌ను పూర్తి చేస్తాం: మంత్రి నిమ్మల



4వ పేజీలో

## హరిజన కాలనీ పాఠశాల పిల్లలను వేరే పాఠశాలకు తరలించేది లేదు



**పూసపాటిరేగ, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:** మండలంలోని కుమిలి హరిజన కాలనీకి చెందిన పాఠశాల విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాఠశాలకు తాళాలు వేసి మంగళవారం నిరసన తెలిపారు. తమ పాఠశాల అయిన హరిజన కాలనీ చెందిన పాఠశాలలో చదువుతున్న విద్యార్థులను బిట్ టు పాఠశాలలో కలపడం ఎంతవరకు సమంజసం అంటూ అధికారుల తీరును తప్పుపట్టారు. విద్యార్థులను వేరే పాఠశాలలో తమ విద్యార్థులను చేర్పించేందుకు ఎంత మాత్రమూ ఒప్పుకునేందుకు అంగీకరించబోమంటూ పాఠశాల వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల వద్ద జరుగుతున్న గందరగోళాన్ని తెలిసిన జనసేన నాయకుడు తల్లి గౌతమ్ రెడ్డి తన అనుచరులతో కలిసి వచ్చి విద్యార్థుల తల్లిదండ్రులకు సంఘీభావం తెలిపారు.అదే సమయంలో పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పాఠశాలకు చేరుకున్న మండల విద్యాధికారులు రాజ్ కుమార్, పాపి నాయుడులు విద్యార్థుల తల్లిదండ్రులను నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ ఈ విషయాన్ని ఎమ్మెల్యే లోకం నాగ మాధవి దృష్టికి తీసుకువెళ్లి హరిజన పాఠశాలకు చెందిన విద్యార్థులను వేరే పాఠశాలలో కాకుండా హరిజన కాలనీలో ఉన్న పాఠశాలలోనే ఉండే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులతో కలిసి వెళ్లి వివరిస్తామని, తర్వాత గ్రీవెన్స్ లో కలెక్టర్ దృష్టికి కూడా తీసుకెళ్తామన్న విషయాన్ని మండల విద్యాధికారుల సమక్షంలో వివరించారు. విద్యార్థులు తల్లిదండ్రులు కూడా తమ పాఠశాలకు చెందిన విద్యార్థులను వేరే పాఠశాలలో చేర్పించేందుకు ప్రయత్నిస్తే తమ విద్యార్థులను ప్రైవేట్ పాఠశాల కు చేర్పిస్తామంటూ హెచ్చరించారు. దీనితో మండల విద్యాధికారులు చేసేది లేక వెను తిరిగారు.

### కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో
## అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజ



**వన్‌టౌన్, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:** కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో మంగళవారం అష్టదళ పద్మారాధన ప్రత్యేక పూజను నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి 108 స్వర్ణ పుష్పాలతో ఉభయదాతల చేతుల మీదగా వేద పండితులు పూజను జరిపించారు. అలాగే ఉదయం మధ్యాహ్న సాయంత్ర సమయాల్లో అమ్మవారికి పంచామృతాభిషేకాలు చేశారు.పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

(మొదటి పేజీ తరువాయి)

## అల భోగాపురానికి.. రయ్.. రయ్..

చేస్తున్నారు. వైఎస్సార్‌సీపీ నేతల భూముల మీదుగా మాస్టర్‌ప్లాన్ రహదారులు వెళ్లేలా చేశారని, ప్రణాళికబద్ధంగా ప్లాన్లను సిద్ధం చేయాలని ప్రజాప్రతినిధులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ తరుణంలో ఈ కొత్త రహదారుల ప్రణాళికలను మళ్లీ కొత్తగా సిద్ధం చేశారు. వీటి నిర్మాణాలను వీఎంఆర్‌డీఏతో పాటు జీవీఎంసీ, ఆర్ అండ్ బీ శాఖలు చేపట్టనున్నాయి. అయితే అత్యధికంగా 8 రహదారుల నిర్మాణ బాధ్యతను వీఎంఆర్‌డీఏ తీసుకుంటోంది. ఆర్ అండ్ బీ 3, జీవీఎంసీ 2 రోడ్లను నిర్మించనున్నాయి. మిగిలిన నాలుగు రహదారులను కూడా జీవీఎంసీ, ఆర్ అండ్ బీలతో కలిపి వీఎంఆర్‌డీఏ అభివృద్ధి చేయనుంది.

### 8 విస్తరణ.. 15 కొత్త రోడ్లు

ఈ 15 రహదారులలో 8 రోడ్లను విస్తరించనున్నారు. మిగిలిన ఏడు రోడ్లను కొత్తగా అభివృద్ధి చేయనున్నారు. విజయనగరం జిల్లా అయినాడ జంక్షన్ నుంచి రింగ్‌రోడ్-ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ మధ్య 9 మీటర్ల రోడ్డు ఉండగా.. దాన్ని 24 మీటర్లకు విస్తరించనున్నారు. తగరపువలస(చిట్టివలస రోడ్డు) నుంచి మూలకుద్దు మధ్య ఉన్న రోడ్డును 45 మీటర్లకు, దొరతోట రోడ్డు జంక్షన్ నుంచి కుమ్మరిపాలెం మధ్య 60 మీటర్లకు, బోయపాలెం జంక్షన్ నుంచి మంగమారిపేట జంక్షన్, శివశక్తి నగర్ నుంచి హరిత ప్రాజెక్ట్స్, అడవివరం నుంచి గండిగుండం, పినగాడి నుంచి వేపగుంట రోడ్లను విస్తరించనున్నారు. అలాగే దాకమర్రి-రావాడ, చిప్పాడ-పోలిపల్లి(దివీస్ రోడ్డు), నేరెళ్లవలస-తాళ్లవలస, గంభీరం-గంభీరం హైవే, పరదేశిపాలెం-గంభీరం, వేపగుంట-జుత్తాడల మధ్య కొత్త రహదారులను అభివృద్ధి చేయనున్నారు.

### వచ్చే ఏడాది జూన్‌కు పూర్తి

భోగాపురం విమానాశ్రయం పనులు పూర్తయ్యేలోగా ఈ రహదారులను అందుబాటులోకి తీసుకురావాలన్న లక్ష్యంతో ప్రణాళికలు సిద్ధం చేశారు. విశాఖ నుంచి ఎయిర్‌పోర్టుకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా రాకపోకలు సాగించేందుకు అనువుగా ప్రత్యామ్నాయ రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. ఇందుకు సంబంధించి టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంభిస్తాం. వచ్చే ఏడాది జూన్ నాటికి ఈ రోడ్లను పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం.

**- కె.ఎస్.విశ్వనాథన్,** మెట్రోపాలిటన్ కమిషనర్

| రహదారి | నిర్మాణ శాఖ | కి.మీ. |
|---|---|---|
| అయినాడ జంక్షన్-ఐస్ ఫ్యాక్టరీ జంక్షన్ | ఆర్ అండ్ బీ | 6.5 |
| దాకమర్రి-రావాడ | వీఎంఆర్‌డీఏ | 6.66 |
| చిప్పాడ-పోలిపల్లి(దివీస్‌రోడ్డు) | వీఎంఆర్‌డీఏ | 6.32 |
| తగరపువలస-మూలకుద్దు | జీవీఎంసీ | 3.6 |
| నేరేళ్లవలస-తాళ్లవలస | వీఎంఆర్‌డీఏ | 4 |
| దొరతోట జంక్షన్-కుమ్మరిపాలెం | ఆర్ అండ్ బీ | 6.2 |
| బోయపాలెం-మంగమారిపేట | వీఎంఆర్‌డీఏ | 6 |
| గంభీరం-గంభీరం ఎన్‌హెచ్16 | వీఎంఆర్‌డీఏ | 2.2 |
| పరదేశిపాలెం-గంభీరం | వీఎంఆర్‌డీఏ | 1.4 |
| మారికవలస-తిమ్మాపురం | జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ | 6.3 |
| శివశక్తినగర్-హరిత ప్రాజెక్ట్స్ | జీవీఎంసీ, వీఎంఆర్‌డీఏ | 1.7 |
| అడవివరం-గండిగుండం | ఆర్అండ్‌బీ, వీఎంఆర్‌డీఏ | 8 |
| గండిగుండం-చింతలపాలెం | వీఎంఆర్‌డీఏ | 9.9 |
| వేపగుంట-జుత్తాడ | జీవీఎంసీ | 6.05 |
| పినగాడి-వేపగుంట | ఆర్ అండ్ బీ | 7.25 |

## నేడే పదో తరగతి ఫలితాలు

పరీక్షలు రాశారు. జిల్లా నుంచి 26,523 మంది విద్యార్థులు రెగ్యులర్‌గా, 1404 మంది విద్యార్థులు ప్రైవేట్ అభ్యర్థులుగా పరీక్షలకు హాజంచాయ్యారు. వీరిలో రెగ్యులర్ విద్యార్థులు 15,094 మంది బాలురు కాగా, 13,429 మంది బాలికలునర్నారు. 265 మంది వికలాంగు విద్యార్థుల సౌలభ్యం కోసం పరీక్షా కేంద్రాల్లోని గ్రౌండ్ ఫ్లోర్లో పరీక్షలు రాసేందుకు ఏర్పాట్లు చేశారు. విశాఖ కేంద్రంగా పరీక్షల నిర్వహణ కోసం 134 సాధారణ కేంద్రాలు ఎంపిక చేయగా వాటిలో 48 ఎ కేటగిరీ కేంద్రాలు, 71 బి కేటగిరీ కేంద్రాలు, 09 సి కేటగిరీ కేంద్రాలున్నాయి. జిల్లాలో ముందుస్తుగా గుర్తుంచిన సమస్యాత్మక 6 పరీక్ష కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. పరీక్షల సక్రమ నిర్వహణ కోసం 134 పరీక్షా కేంద్రాలకు 134 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 134 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు మరియు 1472 మంది ఇన్విజిలేటర్లను నియమించి ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరీక్షలను విజయవంతంగా ముగించారు.

# రైతులను ఆదుకోండి
## సుంకరి రమణమూర్తి



**గుర్ల, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:** తారకరామా తీర్థసాగర్ ప్రాజెక్టు భూ నిర్వాసితులను మరియు ఈ ప్రాంత రైతులను ఆదుకోవాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఉత్తరాంధ్ర విద్యార్థి సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ సుంకరి రమణమూర్తి రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు విజ్ఞప్తి చేశారు. మంగళవారం తారకరామ తీర్థ సాగర్ ప్రాజెక్టు పరిశీలనకు వచ్చిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు సాదర స్వాగతం చెబుతూ, ముందుగా ఈ ప్రాంత రైతులను ఆదుకోవడానికి సరైన ప్రణాళికతో మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావడం, ముఖ్యమంత్రి చంద్రబాబు పరిపాలన దక్షతతో సీనియర్ శాసనసభ్యులు కిమిడి కళా వెంకటరావు లాంటి రైతు సంక్షేమ వాదుల సూచనలతో రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి పరచడం, ప్రతి ఎకరాకు సాగునీటినందించే ధ్యేయంతో ముందుకెళ్లడం హర్షించదగ్గ విషయమని తెలియజేస్తూ, ఈ ప్రాంత రైతులు పక్షాన రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం ఈ ప్రాంత రైతుల సమస్యను వివరిస్తూ, తారకరామ తీర్థ సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి కావలసిన భూ సేకరణ లో భూములు కోల్పోయిన రైతులను ఆర్థికంగా ఆదుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేస్తూ, విలువ గల భూములను అప్పట్లో తక్కువ నష్టపరిహారానికి ఇచ్చి, భూములు కోల్పోయిన రైతులు ప్రస్తుతం దీన స్థితిలో ఉన్నారని, వారిని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఈ ప్రాంత రైతుల భూములను తీసుకొని ప్రాజెక్టును నిర్మించినప్పటికీ ప్రాజెక్టు వలన ఈ ప్రాంత రైతులకు ఎటువంటి ఉపయోగం లేదని, రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమార్గం ఈ ప్రాంత వాసులకు కూడా సాగునీరు తాగునీరు ఈ ప్రాజెక్టు ద్వారా అందించేటట్టు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గత వైకాపా ప్రభుత్వం తారకరామ తీర్థసాగర్ ను అభివృద్ధి పరచడంలో విఫలమైందని ఈ ప్రాంత రైతులను మోసం చేసిందని విమర్శిస్తూ, కనీసం ఈ ప్రాజెక్టు సందర్శనకు వచ్చిన పర్యాటకుల భద్రత నిమిత్తం ముందస్తు చర్యలు చేపట్టకపోవడం వలన 2023-24 సంవత్సరంలో ముగ్గురు పర్యాటకులు దుర్మరణం పాలయ్యారని, ఇప్పటికైనా భద్రత నిమిత్తం ముందస్తు చర్యలు చేపట్టి, రెయిలింగ్స్, మరియు ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. రైతు సమస్యలను విన్న మంత్రి రామానాయుడు స్పందిస్తూ, ఇది రైత సంక్షేమ ప్రభుత్వమని, రైతుకి ఏ ఎటువంటి కష్టం వచ్చిన ఆదుకోవడానికి చంద్రబాబు గారి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొంటూ, రైతు సమస్యలను పరిశీలించి పరిష్కరించేందుకు తగిన చర్యలు చేపట్టాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మరియు విద్యార్థి సేన నాయకులు కార్యకర్తలు విద్యార్థులు యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### టింపనీ రన్నింగ్ పోటీలో
## విజేతగా నిలిచిన మోక్షిత్

**విశాఖపట్నం, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:** సుమారు పదివేల మంది విద్యార్థులు కలిగిన టింపనీ పాఠశాలల రన్నింగ్ రేస్ పోటీలలో తొమ్మిదో తరగతి చెందిన శేఖరమంత్రి మోక్షిత్ విజేతగా నిలిచాడు. మంగళవారం ఉదయం ధరిత్రీ దినోత్సవాన్ని పురస్కరించుకొని విశాఖ బీచ్ రోడ్డు లో నిర్వహించిన మారథాన్ పోటీలో సుమారు 400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. ఇందులో భాగంగా ఏడు , ఐదు , మూడు కిలోమీటర్ల లకు సంబంధించిన పోటీలలో 5 కే ఎం ఛాంపియన్ గా నిలిచి 5000 రూపాయల బహుమానాన్ని, ప్రశంసా పత్రాన్ని ముఖ్య అతిథి నగర పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా స్వీకరించాడు. గతంలో కూడా పాఠశాల స్పోర్ట్స్ మీట్లో మోక్షిత్ అతని సోదరుడు ప్రీతమ్ శేఖర మంత్రి, ఇరువురు కలిసి 20 పథకాలు సాధించారు.




# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావేదిక..




డుంబ్రిగుడ, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:- ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే ప్రజావేదికని గసభ సర్పంచ్ సునీత అన్నారు. మండలంలోని గసభ పంచాయితీలో మొర్రిగుడ గ్రామంలో సర్పంచ్ సునీత ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా రచ్చబండ ప్రారంభ ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ సునీత మాట్లాడుతూ గ్రామ పంచాయితీ 15 ఆర్థిక సంఘం నిధులు సుమారు రెండు లక్షల రూపాయలు వెచ్చించి నిర్మాణం చేసామని చెప్పారు. ఈ ప్రజా వేదిక ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామ సమస్యలు చర్చించుటకు ఉపయోగించాలని కోరారు. ఒక్క రూపాయి వృద్ధా చేయకుండా ఇప్పటికే తాగునీరు, పాఠశాల, అంగన్వాడి భవనాలు మరమ్మత్తు పనులు, వీధి దీపాలు, పారిశుద్ధ్య నిర్వహణ చేస్తున్నామని ఆమె చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ జ్యోత్స్న, మాజీ సర్పంచ్ పాంగి. సురేష్ కుమార్, వార్డు మెంబర్స్ సత్యనారాయణ, రాజ్ కుమార్, గోపాల్, ఆనందరావు, మోహన్ దాస్, పీసా ఉపాధ్యక్షులు గోవింద్, కృష్ణమూర్తి, సచివాలయ సిబ్బంది, గ్రామ పెద్దలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పౌష్టికాహార ఉత్సవ ర్యాలీ...





డుంబ్రిగుడ, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:- మండ లంలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏడవ పౌష్టికాహార పక్షో ఉత్సవాలు ఏప్రిల్ 8 నుండి 22 వరకు జరిగాయి. పౌష్టిక ఆహార ఉత్సవాలు భాగంగా మండల కేంద్రంలోని ఐ సి డి ఎస్ సి డి పి ఓ నీలిమ ఆధ్వర్యంలో మంగళవారం అంగన్వాడి కార్యకర్తలు పౌష్టికాహారం, చిన్నారులు తీసుకోవలసిన ఆరోగ్యకరమైన జాగ్రత్తలపై ఫ్లెక్సీలతో నినాదాలతోఐసీడీఎస్ కార్యాలయం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం చేపట్టారు. ఈ సందర్భంగా చిన్నారులకు కావలసిన ఆరోగ్యకరమైన ఆహార పదా ర్థాలపై, చిన్నారులకు జ్ఞానము రావాలన్న తల్లిపాలతోనే మొదలవుద్దని, చిన్నారుల ఆకలి గుర్తించి సమయానికి పౌష్టి కాహారం అందించాలని, చిరుధా న్యాలను మరవద్దు ఆరోగ్యానికి అవి ముద్దని పలు నినాదాలతో అవగాహన పరుస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రూ.1లక్ష దాటిన బంగారం

**పెళ్లిళ్లు సీజన్ కావడంతో**
**సామాన్యుడికి అందనంత ఎత్తులో ఉన్న బంగారం ధరలు .**

నర్సీపట్నం, ఏప్రిల్ 22 మేజర్ న్యూస్: ఒకపక్క బంగారం ధరలు ఆకాశాన్ని అంటుతుంటే సామాన్యులు బంగారం కొనడానికి భయపడుతుంటే ఇదే అదునుగా నర్సీపట్నం లో కొంతమంది బంగారు వర్తకులు తరుగు మజూరి పేరుతో భారీ దోపిడీ చేస్తున్నారు. నర్సీపట్నంలో బంగారం కొనుగోలు చేయాలంటే ప్రజలు ఆలోచించుకోవాలని ప్రజలు గుసగుసలాడుతున్నారు. పల్లెటూరు నుంచి వస్తున్న కొంతమంది అమాయకులను బుట్టలో వేసుకొని భారీగా దోపిడీ చేస్తున్నారని అంటున్నారు. కోట్లాది బంగారం వ్యాపారం నిర్వహిస్తూ అ ప్రజల్ని ఇటు ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నట్లు తెలుస్తుంది. జీఎస్టీ. సేల్ టాక్స్ ఎగనామం పెట్టి తప్పుడు బిల్లులు ఇస్తూ ప్రభుత్వానికి వచ్చే ఆదాయానికి గండి కొడుతున్నట్టు తెలుస్తుంది. అధికారులు స్పందించి బంగారం షాపులపై నిఘా పెట్టి ప్రభుత్వానికి రావలసిన ఆదాయాన్ని రాబడితే బాగుంటుందని అంటున్నారు. రిటైల్ మార్కెట్లోనూ రికార్డు స్థాయిలో బంగారం ధరూ. లక్ష మార్కు దాటి దూసుకెళ్తున్న పసిడి హైదరాబాద్ లో 24క్యారెట్ల 10. గ్రాములు .1,02,062 ఎం సి ఎక్స్. లో కూడా పసిడి ధరల దూకుడు ఈరోజు రూ. 1600కిపైగా పెరిగిన బంగారం ధరలు ఈరోజు మరల పెరిగి అదుపు లేకుండా పరుగులు పెడుతున్నాయి. కేవలం పెట్టుబడి సాధనంగానే కాకుండా, భారతీయ సంస్కృతిలో అంతర్భాగమైన పసిడి, ఇప్పుడు సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అందని ద్రాక్షలా మారుతోంది. తాజాగా, 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం తులం (10 గ్రాములు) ధర ఏకంగా రూ.1,02,062కి చేరి సరికొత్త రికార్డు సృష్టించింది. లక్ష రూపాయల గీతను దాటడం,



బంగారం మార్కెట్‌లో పెను సంచలనంగా మారింది. అక్షయ తృతీయ ముందు బంగారం ధరలు ఈ స్థాయిలో పెరగడం భారత దేశ మధ్య తరగతి ప్రజలను కలవర పెడుతుంది..అయితే, ప్రస్తుతం నమోదవు తున్న ధరలు చూస్తుంటే, సామాన్యుడు తులం బంగారం కొనడం కష్ట సాధ్యంగా మారింది. చిన్న చిన్న ఆభరణాలు కొనాలన్నా వేలకు వేలు ఖర్చు చేయాల్సిన పరిస్థితి. ఇది ముఖ్యంగా మధ్యతరగతి కుటుంబాల బడ్జెట్‌పై తీవ్ర ప్రభావం చూపుతోంది. బంగారం కొనాలనే కలను తాత్కాలికంగా వాయిదా వేసుకోవాల్సిన దుస్థితి నెలకొంది. మొత్తం మీద, పసిడి ధరలు రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. బంగారం ఇంతలా పెరగడానికి పెట్టుబడ దారులకు ఇది లాభదాయకంగా ఉన్నప్పటికీ, ఆభరణాలుగా కొనుగోలు చేయాలనుకునే సామాన్య లకు మాత్రం బంగారం మరింత దూరమవుతోంది. ఈ ధరల పెరుగుదల దేశ ఆర్థిక రాజధాని ముంబైలో కిలో వెండి ధర లక్ష రూపాయల మార్కును అధిగమించి రూ.1,01,000 వద్ద ట్రేడవుతోంది.. నర్సీపట్నంలో బంగారం కొనుగోలు చేసే బదులు పెద్ద షోరూం లో కొంటె ఖచ్చితంగా హాల్ మార్క్ తో గ్యారెంటీ వస్తువులు. పక్క రేటు నిర్ధారణతో అందరికీ ఒకేలాగా రేటు లభిస్తాయి అని ప్రముఖ వర్తకులు తెలియజేస్తున్నారు

# వక్స్ 2025 చట్టాన్ని వ్యతిరేకిస్తూ ముస్లింలు భారీ ర్యాలీ



నర్సీపట్నం ఏప్రిల్ 22 మేజర్ న్యూస్: వక్స్ బోర్డు.

చట్టం 2025 సవరణకు వ్యతిరేకంగా సోమవారం నర్సీపట్నంలో ముస్లింలు. పురుషులు మహిళలతో కలిసి వేల సంఖ్యలో భారీ ర్యాలీ నిర్వహించారు. నర్సీపట్నం జామియా మసీదు నుంచి ర్యాలీ ప్రారంభించి అబీద్ సెంటర్, పాల్ ఘాట్ సెంటర్, ఆర్డీవో కార్యాలయం మీదుగా ర్యాలీ నిర్వహించి శ్రీకన్య కూడలిలో మానవహారం నిర్వహించారు. అనంతరం ఆర్డీవో వివి.రమణకు వినతిపత్రం అందజేశారు. అనంతరం . ఈ ధర్నాకు కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం పెద్దలు మాట్లాడుతూకేంద్ర ప్రభుత్వము చట్ట సవరణ చేసిన "వక్స్-2025" సవరణ చట్టాన్ని రాష్ట్రంలో అమలు కా కుండా చేయుట గురించి ముస్లిమ్స్ ర్యాలీ నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వము "వక్స్- 2025 సవరణ" బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి దానిని చట్టంగా మార్చి ముస్లింలకు కేంద్ర ప్రభుత్వం యొక్క ఈ చర్య మత స్వేచ్ఛ, లౌకిక స్ఫూర్తి, సమానత్వం అనే రాజ్యాంగ విలువలను పరిగణనలోనికి తీసుకోలేదనిఅని. దీనితో పాటు సంయుక్త పార్లమెంటరీ సంఘం అభిప్రాయాలు మరియు అభ్యంతరాలను కూడ పరిగణనలోనికి తీసుకొనకుండ కేంద్ర ప్రభుత్వము వారు ఈ బిల్లును ఉభయ సభలలో ఆమోదించియున్నారు.

# పోలీసు నిఘలో ఇల్లును ఉంచుతాం

**నర్సీపట్నం సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు.**



నర్సీపట్నం ఏప్రిల్ 22 మేజర్ న్యూస్:అనకాపల్లి జిల్లా ఎస్పీ ఉత్తర్వులు మేరకు నర్సీపట్నంలో ఎవరైనా సరే ఇల్లు వదిలి కొన్ని రోజులు సెలవులకు తీర్థ యాత్రలకు. శుభకార్యాలకు బయటకు వెళ్లాల్సి వస్తే 11 2 కి కాల్ చేసి సమాచారం అందజేసిన సరే లేకపోయినట్లయితే నేరుగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఇన్ఫర్మేషన్ తెలియజేస్తే ఎల్ హెచ్ ఎం ఎస్ అధునాతన కెమెరాలను మీ ఇంటికి వచ్చి అమర్చడం జరుగుతుంది అని నర్సీపట్నం పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తెలిపారు. దొంగతనాలను అరికట్టడం కోసం ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని సీఐ తెలిపారు.

# మా ఇంటికి కొత్త స్మార్ట్ మీటర్లు వద్దు పాత మీటర్లే ముద్దు

వి.మాడుగులమేజర్ న్యూస్ : మండల కేంద్రం లో బస్ కాంప్లెక్స్ వద్ద స్మార్ట్ కరెంట్ మీటర్ వద్దు పాత మీటర్లే ముద్దు అంటూ నినాదాలు చేసి పోస్టర్లు విడుదల చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఇరట.నరసింహమూర్తి మాట్లాడుతూకరెంట్ చార్జీలు పెంచబోమని మా ప్రభుత్వం వస్తే కరెంటు సార్జీలు తగ్గిస్తామని ఎన్నికల్లో టిడిపి కూటమి హామీ ఇచ్చింది స్మార్ట్ మీటర్లు వద్దని పెడితే పగలగొట్టండి అని ప్రతిపక్షంలో ఉండగా లోకేష్ పిలుపునిచ్చారు ఇప్పుడు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం షాపులకు ఇల్లులకు స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు మన కరెంటు బిల్లులో 15 వేల రూపాయలు వాయిదాలు పద్ధతిలో వసూలు చేస్తామని డిమాండ్ బట్టి రాత్రిపూట ఎక్కువ చార్జీలు వసూలు చేస్తారని ఈ ఓప్పందం చేసుకోవడానికి తోలి నుండి సిపిఎం పార్టీ వ్యతిరేకిస్తున్నది రాష్ట్ర విద్యుత్ నియంత్రణ మండలి ఎదుట పబ్లిక్ హీరింగ్ సందర్భంలో



కరెంటు చార్జీలు పెంచొద్దని తెలియజేసిన ఒప్పందం సోలార్ విద్యుత్ యూనిట్ 1. 99 రూపాయలకి టెండర్లు పాడిన సెకి తో 2 రూపాయల 49 పైసలకి ఒప్పందం చేసుకున్నారు దీని వలన ప్రజలపై కరెంటు సార్జీలు భారం పెరుగుతుంది 2022 - 23 వాడుకున్న కరెంటు ఆనాడు బిల్లులు కట్టినా మళ్లీ సర్దుబాటు చార్జీల పేరుతో 15.48 కోట్ల రూపాయలు భారం వేయడం దుర్మార్గం అంటూ చార్జీలు పెంపు ఇటు స్మార్ట్ మీటర్లతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జనాన్ని ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి అందుకే పార్టీలకతీతంగా రాష్ట్ర ప్రజలు అందరూ ప్రభుత్వాలను నిలదీయాలి స్మార్ట్ మీటర్లు ఆపాలని పెంచిన చార్జీలు ట్రూ ఆఫ్ చార్జీలు రద్దు చేయాలని జరిగే పోరాటాల్లో ప్రజలందరూ కూడా భాగస్వామి కావాలని కోరారు ఈ క్రమంలో కర్రీ నాగరాజు. గాలి కిరణ్ కుమార్. షేక్ చాందిని. మహేష్. పెంటోజి. గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# రెండేళ్లగా ఏపీఓ కుర్చీ ఖాళీకి కారణమేంటి?



- ఎవరికోసం -ఎందుకోసం- ఎన్నాళ్లీ నిరీక్షణ.!
- సమర్ధుడు లేకనా.! సమయం లేకనా.!
- అధికారులు ఆలోచించాలి. ఏపీఓను నియమించాలి.!

**మెరకముడిదాం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్:** ఎన్నాళ్ళో వేచిన ఉదయం, ఎప్పటికీ వీడేను ఈ సస్పెన్స్ అన్నట్లు ఉంది మండల ఉపాధి హామీ కార్యాలయము ఏపీవో ఉద్యోగం. ఒక పక్క తీవ్ర పని ఒత్తిడి, మరోపక్క ఫీల్డ్ అసిస్టెంట్లు పై పిర్యాదులు వాటిని పరిష్కరించే భాగంలో మానసిక ఒత్తిడి, ఇంకో పక్క సిబ్బంది కొరత కలసి మెరకముడిదాం ఉపాధి కార్యాలయం ఉద్యోగులు బయటకు చెప్పుకోలేని మానసిక క్షోభకు గురవుతున్నట్లు తెలుస్తోంది. రెండేళ్లగా ఇంచార్జ్ పాలనలో ఏపీఓగా మీసాల శ్రీనివాసరావు ఉన్నారు. ఆయన ఇక్కడకు రారు. కుర్చీ ఖాళీ అవ్వదు. మరో పక్క శాశ్వత ఏపీవోను నియమించుటలో అధికారులు తాత్సారం. ఎవరికోసం ఈ నిరీక్షణ. సమయం లేకనా! సమర్ధుడు లేకనా! అధికారులు తాత్సారంలో ఆంతర్యం ఏమిటి అన్న ప్రశ్న అందరి మదిలో కదులుతుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఆలోచించాలి అంటూ ఒక పక్క వేతనదారులు, ఇంకోపక్క బాధ్యత గల సిబ్బంది లోలోన మధన పడుతున్నారు. ఇటీవల కాలం లో ప్రభుత్వ శాఖలో జరుగు తున్న ప్రతి పనులను ఉపాధి హామీ పథకానికి అనుసంధానం చేశారు. దీని ప్రకారం పంచాయతీరాజ్ శాఖలో సిమెంట్ రోడ్లు, అంగన్వాడీ భవనాలు, ఇరిగేషన్ చెక్ డాములు, సీసీ డ్రైనేజీ ఇలా అన్ని రకాల పనులను ఉపాధి హామీ పథకానికి అనుసంధానం చేశారు. దీంతో కోట్లాది రూపాయల పనులు పర్యవేక్షించుటలో ఉపాధి హామీ అధికారుల పాత్ర కీలకంగా మారింది. వీటితోనే ప్రస్తుతం ఉన్న ఉపాధి ఉద్యోగులు తల పీక్కుంటుంటే, ఇది చాలా దాన్నట్లు, ఇంత ప్రాధాన్యత గల పథకానికి రెండేళ్లగా ఏపీవో కరువయ్యాడు. కల్లుండి చూడలేని కబోదిలా ఈ ఏపీవో పోస్టు తయారయింది. గత రెండేళ్లుగా ఏపీవో ఇన్చార్జి విధుల్లో ఉన్నట్లు పేపర్ మీద చూపించి, గజకర్ణ, గోకర్ణ, టక్కు, టమరా! విద్యను సంబంధిత అధికారులు ప్రదర్శిస్తున్నారే తప్ప రెగ్యులర్ ఏపీఓ ను నియమించటలో విఫలమయ్యారని తీవ్రవిమర్శలు లు వస్తున్నాయి. రెండేళ్ల క్రితం ఇక్కడ పనిచేసిన ఏపీవో పెదప్పల నాయుడు అంతర్ జిల్లా బదిలీపై అల్లూరి సీతారామరాజు జిల్లా వెళ్లిపోయారు. ఆయన స్థానంలో ఏపీవోగా అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వంలో మీసాల శ్రీనివాసరావును నియమించారు. ఆయన గడచిన రెండేళ్ల కాలంలో మండలానికి వచ్చిన దాఖలాలు లేవు. అయినా అధికారికంగా ఇప్పటికీ ఏపీవోగా శ్రీనివాసరావు పేరే కొనసాగుతుంది. ఆయన ఇక్కడికి రారు. కుర్చీ ఖాళీ అవ్వదు. శాశ్వత ఏపీఓను నియమించరు. సమస్యలు పరిష్కారం కావు. ఇదే విషయం ఇంచార్జ్ ఏపీఓ శ్రీనివాసరావును కొంతకాలం కిందట "మేజర్ న్యూస్" వివరణ కోరగా ఆ ఒక్కటి అడక్కు అని సమాధానం దాటవేసారు. ఇదిలా ఉండగా మండలంలో రోజుకో ఫీల్డ్ అసిస్టెంట్ పై ఆరోపణలు వస్తూనే ఉన్నాయి. ఈ ఆరోపణల పై ప్రధాన భూమికను పోషించవలసిన ఏపీవో లేకపోవడంతో, ఈ ప్రభావం ఉపాధి హామీ పనులపై పడే అవకాశం ఉంది. ఇప్పటికే మండలంలో పలు పంచాయతీల్లో ఉపాధి హామీ పనులు ఆగిపోయినట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఆరేడు పంచాయతీల ఫీల్డ్ అసిస్టెంట్లు ఉద్యోగాలు డోలాయమానంలో ఉన్నట్లు సమాచారం. ఉపాధి హామీ పథకంలో వస్తున్న ఫిర్యాదులపై నిర్ణయం తీసుకోవడానికి, ప్రస్తుతం ఉన్న ఉద్యోగులు సతమతమవుతున్నారు. నిజానికి చెప్పాలంటే ప్రోగ్రామింగ్ అధికారిగా ఉన్న ఎంపీడీవో, ఇంజనీరింగ్ కన్సల్టెన్సీగా ఉన్న ఈ. సీ పై ఒత్తిడి పెరుగుతోంది. వీరు ఇరువురికీ నిత్యం ఫిర్యాదులతోనే సరిపోతున్నట్లు సమాచారం. వీటిని పరిష్కరించవలసిన అధికారి ఏపీఓ కనుక ఉంటే తనకు ఈ సమస్య తలెత్తేది కాదని, పి.ఓ, ఈసీల మనోగతంగా ఉన్నట్లు తెలుస్తోంది. మొత్తానికి ఈ ప్రభావం వేతనదారులపై స్పష్టంగా పడుతోందని తీవ్ర ఆరోపణలు వస్తున్న నేపథ్యంలో, ఇప్పటికైనా శాశ్వత ఏపీఓను నియమించి ఇటు వేతన్దారులు, అటు ఉపాధి హామీ సిబ్బంది సహృద్భావ వాతావరణంలో పనిచేయుటకు ఉన్నతాధికారులు సహకరించాలని పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాష్ట్ర స్థాయి స్పెషల్ ఒలింపిక్స్ లో అజయ్‌కు బంగారు పతకం



**బాడంగి, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:** బాడంగి పిఎంశ్రీ జడ్పీ పాఠశాలలో 8వ తరగతి చదువు తున్న మేధో వైకల్య దివ్యాంగుడు రాజాన అజయ్ సమగ్ర శిక్ష,రాష్ట్ర స్పెషల్ ఒలింపిక్ భారత్ కమిటీ సంయుక్త నిర్వహణలో హీల్ పారడైజ్ స్కూల్ అగిరిపల్లిలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి స్పెషల్ ఒలింపిక్ భారత్–2025 క్రీడా పోటీలో ప్రతిభ చూపించి మేధో వైకల్యం హయ్యర్ ఎబిలిటీ 100 మీటర్ల పరుగులో బంగారు పత కాన్ని సాధించి జాతీయ స్పెషల్ ఒలింపిక్స్ పోటీలకు అర్హత సాధించాడు అజయ్ ని సమగ్రశిక్ష ఏపిసి డా.ఎ రామారావు,డిఈఓ యు మాణిక్యంనాయుడు,సహిత విద్యా జిల్లా కోఆర్డినేటర్ ఎస్ సూర్యారావు, అసిస్టెంట్ ఐఈ భారతి, హెచ్ఎం, ప్రత్యేక ఉపాద్యాయుడు కొల్లి ఈశ్వరరావు,ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

## పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం



**బాడంగి, ఏప్రిల్ 22 (మేజర్ న్యూస్):** అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు పౌష్టికాహారాన్ని అందించడం ద్వారా వారి సంపూర్ణ ఎదుగుదల సాధ్యమవుతుందని బాడంగి క్లస్టర్ సూపర్వైజర్ ఎస్.కె. గౌరమ్మ అన్నారు. మంగళవారం ఆమె ఆధ్వర్యంలో, ఐసిడిఎస్ పీఓ కె. రాజ్యలక్ష్మి ఆదేశాల మేరకు బాడంగి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో "పోషన్ పక్వాడి" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గౌరమ్మ మాట్లాడుతూ, పిల్లల ఎదుగుదలలో పౌష్టికాహారం కీలకపాత్ర పోషిస్తుందని, బరువు మరియు ఎత్తు పెరిగేందుకు పోషక విలువలు గల ఆహారం తీసుకోవడం అవసరమన్నారు. తల్లి గర్భం దాల్చిన దశ నుండి బిడ్డ రెండేళ్ల వయస్సు వరకు తల్లులు ఆహారపరంగా తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఇది "1000 డేస్ కేర్" అనే కాన్సెప్ట్‌కు సంబంధించింది. ఈ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తూ భారీగా ర్యాలీ నిర్వహించబడింది. ర్యాలీలో గౌరమ్మతో పాటు ఏఎన్ఎం, మహిళా పోలీస్, తల్లులు, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.




# తారకరామా తీర్థసాగర్‌ను పూర్తి చేస్తాం: మంత్రి నిమ్మల





**విజయనగరం బ్యూరో, ఏప్రెల్ 22, మేజర్ న్యూస్:** తారకరామా తీర్థసాగర్ రిజర్వాయర్ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని రాష్ట్ర జలవనరుల శాఖామంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు అన్నారు. గుర్ల మండలం ఆనందపురం వద్ద నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు బ్యారేజ్ పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. ముందుగా ప్రాజెక్టువద్ద ఏర్పాటు చేసిన ఫొటో ఎగ్జిబిషన్‌ను, ప్రాజెక్టు మ్యాపులను తిలకించారు. ప్రాజెక్టు ఇంజనీర్లతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం బ్యారేజ్‌ను పరిశీలించారు. ప్రజలనుంచి వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రాజెక్టును పూర్తి చేసేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. విజయనగరం పట్టణాన్ని త్రాగునీరు, భోగాపురం విమానాశ్రయానికి నీటి అవసరాలను తీర్చడమే కాకుండా, సుమారు 20వేల ఎకరాలకు పైగా సాగునీరు అందించే తారకరామ తీర్థసాగర్ ప్రాజెక్టు నిర్మాణం ఎంతో అవసరమని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో బ్యారేజ్ పనులు 90 శాతం పూర్తయినప్పటికీ, గత ప్రభుత్వం ప్రాజెక్టు నిర్మాణాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేసిందని చెప్పారు. నిర్వహణ సైతం చేపట్టకపోవడంతో, ప్రాజెక్టు గేట్లు, ఇతర నిర్మాణాలు తుప్పుపట్టిపోయాయని తెలిపారు. ప్రాజెక్టు డైవర్షన్ కెనాల్ 60శాతం, సొరంగం పనులు 20 శాతం పూర్తి అయ్యాయని చెప్పారు. సుమారు 2.7 టిఎంసిల నీటిని నిల్వ ఉంచే రిజర్వాయర్ మట్టిగట్టు నిర్మాణ పనులు 60శాతం మేరకు పూర్తి అయ్యాయని తెలిపారు. మిగిలిన పనులను వేగంగా పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. అలాగే ఆర్ అండ్ ఆర్ క్రింద దాదాపు రూ.175 కోట్లు పెండింగ్ ఉందని, దానిని చెల్లిస్తామని అన్నారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉత్తరాంధ్రలో పెండింగ్‌లో ఉన్న అన్ని సాగునీటి ప్రాజెక్టులను పరిశీలించి, వాటిని పూర్తి చేసేందుకు ప్రణాళికలను రూపొందిస్తున్నామని మంత్రి తెలిపారు. ఉత్తరాంధ్రకు ఉజ్వల భవిష్యత్ ఉండే విధంగా తమ ప్రభుత్వం కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి సుమారు రూ.807 కోట్లు అవసరమని అంచనా వేశామని, ఆలస్యం అయితే ఈ వ్యయం మరింత పెరిగే అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్రం ప్రస్తుతం ఆర్థికంగా ఎంతో ఇబ్బందికర పరిస్థితుల్లో ఉందని, అయినప్పటికీ నిధులను సమీకరించి ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. ఒక్క నీటిపారుదల శాఖకు సంబంధించే సుమారు 18,000 కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు. ఒకవైపు బకాయిలు తీరుస్తూ, అప్పులకు వడ్డీలు కడుతూ, రాష్ట్రంలో అభివృద్ధిని కొనసాగించాల్సిన బాధ్యత తమపై ఉందని అన్నారు. తారకరామా తీర్థసాగర్ ప్రాజెక్టు కోసం మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు చేసిన కృషిని ఈ సందర్భంగా మంత్రి కొనియాడారు. ఈ పర్యటనలో నెల్లిమర్ల, రాజాం ఎంఎల్ఏలు లోకం నాగమాధవి, కోండ్రు మురళీమోహన్, మార్కెఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగార్రాజు, మాజీ మంత్రి పతివాడ నారాయణస్వామినాయుడు, జాయింట్ కలెక్టర్ ఎస్.సేతుమాధవన్, తారకరామ తీర్థసాగర్ ఎస్ఈ స్వర్ణకుమార్, ఆర్డిఓలు సత్యవాణి, డి.కీర్తి, టిడిపి నాయకులు కిమిడి నాగార్జున, కిమిడి రామ్ మల్లిక్ నాయుడు, ప్రాజెక్టు డిఈలు, ఏఈలు, ఇతర అధికారులు, కూటమి పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణాభివృద్ధి కార్యాచరణపై సమీక్షా సమావేశం



**బాడంగి, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:** ఏప్రిల్ 24న జరగనున్న పంచాయతీ రాజ్ దినో త్సవాన్ని పురస్కరించుకుని బాడంగి మం డలంలో పంచాయతీ కార్యదర్శులతో మంగళవారం ఎంపీడీవో ఎస్ రామ కృష్ణ ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా గ్రామ పంచాయతీల పనితీరు మెరుగుపరచడం, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడం లక్ష్యంగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు, ప్రతి ఇంటి జియో ట్యాగింగ్ పనులు పూర్తిగా పూర్తి చేయాలని మిగిలిన పౌరుల వివరాలను నమోదు చేయడంలో ఆలస్యం చేయకుండా తక్షణం పూర్తి చేయాలి,ఆధార్ కార్డు లేని పిల్లల వివరాలను సేకరించి నమోదు చేయాలి. ఇంటి పన్నులను 100% వసూలు చేసి బ్యాంకులో జమ చేయాలి, గ్రామాల్లో తాగునీటి సరఫరా అవాంతరం లేకుండా చూడాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు. అన్ని గ్రామ పంచాయతీల్లో పంచాయతీ రాజ్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

# స్పోకెన్ ఇంగ్లీష్ మెటీరియల్ పంపిణీ



పలాస,ఏప్రిల్ 22,మేజర్ న్యూస్.
వాక్ ఫర్ ఇంగ్లీష్ పేరిట స్పోకెన్ ఇంగ్లీష్ మెటీరియల్ ను మెళియాపుట్టి మండలం కరజాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పంపిణీ చేశారు.పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం లో బోధన జరుగుతున్నప్పటికీ విద్యార్థులు ఇంగ్లీష్ లో మాటాడే దుకు వెనకడుతున్నారని, బిడియాన్ని వీడాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కరజాడ ప్రధానో ద్యాయులు ఎల్ వెంకటరావు అన్నారు.ఈ మేరకు ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఎల్ వెంకటాచలం,టి. శ్రీనివాసరావు రూపొందించిన వాక్ ఫర్ ఇంగ్లీష్ పేరిట నలభై ఎనిమిది రోజుల స్పోకెన్ ఇంగ్లీష్ మెటీరియల్ ను విద్యార్థులకు అందజేశారు.ఈ సందర్భంగా ఇంగ్లీష్ ఉపాధ్యాయులు ఎల్.వి.చలం మాట్లాడుతూ దైనందిన జీవితంలో వాడే పదాలు,పదబంధాలు చిన్న వాక్యాలు ఎలా ఉపయోగించాలో రోజు వారిగా పుస్తకం లో పొందుపరిచామన్నారు.ఇంగ్లీష్ పట్ల భయం పోయేలా ప్రణాళిక రూపొందించామని టీ శ్రీనివాసరావు అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు.కె శ్రీరాములు టి గోపాలకృష్ణ,ఎస్ గణేష్ కుమార్,టీ రామారావు,సి యతి రాజారావు, సీ హెచ్ ఆదినారాయణ,కె అర్జునుడు,ఎస్ బాలరాజు, డి.దీనబంధు,పి.బుద్దు,ఆర్ సింహాచలం కిరణ్,పుష్పలత,ఎస్ జగదీష్ ,పి.జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు



శ్రీకాకుళం, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. నగరంలోని జీటీరోడ్డులో ఉన్న డీసీసీబీ బ్యాంకు వద్ద వేసవి తాపం అధికంగా ఉండడంతో డీసీసీబీ బ్యాంకు వారు ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి తీవ్రత అధికంగా ఉండడంతో ప్రజల ఆరోగ్యం దృష్ట్యా చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్న పలువురు ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. ప్రజలు తమ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలు అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. బయటకు రావల్సి వస్తే గొడుగును ధరించాలని తెలిపారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయడం గొప్ప విషయమని, ప్రజలు దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ సీఈఓ డి సత్యనారాయణ, టీడీపీ నగర అధ్యక్షులు మాదారపు వెంకటేష్, టీడీపీ నాయకులు ఇప్పిలి తిరుమల, రమణమాదిగతో పాటు జీఎం వరప్రసాద్, జగదీష్, డీజీఎంలు సత్యనారాయణ, సునీల్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియాతో బాధపడుతున్న పిల్లలకు అండగా నిలుస్తాం




శ్రీకాకుళం , ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:
తలసేమియాతో బాధపడుతున్న పిల్లలకు అండగా నిలుస్తామని, జిల్లాలో ఎంతమంది పిల్లలున్నా, వారం దరికీ ఉచితంగా రక్తాన్నందిస్తామని రెడ్ క్రాస్ చైర్మన్ పి.జగన్ మోహన రావు అన్నారు. కానీ నెగెటివ్ గ్రూప్స్ చాలా తక్కువ ఉంటాయని, జిల్లాలో ఏ ఒక్కరికైనా నెగెటివ్ గ్రూప్స్ ఉన్నట్లయితే మానవత్వంతో ఆలోచించి, స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఏ రక్తనిల్వ కేంద్రం లోనైనా రక్తదానం చేసి తలసీమియా వ్యాధితో బాధపడుతున్న వారి ప్రాణాలు నిలపాలన్నారు. హిరమండలానికి చెందిన భవాని అనే చిన్నారికి ఓ నెగెటివ్ రక్తాన్ని ఉచితంగా అందించామని, భవానికి ప్రతి పదిహేను రోజులకి రక్తాన్ని అందించాలని, లేదంటే చిన్నారి ప్రాణాలకే ముప్పన్నారు. రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు తోపాటు, నగరంలో న్యూ శ్రీకాకుళం బ్లడ్ బ్యాంకు, లయన్స్ బ్లడ్ బ్యాంకు, విజయశ్రీ బ్లడ్ బ్యాంకు, నరసన్నపేట మోక్ష బ్లడ్ బ్యాంకు, పలాస ప్రాణదాత బ్లడ్ బ్యాంకుల సహకారంతో ఈ చిన్నారికి అందుబాటులో ఉండే రక్త నిల్వల కేంద్రం ఇప్పటివరకు సహాయమందించారన్నారు. యువత ముందుకువచ్చి రక్తదానం చెయ్యాలని, రక్తదానం, అమితమైన దానమని, రక్తదానంతో ఆరోగ్యం పదిలమన్నారు. తలసీమియా చిన్నారులకు రక్తాన్ని అందించటంలో సేవకులు, లయన్స్ క్లబ్ మార్కెటింగ్ చైర్పర్సన్ ఉర్లం. శివతేజ, రెడ్ క్రాస్ ప్రతినిధి నంది. ఉమా శంకర్, పోలాకి గ్రామానికి చెందిన సాయి తదితరులు తమవంతు పాత్ర పోషించి చిన్నారుల ప్రాణాలు కాపాడుతుండటం హర్షణీ యమన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ ప్రోగ్రాం మేనేజర్ జి.రమణ, అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ అనంతపల్లి.నర్సింగ రావు, రెడ్ క్రాస్ ప్రతినిధి నంది. ఉమా శంకర్, బాధిత చిన్నారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# పంచాయతీ ఈవో ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి నాయకులు



టెక్కలి మేజర్ న్యూస్:22 మేజర్ పంచాయతీ ఈవో గా జి వెంకటరావు ఇటీవలే బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మంగళవారం ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాన్ని అందించి దుస్సాలవతో సత్కరించారు. కేంద్ర ప్రభుత్వం సహాయంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని మరియు దేశాన్ని స్వచ్ఛంగా, శుభ్రతగా ఉండాలని ఉద్దేశ్యముతో స్వచ్ఛభారత్ కార్యక్రమం ప్రవేశపెట్టారని బిజెపి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ అన్నారు. పొడి చెత్త తడి చెత్త వేరు వేరు చేసి డంప్ యాడికి తరలింపు ఇలా మరికొన్ని విషయాలపై ఈవోతో బిజెపి నాయకులు చర్చించుకున్నారు. మేజర్ పంచాయతీని పరిశుభ్రంగా మార్చి అందంగా తీర్చిదిద్దాలని కోరారు.




## రాజన్న విగ్రహం కూల్చివేత ఓ పిరికిపంద చర్య



నరసన్నపేట ఏప్రిల్ 22 మేజర్ న్యూస్:శ్రీకాకుళం మండలం బైరి హైవే జంక్షన్లో దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని గుర్తుతెలియని దుండగులు కూల్చి వేయడం హేయమైనదని,ఇది ఓ పిరికి పంద చర్యగా నరసన్నపేట మండల యువజన విభాగం అధ్యక్షులు బుద్దల రాజశేఖర్ అభివర్ణించారు. సంక్షేమ ప్రదాత.. ప్రజలు దేవుడిగా కొలుచుకునే మహా నాయకుడి విగ్రహంపై దాడి.. ఇది ప్రజలపై దాడేనని ఆయన చెప్పుకొచ్చారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ఇలాంటి దుశ్చర్యలు ఎక్కువైనా యని.. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలుగుతోందని ఆయన విమర్శించారు. మహానేత రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కూల్చివేసిన దుండగులు ఎంతటి వారైనా విడిచి పెట్టకుండా పోలీస్ శాఖ వారిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. శాంతి భద్రతలకు నిలయమైన శ్రీకాకుళం జిల్లాలో ఇటువంటి సంఘటన జరగడం కూటమి ప్రభుత్వం యొక్క అసమర్థతని ఆయన ఆరోపించారు. పోలీస్ శాఖ వారు తొందరగా నిందితులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# విద్య తోనే ఉజ్వల భవిష్యత్తు

## బి శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:
విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. సింగపురం పంచాయతీ కిష్టప్ప పేట గ్రామంలో పాఠశాలను ఉన్నత పాఠశాలగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని దానిని సాధించే దిశగా కృషి చేయాలని చెప్పారు. విజ్ఞతోనే గౌరవము సంపద కీర్తి లభిస్తుందని విద్యార్థులకు వివరించారు. గురువులను గౌరవిస్తూ ప్రణాళిక బద్ధంగా చదివి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థి దశలో పాటించిన క్రమశిక్షణ మన భవిష్యత్తును నిర్దేశిస్తుందని ఎమ్మెల్యే సూచించారు. గొప్ప విజయాలు సాధించిన స్వతంత్ర సమరయోధులను, ప్రముఖులను స్ఫూర్తిగా తీసుకొని తాము కూడా జీవితంలో ఒక లక్ష్యానికి చేరుకునేలాగా నిరంతరం పట్టుదలతో కృషి చేయాలని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎండిఓ గారు, సర్పంచ్ అరసవిల్లి సత్యవతి గారు,స్కూల్ హెచ్ఎం, విద్యా కమిటీ చైర్మన్, ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు తల్లిదండ్రులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# వైయస్సార్ విగ్రహం కూల్చివేత ఘటన బాధాకరం



పోలాకి, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ :శ్రీకాకుళం జిల్లాలోని భైరి జంక్షన్ వద్ద నిర్మించిన పేదల పెన్నిధి, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కూల్చివేసిన ఘటన బాధాకరం అని ఎంపీపీ ముద్దాడ దమయంతి బైరాగి నాయుడు అన్నారు. పోలాకి మండలంలో విలేక రుల సమావేశంలో మాట్లాడుతూ, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆరోగ్యశ్రీ, 108, చదు వుకునే విద్యార్థులకి ఫీజు రియంబర్మెంట్స్, రూపాయికి కిలో బియ్యం వంటి పలు సంక్షేమ పథకాల అమలుతో తెలుగు నేలపై చిరస్థాయిగా నిలిచా రన్నారు. పార్టీలకు అతీతంగా పైశాచిక ఆనందం పొందటం కోసం దైవాంశ సంభూతుడిగా భావించే దివంగత సీఎం వైయస్సార్ విగ్రహాన్ని నేలమట్టం చేసిన వ్యక్తులను గుర్తించి, చట్టపరంగా శిక్షించాలి అని కోరారు .

# పునరుత్పాదక వనరులతో భూమికి పునర్జీవనం




పలాస,ఏప్రిల్ 22,మేజర్ న్యూస్.
పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగంతోనే కర్బన ఉద్గారాలు,భూతాపం తగ్గించడం ద్వారా భూమికి పునర్జీవనం అంటూ ఏప్రిల్ 22 ప్రపంచ ధరిత్రీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పలాస మండలం బ్రాహ్మణతర్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని జాతీయ హరిత దళ క్లబ్, జూనియర్ రెడ్ క్రాస్ క్లబ్ లు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ ఏడాది ఎర్త్ డే అంశం 'మన ఇంధనం-మన భూగోళం' గుర్తుగా విద్యార్థులు గ్లోబు ఆకారంలో మానవహారంగా, పునరుత్పాదక ఇంధనాలు అయిన సౌర,పవన,జీవ ఇంధనాలుగా ఏర్పడి,సేవ్ ఎర్త్ నినాదంతో భూమిని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్,చిత్రలేఖనం పోటీలు నిర్వహించి అనంతరం బహుమతులు అందించారు.ఈ కార్యక్రమం ప్రధానోపాధ్యాయులు ఎస్వీ.రమణా రావు, నేషనల్ గ్రీన్ కోర్ క్లస్టర్ సమన్వయకర్త కొయ్యల శ్రీనివా సరావు ఆధ్వర్యంలో జరుగగా ఉపాధ్యాయ సిబ్బంది ఈశ్వర రావు, మధుబాబు,రమేష్,సుధాకుమారి, జనార్దన రావు, పద్మ,చంద్రశేఖర్,శివప్రసాద్, యామిని, కిషోర్, మెహర్ సుధ,రజిని కుమారి, జ్యోతమ్మ, అరుణ కుమారి, క్రిష్ణవేణి, రవితేజ,కోటేశ్వరరావు, తులసిరాణి తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి



**పార్వతీపురం, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ :** పార్వతీపురం మున్సిపాలిటీ లో గల అన్ని వార్డుల్లో పూర్తిస్థాయి మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర అన్నారు. మంగళవారం ఉదయం గుడ్ మార్నింగ్ పార్వతీపురం కార్యక్రమాన్ని పున ప్రారంభించారు. ఇందులో భాగంగా 9, 10 వార్డుల్లో ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ సానిటేషన్ అధికారులు, కౌన్సిల్ సభ్యులు పర్యటించారు. ఆయా అవార్డుల ప్రజలు ఎమ్మెల్యే విజయ్ చంద్రకు పలు సమస్యలను తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 9,10 వార్డుల్లో పారిశుధ్య నిర్వహణ పూర్తిస్థాయిలో లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పూర్తిస్థాయిలో అపారిశుధ్యాన్ని నివారించడానికి చర్యలు చేపడతామన్నారు. మున్సిపాలిటీలో 30ఏళ్ళ క్రితం నిర్మించిన కాలువల్లోనే శానిటేషన్ జరుగుతుందని, నూతన కాలువలు నిర్మించి అపరిశుధ్యాన్ని నిర్మూలిస్తా మన్నారు. అలాగే ప్రధానంగా ఉన్న తాగునీటి సమస్యను కూడా పూర్తి స్థాయిలో పరిష్కరించడానికి చర్యలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి వార్డులోనూ పర్యటించి దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిశీలించి వాటిని తక్షణమే పరిష్కరించడానికి సంబంధిత అధికారులను ఆదేశించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, డిఈ, సానిటరీ ఇన్స్పెక్టర్, సిబ్బంది, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బెలగాం జయప్రకాష్ నారాయణ (జయబాబు), కౌన్సిల్ సభ్యులు కోరాడ నారాయణరావు, బడే గౌరునాయుడు, టి.వెంకటరావు, మంత్రి రవికుమార్, జల్లుమూరిదివ్య, జయంతి, టిడిపి నాయకులు గుంట్రెడ్డి రవికుమార్, డాక్టర్ గరిమెళ్ళ భానుప్రసాద్, కోలా మధుసూదనరావు, జొన్నాడ శ్రీదేవి, సరళ, చిన్న, జి.క్రాంతి, టిడిపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**నెల్లిమర్ల, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:** శ్రీకాకుళం జిల్లా బైరి గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహం ధ్వంసం చేసిన దుండగలను కఠినంగా శిక్షించాలని వైసిపి ఎస్సీసెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి రేగాన శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. నెల్లిమర్లలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక దాడులు, విగ్రహాల ధ్వంసం ఘటనలు ఎక్కువయ్యాయని చెప్పారు. సంక్షేమ పథకాల ఆధ్యుడు వైఎస్ఆర్ విగ్రహం ధ్వంసం చేయడం హేయమైన చర్య అన్నారు. దోషులను తక్షణమే శిక్షించాలని కోరారు.

## తల్లి బిడ్డలకు వెయ్యిరోజుల సంరక్షణే కీలకం



**చీపురుపల్లి ఏప్రిల్ 22 మేజర్ న్యూస్:** తల్లి, బిడ్డలకు వెయ్యిరోజుల సంరక్షణే కీలకమని స్త్రీ శిశు సంక్షేమ శాఖ సూపర్వైజర్ జె పైడి మంగమ్మ అన్నారు. మండలంలోని పెదనడిపల్లి గ్రామ పంచాయతీ లో సెక్టార్ లెవెల్ పోషణ పక్వాడ కార్యక్రమం మంగళవారం జరిగింది. పోషణ పక్వాడ కార్యక్రమాలు ఈ నెల 8 నుండి 22 వరకు జరిగాయని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐసీడీఎస్ సూపర్వైజర్ జె. పైడి మంగమ్మ మాట్లాడుతూ పోషణ పక్వాడ లో ముఖ్యంగా వెయ్యి రోజుల సంరక్షణలో భాగంగా లబ్ధిదారుల నమోదు, గ్రోత్ మానిటరింగ్, ఊబకాయత్వం అంశాలపై చర్చ జరుగుతుందని తెలిపారు.1000 రోజులు సంరక్షణ అంటే గర్భిణీ గా నిర్ధారణ జరిగినప్పటినుండి మరల బిడ్డ పుట్టి, రెండేళ్లు నిండినంతవరకు 1000 రోజుల సమయం గర్భిణి లకు, పిల్లలకు చాలా ముఖ్యమైన సమయమని వివరించారు. ఈ సమయం లో పిల్లలను, తల్లులను సంరక్షణ జాగ్రత్తగా చేస్తే మాతృ, శిశు మరణాల రేటును తగ్గించవచ్చన్నారు. వివిధ రకాల వంటకాలతో స్టాల్ పెట్టి ఇలాంటి ఆహార పదార్థాలు వండుకొని తింటే కావలసిన పోషకాలు శరీరానికి అందుతుందని తెలియజేశారు.

## మార్కెట్లో విచ్చలవిడిగా తిరుగుతున్న ఆవుల యజమానులకు నోటీసులు ఇవ్వాలి: రామలక్ష్మి



**బొబ్బిలి ఏప్రిల్ 22: మేజర్ న్యూస్:** పట్టణంలోని ప్రధాన మార్కెట్లలో విచ్చలవిడిగా తిరుగుతున్న ఆవుల ను నిరోధించేందుకు ఆయా యజమానులకు నోటీసులు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి సంబంధించిన సిబ్బందిని ఆదేశించారు. ఈ మేరకు కమీషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ మరియు పర్యావరణ ఇంజనీర్ వారితో ఫ్లైఓవర్, రైల్వే జంక్షన్ రోడ్డు, నాయుడు కాలనీ మరియు మునిసిపల్ మార్కెట్ ఏరియాలో మంగళవారం పర్యటించారు. అనంతరం ఫ్లై ఓవర్ బ్రిడ్జి దిగువన ఉన్న ఖాళీ ప్రాంతాల్లో మొక్కలు వేయుటకు, ఆర్.టి.సి. కాంప్లెక్స్ రోడ్డులో ఉన్న సెంట్రల్ డివైడర్ వద్ద మొక్కలు వేయుటకు మరియు ఖాళీ స్థలములలో ఉన్న చెత్తలను ఏరివేయించాలని, కాలువలలో సిల్టు తొలగించి నీరు ఫ్రీగా ఫ్లో అయ్యేవిధంగా చూడాలని మునిసిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆదేశించారు. మునిసిపల్ మార్కెట్ ఏరియాలో ఆవులు వచ్చి ప్రజలకు ఇబ్బంది కలిగిస్తున్నట్లుగా తెలుసుకుని ఆవులు యొక్క యజమానులను గుర్తించి అవగాహన కల్పించాలని మరియు నోటీసులు జారీ చేయాలని శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశించారు.

## విప్‌ను ఉల్లంఘించిన కార్పొరేటర్లపై చర్యలు తీసుకోవాలి



**విశాఖపట్నం ఏప్రిల్ 22 మేజర్ న్యూస్:** ఈ నెల 19వ తేదీన గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌లో మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టిన సందర్భంలో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది కార్పొరేటర్లను ప్రలోభపెట్టి సుమారుగా 27 మంది కార్పొరేటర్లు కూటమి ప్రభుత్వానికి అనుకూలంగా అవిశ్వాసానికి ఓటు వేయడం జరిగింది. తైనాల విజయకుమార్ కలెక్టర్‌కి తెలియజేశారు. వారంతా పార్టీ విప్‌కు అనుసరణగా కాకుండా వ్యతిరేకంగా ఓటు వేశారు. ఈ నేపథ్యంలో, పార్టీ జారీ చేసిన విప్‌ను ఉల్లంఘించిన వారిపై మున్సిపల్ కార్పొరేషన్ నియమాల కింద రూల్ 14 ప్రకారం కలెక్టర్ గారికి ఫిర్యాదు చేయడం జరిగింది. ఆ 27 మంది కార్పొరేటర్లకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున వేరువేరుగా విప్‌లు జారీ చేయబడ్డాయి. అయినప్పటికీ వారు వ్యతిరేకంగా ఓటు వేశారు అనే విషయాన్ని కౌన్సిల్ మీటింగ్ రికార్డుల్లో నమోదు చేయడం జరిగింది. ఆ రికార్డుల నకలును పరిశీలించి, వారి మీద తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ఆధారాలతో కలెక్టర్ గారిని కోరడం జరిగింది. మేము కోరేది ఒక్కటే ౦ న్యాయబద్ధంగా, చట్టంలో పేర్కొన్న విధంగా చర్యలు తీసుకోవాలి. మా పిటిషన్‌ను సమీక్షించి, గతంలోని ప్రస్తావనలు పరిశీలించి, ప్రజాస్వామ్యాన్ని కాపాడే విధంగా, రాజకీయ లావాదేవీలు జరగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాం. పార్టీ కార్యాలయ పర్యవేక్షకులు రవి రెడ్డి, పార్టీ నాయకులు కిరణ్ రాజు తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## మంత్రి నిమ్మలకు ఘన స్వాగతం



**పూసపాటిరేగ, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ :** మండలానికి చెందిన జనసేన నాయకులు దల్లి గౌతమ్ రెడ్డి వారి అనుచరులతో పాటు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ను విజయనగరం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ వద్ద మంగళవారం ఘనంగా స్వాగతం పలికారు. గెస్ట్ హౌస్ కి చేరుకున్న మంత్రి రామానాయుడుకు ఎమ్మెల్యే లోకం నాగ మాధవి ఒకేనా అందజేసి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా తమ వెంట ఉన్న కూటమి నాయకులు తల్లి గౌతమ్ రెడ్డి, పతివాడ శ్రీనివాసరావు తో పాటు పలువురును ఎమ్మెల్యే లో అకౌంట్ నాగ మాధవి మంత్రి రామానాయుడుకు పరిచయం చేశారు. నియోజకవర్గంలో ఉన్న సాగునీటి వనరులు వాటి స్థితిగతులపై కూడా ఎమ్మెల్యే లోకం నాగ మాధవి మంత్రికి వివరించారు.

## దళితుల గ్రామ బహిష్కరణ రాజ్యాంగ విరుద్ధం



**చీపురుపల్లి ఏప్రిల్ 22 మేజర్ న్యూస్:** రాష్ట్ర డిప్యూటీ సీఎం కొణిదల పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న పిఠాపురం నియోజకవర్గం మల్లం గ్రామంలో దళితులను గ్రామ బహిష్కరణకు గురిచేయడం రాజ్యాంగ విరుద్ధమని సామాజిక న్యాయ ఉద్యమ వేదిక కన్వీనర్ జి అప్పారావు, ప్రతినిధులు టి సంజీవరావు, బి సూర్యనారాయణ లు అన్నారు. మంగళవారం విలేకరులకు వారు ఒక ప్రకటన విడుదల చేశారు. దళితులను సమాజంలో చిన్నచూపుగా చూడ్డం పాలకులకు అలవాటుగా మారిందని తెలిపారు. మాలల ఎదుగుదలను కమ్మ, రెడ్డి వర్గాలు సహించలేవని ఆరోపించారు. ఎవరు అధికారంలోకి వచ్చిన తమపై దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఎమ్మెల్యే బేబినాయన సమక్షంలో టీడీపీలో చేరిక



**బొబ్బిలి, ఏప్రిల్ 22: మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం రామభద్రపురం మండలం, గొల్లపేట పంచాయితీకి చెందిన ముగ్గురు బోర్డు మెంబర్లు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఈ మేరకు రామభద్రపురం మండలం, గొల్లపేట పంచాయితీ, అప్పలరాజుపేట గ్రామానికి చెందిన ముగ్గురు పంచాయితీ బోర్డు సభ్యులు మీసాల తిరుపతమ్మ, శ్రీ పెనుమజ్జి గౌరినాయుడు, కొండపల్లి శారద మరియు సీనియర్ నాయకులు అల్లాడ ఆదినారాయణ మంగళవారం ఉదయం విజయనగరం పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు కర్రోతు తిరుపతి ఆధ్వర్యంలో, ఎమ్మెల్యే ఆర్.వి.ఎస్.కె.కె.రంగారావు (బేబి నాయన) సమక్షంలో వైసీపీని వీడి టీడీపీలో చేరారు. ఎమ్మెల్యే బేబినాయన నియోజకవర్గానికి చేస్తున్న అభివృద్ధి, కూటమి ప్రభుత్వం రాష్ట్ర భవిష్యత్తుకై చేస్తున్న కృషి తమను టీడీపీ వైపు ఆకర్షించిందని అన్నారు.

# సమస్యలు పరిష్కారంకై మంచి ప్రాజెక్టులు తయారు చేయాలి



**గరుగుబిల్లి,ఏప్రిల్ 22,మేజర్ న్యూస్:** సమాజం ఎదుర్కొంటున్న సమస్యల కు మంచి పరిష్కారం చూపే ప్రాజెక్టు లను తయారు చేయాలని పార్వతీ పురం మన్యం జిల్లా సైన్స్ అధికారి గిరడ లక్ష్మణరావు అన్నారు. పార్వతీ పురంలో గరుగుబిల్లి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠ శాల మరియు కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సంధ్యారాణి ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు నిర్వహించిన అటల్ టింకరింగ్ ల్యాబ్ (హబ్ స్కూల్) రెండవ దశ బూట్ క్యాంప్ కార్యక్రమం మంగళవారం ముగింపు సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా సైన్స్ అధికారి లక్ష్మణ రావు మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా అటల్ టింకరింగ్ ల్యాబ్ లకు లక్షలాది రూపాయల నిధులు కేటాయించడం జరుగు తుందన్నారు. 21వ శతాబ్దపు నైపుణ్యాలను అం దించడానికి కృతనిత్యంతో పని చేయాలని కోరారు.

విద్యార్థులు ఈ అవకాశాన్ని అందిపుచ్చు కోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలికల గురుకుల పాఠశాల మరియు కళా శాల ప్రిన్సిపాల్ ఎస్ సంధ్యారాణి మాట్లాడుతూ అన్ని ప్రయోగశాలలు మంచిగా పని చేయాలని కోరారు.ఈ బూట్ క్యాంప్ ద్వారా నేర్చుకున్న అంశాలను నిజ జీవితంలో ఉప యోగపడేలా చూడాలని పేర్కొన్నారు.విద్యార్థుల కోసం అత్యంత ఆధు నిక పరికరాలతో కూడిన ఏ టి ఎల్ లను సక్రమంగా వినియోగంలో తెచ్చుకుని జిల్లాకు పేరు తీసుకొచ్చే ప్రాజెక్టులను చేయాలని ఈసంద ర్భంగా విద్యార్థులను కోరారు.ఈ కార్యక్రమంలో ఏడు మండలాలకు చెందిన దాదాపు 40 మంది విద్యా ర్థులు పాల్గొన్నారని ప్రిన్సిపల్ ఎస్ సంధ్యారాణి తెలిపారు.రెండు రోజులు నిర్వహించిన ఈ కార్యక్రమం లో విద్యార్థులకు ప్రాథమిక పరిజ్ఞానం తో పాటు కోడింగ్ విధానం ప్రాజెక్టుల తయారీపై శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అటల్ టింకరింగ్ ఇన్చార్జులు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు శైలజ , ప్రియదర్శిని, తేజ,తదితర పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## నాణ్యమైన జీడి పిక్కలను కొనుగోలు చేయాలి



**పార్వతీపురం, కొమరాడ,ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ :** జీడి పరిశ్రమకు అవసరమైన ముడి సరుకు కొనుగోళ్లలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోబిక సంబంధిత అధికారులను ఆదేశించారు. కొమరాడ మండలం చోళపాడు గ్రామంలోని జీడి పిక్కల కొనుగోలు కేంద్రాన్ని జేసీ మంగళ వారం సందర్శించారు.కొనుగోలు చేసిన జీడి పిక్కలను స్వయంగా పరిశీలించి, రికార్డుల మేరకు సక్రమంగా ఉన్నదీ, లేనిదీ తనిఖీ చేశారు. జిల్లాలో జీడి పరిశ్రమకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, కావున నాణ్యమైన జీడి పిక్కలను కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన జీడి పిక్కలను రికార్డుల్లో సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. జీడి బస్తాలను గిడ్డంగిలలో జాగ్రత్త పరచాలని, పరిశ్రమకు తరలించే వరకు పూర్తి బాధ్యత తీసుకోవాలని జేసీ పేర్కొన్నారు. ముందుగా విడివికె సభ్యులు, జీడి రైతులతో సంభాషించిన ఆమె సంబంధిత అధికారులకు పలు మార్గదర్శకాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రం మండల ఇంచార్జి, వెలుగు ఏపీఎం, మండల వ్యవసాయ అధికారి, గ్రామ వ్యవసాయ సహాయకులు, వీడీవీకే సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరిలోవలో వాహన తనిఖీలు



**ఆరిలోవ, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:** హనుమంతవాక నుంచి సింహాచలం వెళ్లే బిఆర్టిఎస్ రోడ్ లో వెళ్తున్న వాహనాలని ఆరిలోవ శాంతి భద్రతల సీఐ మల్లేశ్వరరావు, ఎస్సై కృష్ణతో కలిసి తనిఖీలు నిర్వహించారు. కారు, ద్విచక్రాలు వాహనాలను ఆపి వారి వద్ద ఉన్న వాహనానికి సంబంధించిన సి బుక్ లైసెన్స్ ను పరిశీలించారు. ఎక్కడ నుంచి ఎక్కడికి వెళ్తున్నారు అని అడిగి తెలుసుకున్నారు.

## శక్తి యాప్ ద్వారా మహిళల భద్రతపై అవగాహన



**పాచిపెంట, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:** శక్తి యాప్ ద్వారా మహిళల భద్రతపై పోలీస్ శాఖ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు. మార్చి 8వ తేదీ నుండి దిశ యాప్ బదులుగా శక్తి యాప్ ను రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టడం జరిగింది. రాష్ట్రంలో మహిళపై మరియు విద్యార్థులపై జరుగుతున్న దాడులను అరాచకాలను దృష్టిలో పెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి శక్తి యాప్ ద్వారా మహిళల భద్రతకు మరింత భరోసా కనిపిస్తూ, రక్షణ కల్పించడం జరుగుతుంది. మహిళ భద్రత కొరకు రాష్ట్ర ప్రభుత్వం శక్తి యాప్ ను అందుబాటులోకి తేవడం జరిగింది. పార్వతిపురం మన్యం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కళాశాలలో విద్యార్థులకు మరియు మహిళలకు శక్తి యాప్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని సాలూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఏఎస్ఐ లు శ్రీరాములు, శ్రీనివాసులు తెలిపారు. సాలూరు పోలీస్ సర్కిల్ పరిధిలో పాచిపెంట సాలూరు రూరల్ పాఠశాల విద్యార్థులకు కళాశాల విద్యార్థులకు మహిళలకు శక్తి యాప్ పై అవగాహన కల్పిస్తూ వాటి యొక్క ఆవశ్యకతను విద్యార్థులకు తెలియజేశారు. మహిళలు విద్యార్థులు ప్రతి ఒక్కరూ తమ యొక్క మొబైల్ ఫోన్లో శక్తి యాప్ ను డౌన్లోడ్ చేసుకుని ఆపద మరియు అత్యవసర పరిస్థితులలో తక్షణ సహాయం కొరకు శక్తి టీం బృందాలు సభ్యులను సంప్రదించే విధంగా ఉండాలని సూచించారు. విస్తృత స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు కళాశాల లో శక్తి బృందాలు సందర్శించి శక్తి యాప్ యొక్క ఆవశ్యకత ప్రాముఖ్యతను అలాగే శక్తి యాప్ ద్వారా అందించే సేవలు ఇతర వివరాలు గురించి విస్తృత స్థాయిలో అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ సీతయ్య, మహిళా పోలీసులు సరస్వతి మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలి బకాయిలు వెంటనే చెల్లించాలి



**సీతానగరం ఏప్రిల్ 22 మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చినబోగిల పంచాయతీగ్రామ సచివాలయం వద్ద వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు సిహెచ్ కృష్ణ అధ్యక్షతన ఉపాధి హామీ వేతనదారులు నిరసన తెలపడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు రెడ్డి ఈశ్వరరావు మాట్లాడుతూ మండలంలో జనవరి నెల నుండి కూలీలు నేటికీ 12 వారాలు పాటు పనులు చేస్తున్నారని చేసిన పనికి 14 రోజుల్లో కూలి చెల్లించాలని చట్టం లో నిబంధన ఉన్నప్పటికి,నేటికి నెలలు తరబడి ఉపాధి బకాయిలు చెల్లించకపోవడం దారుణమని తెలిపారు, ఉపాధి బకాయిలు చెల్లించకపోవడం వలన కూలీలందరూ తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు,వెంటనే ఉపాధి బకాయిలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఉపాధి హామీ పథకానికి కేటాయించిన నిధులను ఉపాధి కూలీల కేటాయించాలని ఇతర పథకాలకు దారి మళ్ళించవద్దని అలాగే వ్యవసాయంలో యాంత్రికరణ పెరిగిపోవడం వలన కూలీలకు పనులు తగ్గిపోయావని తెలిపారు సంవత్సరానికి 200 రోజుల పని రోజు కూలి 600 రూపాయలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు కూలీలు పనిచేస్తున్న చోట మంచినీళ్ల నీడ మందులు వంటి సౌకర్యం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు మేట్లకు పారితోషం చెల్లించాలని ఫోటో మాస్టర్ వేయడానికి సెల్ ఫోన్ పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు రెండవ పూట పనిచేయడం వల్ల కూలీలు ఇబ్బంది పడుతున్నారని రెండో పూట పని రద్దు చేయాలని డిమాండ్ చేశారు,పై సమస్యలన్నీ పరిష్కారం చేయాలని కోరారు లేనియెడల ఆందోళన పోరాటాలకు సిద్ధపడతామని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధి కూలీలు ఎం, లక్ష్మణరావు,చుక్క గణేష్, రామినాయుడు, పార్వతి, రామలక్ష్మి, చిన్నమ్మలు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీలకు సంపద కేంద్రాల నుండి ఆదాయం వచ్చేలా చర్యలు



**గరుగుబిల్లి, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీల్లో నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల ద్వారా పంచాయతీలకు ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాల రావు అన్నారు.మండల పరిధిలోని వల్లరిగుడబ గ్రామ పంచాయతీలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రం లో మంగళవారం గ్రామపంచాయతీ సర్పంచ్ రౌతు గోవిందనాయుడుతో కలిసి ఎర్రలను విడుదల చేసే కార్యక్ర మం చేపట్టారు.ఈసందర్భంగా ఈ వో పీ ఆర్ డి గోపాలరావు మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నిర్మాణం చేపట్ట డం జరిగిందన్నారు. గ్రామ పంచాయ తీల్లో సేకరిం చిన చెత్తను నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయా రీ కేంద్రాల్లో వేయాల్సి ఉందని పేర్కొ న్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ రౌతు గోవిందనాయుడు మాట్లాడు తూ గ్రామ పంచాయతీల్లో పూర్తి స్థాయిలో పారిశుధ్యం మెరుగు పరిచేందుకు అవసరమైన చర్యలు చేపట్టామన్నారు.ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి డి దిలీప్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్ మెడల్ సాధించిన సీతానగరం జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి



**సీతానగరం ఏప్రిల్ 22 మేజర్ న్యూస్:** విద్యాశాఖ సమగ్రశిక్షా ప్రాజెక్టు రాష్ట్రస్థాయి స్పెషల్ ఒలింపిక్ భారత్ కమిటీ ఆధ్వర్యంలో హీల్ ప్యారడైజ్ స్కూల్ ఆగిరిపల్లి,నూజివీడులో రాష్ట్రస్థాయి స్పెషల్ ఒలింపిక్ భారత్ 2025 దివ్యాంగుల క్రీడాపోటీలలో సీతానగరం జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన బోను దుర్గా ప్రసాద్ సిల్వర్ మెడల్ సాధించాడు..ప్రజ్ఞా వైకల్యం ,డౌన్ సిండ్రోమ్, మస్తిష్కపక్షవాతం వైకల్యాలు గల ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు ఈ పోటీలలో మన్యం జిల్లా నుండి ఐదుగురు విద్యార్థులు పాల్గొన్నారు.మొదటి రోజు జరిగిన క్రీడా పోటీలలో బోను దుర్గా ప్రసాద్ 100మీటర్ల రన్నింగ్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించాడు.దుర్గా ప్రసాద్ సీతానగరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొమ్మిది వ తరగతి చదువుతున్నాడు.ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ నుపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇల్లా ప్రసన్న లక్ష్మి . పాఠశాల సిబ్బంది అభినందించారు.

## వినతుల పరిష్కారానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర



**పార్వతీపురం, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన మంగళవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ప్రజలు వినతల రూపంలో అందించిన సమస్యలను పరిశీలించి వాటిలో తక్షణమే పరిష్కరించాల్సినవి అక్కడికక్కడే పరిష్కార మార్గాన్ని చూపారు. మరి కొన్ని సమస్యలను సంబంధిత అధికారులతో చర్చించి పూర్తి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అధికారులను సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలు ఎదుర్కొంటున్న ప్రతి సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరించడమే ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. . ప్రజా సమస్యలు పరిష్కరించడానికి ఈ ప్రజా దర్బార్ నిర్వహించడం జరుగుతుందని, దీన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కు అందజేత



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 22 (మేజర్ న్యూస్):** కొమరాడ మండలం, పరశురాంపురం గ్రామానికి చెందిన వావిల్లపల్లి రామారావు అనారోగ్యానికి గురైన విషయం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి దృష్టికి రావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 1,50,029 /- లు ఆర్థిక సహాయం అందేలా కృషిచేసి, క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆ చెక్కును సంబంధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంపటాపు భారతమ్మ, సర్పంచ్ మజ్జి సుజాత, సంతోషి పాల్గొన్నారు.

## ఇల్లు లేని పేదవారికి ఇంటి స్థలాలు మంజూరు చేయాలి



**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 22 మేజర్ న్యూస్:** మండలంలో ఇల్లు లేని నిరుపేదలందరకు ఇళ్లను మంజూరు చేయాలని కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి కి సిపిఐ పార్టీ నాయకుడు మంగళ వారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. కురుపాం, గుమ్మ లక్ష్మీపురం రెండు మండలాల్లో ఇల్లు లేని పేదలకు ప్రభుత్వ భూమిలో ఇంటి స్థలాలు మంజూరు చేయాలన్నారు. ఈ విషయమై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి టి.జీవన్న, జి.సూరయ్య కార్యవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా కళాజాత బృందం.. స్వచ్ సంకల్పంపై కార్యక్రమం



**సీతానగరం ఏప్రిల్ 22 మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వచ్ సంకల్పం గ్రామీణ పారిశుద్ధ్యం అవగాహనా కార్యక్రమాన్ని చేపడుతున్నారు. అందులో భాగంగా పార్వతీపురం మన్యం జిల్లా సీతానగరం మండలం కొత్త వలస గ్రామంలో మంగళవారం స్వచ్ సంకల్పం విషయాలపై ఆరోగ్య కళాజాత కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఆ గ్రామ సర్పంచ్ రెడ్డి అనిత అప్పలనాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాజాత బృందం వారు గ్రామాల్లో వ్యక్తిగత పరిశుభ్రత, మురికి నీటి నిర్వహణ, బహిరంగ మల విసర్జన నిషేధం, తడి పొడి చెత్త నివారణ, సామూహిక ప్రదేశాల్లో పారిశుద్ధం వంటి అంశాలలో పరిమాణాత్మక, గుణాత్మక విషయాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమానికి సర్పంచ్ రెడ్డి అనిత, మాజీ సర్పంచ్ వాసు దేవరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ అనిత మాట్లాడుతూ.. మన ఊరి పరిశుభ్రత మన అందరి బాధ్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయం సెక్రెటరీ సూర్య ప్రకాష్,ఆశా వర్కర్లు, ఎఎన్ఎం సుమ, గ్రామపంచాయితి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## విత్తన కంపెనీలతో ఒప్పంద పత్రం తప్పనిసరి



**పాచిపెంట, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:** రైతులు పాచిపెంట మండలంలో ఖరీఫ్ లో కొంత వరకు రబీ సీజన్లో ఎక్కువగా మొక్కజొన్న విత్తనాలను విత్తన ఉత్పత్తి కోసం వేస్తున్నారని కంపెనీలతో సరియైన ఒప్పందం చేసుకోకుండా వెయ్యడం వలన దిగుబడి తగ్గిన తర్వాత వ్యవసాయ శాఖ కు ఫిర్యాదు చేస్తున్నారని కాబట్టి రైతులందరూ తప్పనిసరిగా విత్తనోత్పత్తి కోసం విత్తనాలు వేసినప్పుడు ఒప్పంద పత్రాన్ని రాతపూర్వకంగా తీసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి కే రాబర్ట్ పాల్ సూచించారు. మండలంలో పాంచాలి, గురువు నాయుడుపేట గ్రామాలలో వ్యవసాయ కార్యక్రమాలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడుతూ మన్యం జిల్లా లో వినియోగించడం కొరకు జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా రైతులకు కంపెనీకి మధ్య ఒప్పంద పత్రంలో ఉండాల్సిన నియమ నిబంధనలు తెలుపుతూ తయారుచేసిన ఒప్పంద పత్రాన్ని రైతులకు అందజేశారు. ఈ ఒప్పంద పత్రంలో కంపెనీలు ఇచ్చిన మినిమం గ్యారంటీ దిగుబడి కంటే తక్కువ వచ్చిన రైతులకు ఇవ్వాల్సిన నష్ట పరిహారం గురించి నియమ నిబంధనలను పొందుపరిచారు. విత్తన ఉత్పత్తి కోసం ప్రైవేటు కంపెనీ విత్తనాలు వేసే రైతులందరూ తప్పనిసరిగా ఈ నమూనాలో అగ్రిమెంట్ తీసుకుని ఒక కాపీ కంపెనీకి ఇచ్చి ఒక కాపీ రైతు వద్ద ఉంచి మరొక కాపీని గ్రామ వ్యవసాయ సహాయకులకు సమర్పించాలని తెలిపారు. ఈ ఒప్పంద పత్రంలో రైతు ఏ కంపెనీ విత్తనాన్ని ఏ రకాన్ని ఎంత విస్తీర్ణంలో ఏ సీజన్లో ఏ సర్వే నెంబర్లు వేశారో తెలుపుతూ కనీస గ్యారెంటీ దిగుబడి ఎంత వస్తుందో తెలుస్తుందని, కంపెనీ ప్రతినిధులు రైతు మరియు ముగ్గురు సాక్షుల సంతకాలు కూడా ఒప్పంద పత్రంపై సేకరించాలని సూచించారు. పంటను నష్టపోయే పరిస్థితులలో ఈ ఒప్పంద పత్రం చాలా ఉపయోగపడుతుందని రైతులు తెలిపారు. అనంతరం పాంచాలి గ్రామంలో వేసవిలో సాగు చేస్తున్న అపరాల క్షేత్రాలను పరిశీలించారు. చిరు సంచులలో ఉన్న విబిఎన్ 8 మినుము రకాన్ని గురువు నాయుడుపేట గ్రామంలో పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి నవధాన్యాలు 13 రకాల విత్తనాలను కలిపి కిట్లను తయారు చేసి రైతులకు అందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సాలూరు సబ్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు మధుసూదన్ రావు వేసవి అపరాలు సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధనుంజయ్ రావు, వ్యవసాయ అధికారి కే తిరుపతిరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు గణేష్ మరియు శ్రీను ఎన్ ఎఫ్ ఎఫ్ శారద, ఎంప్టీ యశోదమ్మ ఇతర ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు

## 2.5 కోట్లతో వసతి గృహాలు మంజూరు

**గుమ్మలక్ష్మీపురం, ఏప్రిల్ 22 (మేజర్ న్యూస్):** మండలంలోని దుమ్మంగి, పి.ఆమిటి,బొద్దిడి గ్రామాల్లో మూతపడిన ఎయిడెడ్ పాఠశాలల్లో ఉపాధ్యాయులను నియమించి ఈ విద్యా సంవత్సరం జూన్ నెలలో ప్రారంభానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి దీనమయ్య అధ్యక్షతన మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. చర్చకు వచ్చిన విద్యాశాఖలో ఎంఈఓ మాట్లాడుతూ, మండలంలో విద్యాభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే జగదీశ్వరి, ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఇందులో భాగంగానే పాఠశాలలు మూతపడిన విషయాన్ని విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకుని వెళ్లడంతో వాటిని పునః ప్రారంభానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బాలేసు, కేదారిపురం పంచాయతీల్లో రూ. 2.5 కోట్లతో వసతి గృహాలు మంజూరైనట్లు చెప్పారు. 76 పాఠశాలలకు ప్రహరీలు మంజూరు అయినట్లు తెలిపారు. మండలంలో 23 మోడల్ ప్రాథమిక పాఠశాలలు మంజూరైనట్లు తెలిపారు. ఈ పాఠశాలల్లో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు విద్యార్థుల ఉంటారని, ఒక్కొక్క తరగతికి ఒక ఉపాధ్యాయుడును నియమించడం జరుగుతుందన్నారు. దీంతో విద్యార్థులు స్థానికంగా ఉండి చదువుకోడానికి వీలుంటుందని అన్నారు. బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పాఠశాల యూనిఫామ్ కొనుగోలు చేయాలని ఒక్కొక్క విద్యార్థి నుంచి రూ. 650 చొప్పున పి.ఆమిటి గిరిజన సంక్షేమ



బాలికల ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు వసూలు చేస్తున్నారని ఎంపిటిసి బృందావతి సభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై తమకు ఇంతవరకు తెలియదని, ఈ విషయాన్ని పరిశీలిస్తామని ఎటిడబ్ల్యూఒ బి.సురేష్ కుమార్ తెలిపారు. అనంతరం వైద్య ఆరోగ్య శాఖపై సమీక్షలో భాగంగా దుడ్డుఖల్లు పి.హెచ్.సి వైద్యధికారి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ, గ్రేడింగ్ విధానంలో పి.హెచ్.సి 10వ స్థానంలో ఉందన్నారు. గర్భిణీలను ఎప్పటికప్పుడు గుర్తించి వైద్య సేవలు అందించడం, సికిల్ సెలేమియా రోగులకు గుర్తింపు కార్డు మంజూరు చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నాం అన్నారు. సికిల్ సెల్ ఎనీమియా రోగులకు పుట్టే బిడ్డ ఆ వ్యాధి రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. వ్యవసాయ శాఖ, జిసిసి, గృహ నిర్మాణం తదితరశాఖల పై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ సాల్మన్ రాజు, తాసిల్దార్ ఎన్. శేఖర్, పలు శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపిటిసి లు పాల్గొన్నారు.

## సర్పంచ్ కుటుంబానికి అండగా ఉంటాం: అలజంగి



**సీతానగరం ఏప్రిల్ 22 మేజర్ న్యూస్:** మండలం, లచ్చయ్యపేట గ్రామానికి చెందిన వైసిపి సర్పంచ్ చింతాడ కృష్ణ (42 ఏళ్లు) గుండె పోటుతో ఆకాల మరణం చెందగా విషాద సంఘటన తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే అలజంగి జోగారావు ఆ సమయంలో పార్టీ కార్యక్రమం కొరకు తాడేపల్లి వెళ్ళగా ఫోన్ ద్వారా వారి కుటుంబాన్ని పరామర్శించడమే కాకుండా నేరుగా లచ్చయ్యపేట గ్రామంలో గల వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులును పరామర్శించి ఓదార్చారు. చిన్నప్పుడే తల్లిని కోల్పోయిన ఇద్దరు పిల్లలు తండ్రి ని కూడా కోల్పోవడం చాలా బాధాకరమని. పిల్లలకు ధైర్యం చెప్పి బాగా చదువుకోవాలని మీకు అండగా తాను, పార్టీ నిలవడం జరుగుతుంది అని తెలుపుతూ ధైర్యం చెప్పి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ మామిడి బాబ్జీ, మండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టి రాజు, స్థానిక ఎంపీటీసీ అక్కపోలు సింహాచలం, వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీ సభ్యులు, సీనియర్ నాయకులు, గ్రామ పెద్దలు, కుటుంబ సభ్యులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మెరకముడిదాంలో పోషణ పక్వాడ ముగింపు వేడుకలు



**మెరకముడిదాం ఏప్రిల్ 23 మేజర్ న్యూస్:** మెరకముడిదాం సెక్టార్లో గల నాలుగు అంగన్వాడీ సెంటర్లలో మంగళవారం పోషణ పక్వాడ కార్యక్రమం ముగింపు వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ బొనెల. కన్నమ్మ హాజరు అయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ కన్నమ్మ మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్ నుండి తీసుకుంటున్న పోషకాహారం ను గర్భిణీలు, బాలింతలు మాత్రమే తినాలని చెప్పారు. కార్యక్రమంలో సెక్టారు ఇన్చార్జి సూపర్వైజరు జె. లక్ష్మి మాట్లాడుతూ పోషకాహారం గురుంచి నిత్యం గర్భిణీ, బాలింతలకు ఆశాలు, ఏఎన్ఎంలు మోటివేషన్ చేయాలన్నారు. బరువు తక్కువగా ఉన్న పిల్లల బరువు ఎలా పెంచాలి,టైం ప్రకారం ఏ ఆహారం ఎంత మోతాదులో పెట్టాలో తల్లులకు వివరంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్ సత్యన్నారాయణ, అంగన్వాడీ కార్యకర్త లు గౌరి ,గాయత్రి, వరలక్ష్మి, అప్పలరాము తో పాటు సెక్టారు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెంచూరియన్‌లో టెన్త్ విద్యార్థులకు అంతర్ శిక్షణ



**నెల్లిమర్ల, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:** విజయనగరం కెజిబివిలో పదో తరగతి చదువుతున్న వృత్తి విద్య విద్యార్థులకు 12 రోజులపాటు సెంచూరియన్ విశ్వవిద్యాలయంలో అంతర్ శిక్షణ (ఇంటర్న్ షిప్) నిచ్చారు. ఈ శిక్షణలో భాగంగా మంగళవారం అంతర్ శిక్షణ పొందిన విద్యార్థులకు వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ప్రశాంత కుమార్ మహంతి చేతులమీదుగా ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యతను వెలికితీసేందుకు ఈ శిక్షణ దోహదపడుతుందన్నారు. అంతేగాకుండా ఉన్నత చదువులకు ఈ శిక్షణ మంచి పునా దిగా ఉపయోగపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సుజాత కుమారి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థులలో సాంకేతిక నైపుణ్యాల పట్ల ఆసక్తిని పెంచు తాయన్నారు. డీన్ డాక్టర్ సన్నీ డయాల్, అసిస్టెంట్ ప్రొఫెసర్ జోగినాయుడు, వృత్తి విద్యా ఉపాధ్యాయురాలు తేజస్విని, పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## సారిపల్లి గ్రామానికి పిఎంఫ్ ప్యాకేజీ మంజూరు చేయాలని మంత్రికి వినతి



**నెల్లిమర్ల, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల మండలం సారిపల్లి, కుదిపి గ్రామాలకు చెందిన పిఎఫ్ ప్యాకేజీ మంజూరు చేయాలని రైతులు జలవనరులశాఖ మంత్రి నిమ్మల రమానాయుడుకి నెల్లిమర్లలో మంగళవారం వినతిపత్రం అందించారు. ఎమ్మెల్యే లోకం నాగమాధవి, ఏపీ మార్కెఫెడ్ చైర్మన్ కర్రోతు బంగార్రాజు, టిడిపి విశాఖ నార్త్ నియోజకవర్గం పరిశీలకులు సువ్వాడ రవిశేఖర్, నాయకులు సారిపల్లి బాబూరావు గ్రామస్తులు మంత్రికి వినతిపత్రం అందించి సమస్యలు విన్నవించారు. తారక రామతీర్థ సాగర్ ప్రాజెక్టు నిర్మాణంలో సారిపల్లి గ్రామానికి చెందిన 1200 ఎకరాలు ముంపునకు గురికావడంతో పూర్తిగా జీవనోపాధి పోయిందని మంత్రికి వివరించారు. పిఎఫ్ ప్యాకేజీ కోసం గత ప్రభుత్వం సర్వేచేసి 1400 కుటుంబాలను గుర్తించిందన్నారు. వారికి ప్యాకేజీ ఇవ్వడానికి చర్యలు చేపట్టాలని కోరారు. స్పందించిన మంత్రి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధికార ప్రతినిధి గేదెల రాజారావు పాల్గొన్నారు.

## కోడూరు గ్రామంలో నవధాన్యాలపై అవగాహన కార్యక్రమం



**బాడంగి, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:** మండలంలోని కోడూరు గ్రామంలో మంగళవారం ఉపాధి హామీ పనుల వద్ద ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులు, మహిళా రైతులు, ఎస్ హెచ్ జి సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి యూనిటీ ఇన్‌చార్జ్ ఎల్ 1వై. సత్యనారాయణ నేతృత్వం వహించారు. ఈ సందర్భంగా నవధాన్యాల ప్రాధాన్యతపై రైతులకు సత్యనారాయణ అవగాహన కల్పించారు. నవధాన్యాలు ద్వారా భూసారం మెరుగవుతుందని, కలుపు నివారణ తక్కువ అవుతుందని, భూమి వైవిధ్యము పెరిగి, భూమికి అవసరమైన పోషకాలు అందుతాయని వివరించారు. వానపాముల అభివృద్ధితో నేల జీవన విధానం బలోపేతం అవుతుందని, తద్వారా ప్రధాన పంటలకు కావలసిన పోషకాలు అందుతాయని ఆయన అన్నారు. ఇది రైతుల ఖర్చులను తగ్గించడంలో తోడ్పడుతుందనీ, పంట దిగుబడులు పెరగడానికి దోహదపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన తో పాటు ఫీల్డ్ అసిస్టెంట్,ఐసిఆర్పి సుభద్ర, మేట్స్ సభ్యులు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నేడు ఈ గ్రామాలకు పవర్ కట్

**నెల్లిమర్ల, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:** నెల్లిమర్ల మండలం సతివాడ, రామతీర్థం విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో నిర్వహణ పనులు చేయనున్న నేపథ్యంలో 23న విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనున్నట్లు విజయనగరం టౌన్ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పి త్రినాథరావు చెప్పారు. మొయింట్ నెన్స్ పనుల్లో భాగంగా సబ్ స్టేషన్ పరిధిలో చెట్టు కొమ్మలు కొట్టడం, సాంకేతిక సమస్యలు పరిష్కరిస్తామని చెప్పారు. ఫలితంగా మధుపాడ, పినతరిమి, బొప్పడాం, వల్లూరు, బచ్చన్నపేట, బొడ్డపేట, ఒమ్మి మల్యాడ వెంకన్నపాలెం గ్రామాలకు 23న ఉదయం 10 గంటలు నుంచి సాయంత్రం 4 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు చెప్పారు.

## చెత్త సంపద కేంద్రాల నుండి ఆదాయం వచ్చేలా చర్యలు



**సీతానగరం, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:** గ్రామ పంచాయతీల్లో నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రాల ద్వారా పంచాయతీలకు ఆదాయం వచ్చేలా చర్యలు చేపట్టడం జరుగుతుందని మండల డిజిపిఓ కొండలరావు అన్నారు.మండల పరిధిలోని పెదభోగిల పంచాయతీలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రంని ఈవోపీఆర్డి వర్మతో కలిసి సందర్శించారు .ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఆయా గ్రామ పంచాయతీల్లో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను నిర్మాణం చేపట్ట డం జరిగిందన్నారు. గ్రామ పంచాయ తీల్లో సేకరిం చిన చెత్తను నిర్మాణం చేపట్టిన చెత్త నుండి సంపద తయా రీ కేంద్రాల్లో వేయాల్సి ఉందని అన్నారు ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శశి భూషణ్ తదితరులు పాల్గొ న్నారు.

## పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లులు తక్షణమే విడుదల చేయాలి: రవికుమార్



**పార్వతీపురం, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ :** పెండింగ్‌లో ఉన్న డైట్ బిల్లులు ను తక్షణమే విడుదల చేయాలనీ ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బి. రవికుమార్ అన్నారు.ఈ సం దర్భంగా ఆయన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ పార్వతీపురం జిల్లా వ్యాప్తంగా ఐటీడీఏ పరిధిలో గల గిరిజన వసతి గృహాలకు సుమారుగా నాలుగు నెలల నుంచి డైట్ బిల్లులు విడుదల కాకపోవడం వలన గిరిజన విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు, వసతులు అందించడంలో కూటమి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.దీంతో వసతి గృహాల్లో ఉన్న సిబ్బంది,విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు.ప్రస్తుత రేట్లుకు అనుకూలంగా డైట్ బిల్లులు పెంచాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.మెరుగైన వసతులు ప్రభుత్వం కల్పించక పోవడంవలనే అనేక మంది గిరిజన విద్యార్థులు మరణాలు చెదుతున్నారు అని అన్నారు.గిరిజన విద్యార్థుల పట్ల ప్రభుత్వం యొక్క మాటలు ఆకాశాన్ని తాగుతున్నాయి కానీ ఆచరణలు గడప దాటే పరిస్థితి లేదని అన్నారు.గిరిజన సంక్షేమ శాఖ అధికారులు స్పందించి వెంటనే వసతి గృహాలకు పెండింగ్లో ఉన్న డైట్ బిల్లలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

## త్వరితగతిన రైల్వే బ్రిడ్జి పనులు పూర్తి చేయాలి: నీలకంఠం



**చీపురుపల్లి ఏప్రిల్ 22 మేజర్ న్యూస్:** విజయనగరం నుండి పాలకొండ రహదారిలో చీపురుపల్లి రైల్వే స్టేషన్ దగ్గర నిర్మిస్తున్న ఎఫ్ ఓ బి పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు, రైల్వే స్టేషన్ సలహా కమిటీ సభ్యులు ఇప్పిలి నీలకంఠం కోరారు. స్థానిక విలేకరులతో ఆయన మంగళవారం మాట్లాడుతూ ఫుట్ ఓవర్ బ్రిడ్జి పనులు పూర్తికాక విజయనగరం, నెల్లిమర్ల, చీపురు పల్లి, రాజాం, పాలకొండ ప్రాంతాల ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. తక్షణం ఈ ప్రాంత నాయకులు, బీజేపీ, టీడీపీ, జనసేన శాసన సభ్యులు స్పందించి తగు చర్యలు తీసుకోగలరని ఆశిస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో బిజెపి ఎమ్మెల్యే, జనసేన ఎమ్మెల్యే, తెలుగుదేశంలో ఉన్న ఎమ్మెల్యేలు ఉన్నారని, ఎందరున్నా ఈ రహదారి పనుల ముగింపునకు మోక్షం కలగడం లేదన్నారు. ఇప్పటికైనా నాయకులు స్పందించి ప్రయాణికులకి రహదారి సౌకర్యం కల్పించేందుకు వెంటనే తగు చర్యలు తీసుకోవాలని ఆయన కోరుతున్నారు.

## పని సర్దుబాటు ఉపాధ్యాయునికి ఘన వీడ్కోలు



**బొబ్బిలి ఏప్రిల్ 22: మేజర్ న్యూస్:** ఉపాధ్యాయుల పని సర్దుబాటులో భాగంగా గత సంవత్సరం సెప్టెంబర్ నెలలో కోమటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీష్) గా విధులు నిర్వహించడానికి వచ్చి నేటి వరకు విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి, పాఠశాల అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందించి , రేపటినుండి తమ పూర్వపు పాఠశాల(పారాది)లో విధులు నిర్వహించడానికి గాను ఈ పాఠశాల నుండి వెళుతున్న ఆంగ్ల భాష ఉపాధ్యాయులు శ్రీ గౌడబ తిరుపతి రావు కి పాఠశాల తరఫున ఉపాధ్యాయ సిబ్బంది మరియు విద్యార్థులు దుస్సాలువా, జ్ఞాపికతో ఘనంగా వీడ్కోలు పలుకడమైనది. ఈ వీడ్కోలు కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎస్ శివన్నారాయణ మాట్లాడుతూ గత ఎనిమిది నెలల కాలంలో శ్రీ తిరుపతి రావు విద్యార్థులకు ఆంగ్ల భాష గ్రామర్ , మెలకువలను మరియు విద్యాబుద్ధులను నేర్పి అందరి మనసులను దోచుకున్నారన్నారు. సన్మాన గ్రహీత మాట్లాడుతూ పాఠశాలలో పనిచేసిన కాలం తక్కువే అయినప్పటికీ తోటి సిబ్బంది, విద్యార్థులు తనను ఆదరించి, సహకరించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది కార్యదర్శి శ్రీ డి వెంకట నాయుడు , ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే బేబీనాయన



**బొబ్బిలి ఏప్రిల్ 22 మేజర్ న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గం తెర్లాం మండలానికి చెందిన మఱ్ఱాపు చంటి మరియు మఱ్ఱాపు లక్ష్మణ కు అనారోగ్య సమస్య కారణంగా, వారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా, గౌరవ ముఖ్య మంత్రి సహాయనిధి నుంచి వారికి సాయం అందేలా కృషి చేసి, సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) మంగళవారం అందజేశారు. ఈ మేరకు తెర్లాం మండలం, లోచర్ల గ్రామానికి చెందిన శ్రీ మఱ్ఱాపు లక్ష్మణ కి రూ45,000/-, తెర్లాం మండలం, నందిగాం గ్రామానికి చెందిన శ్రీ మఱ్ఱాపు చంటికి రూ97,000/- ఎమ్మెల్యే బేబినాయన అందజేశారు.

## రోగులకు సకాలంలో వైద్య సేవలు అందాలి



**పాలకొండ ఏప్రిల్ 22 మేజర్ న్యూస్:** మండలం లోని ఎం.సింగ పురం పీహెచ్ సీని ఐటిడిఏ పీవో సి.యశ్వంత్ కుమార్ రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. మందులను అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు సకాలంలో వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం బద్దుమాసింగి ఆశ్రమ పాఠశాలను పరిశీలించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేలా వేసవి సెలవుల్లో చర్యలు తీసుకోవాలని హెచ్ఎం కు సూచించారు. విద్యార్థుల వసతి గృహాలకు సంబంధించిన మరమ్మత్తుల పనులను వేసవి సెలవులలో చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, హెచ్ఎం ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా దారులు ఆస్తులు గుర్తించాలి: విశాఖ రేంజ్ డిఐజి గోపినాధ్




**పార్వతీపురం,ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ :** విశాఖపట్నం రేంజ్ డీఐజీ గోపీనాథ్ జట్టి, రేంజ్ పరిధిలోని జిల్లాల ఎస్పీలు, ఇతర పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో గంజాయి అక్రమ రవాణా, వినియోగ నియంత్రణ, నిందితుల అరెస్టు, వారి ఆస్తుల జప్తు, డీ-అడిక్షన్, సైబర్ క్రైమ్ సోషల్ మీడియా కార్యక్రమాలపై సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు.గంజాయి అక్రమ రవాణాలో పాల్గొంటున్న వ్యక్తుల ఆస్తులను గుర్తించి వెంటనే జప్తు చేయాలని ఆదేశించారు. కేసుల్లో ఉన్న నిందితులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని, ప్రజల సహకారంతో సమగ్ర సమాచారం సేకరించాల్సిన అవసరాన్ని ఆయన తెలియజేశారు.గంజాయి రవాణాపై నియంత్రణ కోసం చెక్ పోస్టులు ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలుప్రారంభించామన్నారు. తప్పించుకుని తిరుగుతున్న నిందితులను వెంటనే అరెస్ట్ చేసి, వారి పై ఉన్న నాన్ బెయిలబుల్ వారెంట్లు వెంటనే అమలు చెయ్యమని ఆదేశించారు. కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, తక్షణమే చార్జ్‌షీట్లు దాఖలు చేయాలని ఆదేశించారు. గంజాయి కేసులపై జాతీయ నార్కోటిక్స్ బ్యూరో ద్వారా రివార్డు కోసం దరఖాస్తు చేయాలని సూచించారు. ఫోక్సో కేసుల బాధితులకు కలెక్టర్‌ల ద్వారా పరిహారం త్వరగా అందేలా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు.మహిళలు చిన్నారులపై జరిగే నేరాల్లో నిందితులపై ప్రత్యేక హిస్టరీ షీట్లు తెరవాలని, వారి భద్రత కోసం శక్తి యాప్, శక్తి బృందాల వినియోగాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలని సూచించారు. ఆత్మరక్షణ, శిక్షణ కార్యక్రమాలను మరింత బలోపేతం చేయాలన్నారు.నేరాల నిరోధంలో ఆధునిక సాంకేతికత వాడకాన్ని ప్రాధాన్యతగా గుర్తించి, సీసీటీవీలు డ్రోన్ల సహాయంతో నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని అధికారులను ఆదేశించారు. సైబర్ క్రైమ్ సోషల్ మీడియా పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించడం అత్యంత అవసరం. సైబర్ మోసాలు పట్ల జాగ్రత్తలు తీసుకోవడం ఎలా అన్న విషయంపై ప్రజలకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి మరియు సైబర్ క్రైమ్ సంఘటనలు జరిగినప్పుడు వెంటనే సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్ 1930 వినియోగించుకోవాలి అని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. ఈ సమావేశంలో డీఐజీతో పాటు జిల్లా ఎస్పీలు తుహిన్ సిన్హా, అమిత్ బర్దర్, వకుల్ జిందాల్, మహేశ్వర్ రెడ్డి, మాధవ రెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## వన్ దన్ వికాస కేంద్రాలు ద్వారా జీడి పిక్కలు కొనుగోలు



**పాచిపెంట, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:** మండలంలో వన్ దన్ వికాస కేంద్రాలు ద్వారా గిరిజన రైతులు పండిస్తున్నజీడి పిక్కలను కొనుగోలు చేస్తామని మన్యం జిల్లా ఉద్యానవన శాఖ అధికారి బి.శ్యామల వెల్లడించారు. మండలంలో మంగళవారం పద్మాపురం పంచాయతీ లో గల పింద్రింగివలస గ్రామంలో జీడి పిక్కలును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలో నందేడావలస, పద్మాపురం విడివికె లు ద్వారా జీడి పిక్కలు కొనుగోలు చేస్తామన్నారు. గిరిజనరైతులు దళారులను ఆశ్రయించకుండా వీ.డి. వీ.కే లకు అమ్మాలని సూచించారు. వీ.డి .వీ.కే. కమిటీ సభ్యులు గ్రామాలలో రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. ఈమె వెంట వెలుగు సీసీ లు పడాల రామకృష్ణ రావు, కె. ఆనంద రావు, కె. భాస్కరరావు, ఆర్. రాము, కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## విద్యార్థిని లకు సర్టిఫికెట్‌లు అందజేత



**కొత్తవలస, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ :** మండలం కొత్తవలస కెజిబివి పాఠశాలలో ఇంటర్న్‌షిప్ చేసిన విద్యార్థిని లకు సమగ్ర శిక్ష ద్వారా ప్రభుత్వం జారీ చేసిన సర్టిఫికెట్ లను ప్రిన్సిపాల్ కె.విజయకుమారి సోమవారం అందజేశారు.2024-25విద్యా సంవత్సరానికి సంబంధించి సంక్రాంతి సెలవుల్లో 8మంది ఇంటర్ ఫస్టియర్ విద్యార్థినిలు ఒకేషనల్ ఎడ్యుకేషన్ లో ఫుడ్ ప్రాసెసింగ్ నందు ఇంటర్న్‌షిప్ చేయగా పదవతరగతి విద్యార్థినిలు 12మంది పబ్లిక్ పరీక్షలు అనంతరం సెలవుల్లో ఇంటర్న్‌షిప్ చేశారు.ఇంటర్న్‌షిప్ సమయం లో ఫుడ్ ప్రాసెసింగ్ కు సంబంధించిన అన్ని విషయాలు తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఒకేషనల్ ట్రైనీ బాలి వసంత లక్ష్మి, విద్యార్థిని లు పాల్గొన్నారు .

## వైభవంగా ఎల్ కోట శ్రీ పట్టాలమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవ పూజలు



**లక్కవరపుకోట, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:** మండలము లోని ఎల్ కోట మేజర్ పంచాయతీ లోని సంగం వీధిలో గల గ్రామ దేవత శ్రీ పట్టాలమ్మ తల్లి నూతన ఆలయ 3 వ వార్షికొత్సవాన్నీ ఆలయ కమిటీ ఆధ్వర్యములో వైభవంగా నిర్వహిస్తున్నారు సోమ మంగళ వారాలలో ప్రత్యేక పూజలలో భాగంగామంగళ వారం వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ ఆధ్వర్యములో ఉదయం సమూహిక కుంకుమార్చన పూజలు దుర్గా హొూమం నిర్వహించారు అలాగే ప్రసాద పంపిణీ చేశారు ఈ కార్యక్రమములో అమ్మవారి భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.

## విద్యుత్ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే బోనాల శంకుస్థాపన



**బలిజపేట, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:** మంగళవారం చిలకలపల్లి గ్రామంలో సుమారుగా 42 లక్షల రూపాయలతో విద్యుత్ సంబంధించిన పనులు మార్పిడి కొరకై నిధులు కేటాయించిన పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బోనాల విజయ్ చంద్ర గ్రామంలో బీసీ కాలనీ వద్ద రోడ్డు మార్గంలో విద్యుత్తు తీగలు ప్రమాద స్థాయిలో ఉన్నాయని మరియు మార్గాన్ని మధ్యలో స్తంభాలతో ఉండటంతో రహదారికి ఇబ్బంది ఉందని గ్రామస్తులు తెలియపరచుగా చొరవ తీసుకుని తన నిధుల నుంచి 42 లక్షలు మంజూరు చేసి పనులకు శంకుస్థాపన నేడు చేశారు విద్యుత్ ఘాతకానికి గురైన వ్యక్తిని పర్యమర్శించి నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంకి వేణు నాయుడు బూరాడ రవికుమార్ గులుపల్లి మురళి జనసేన నాయకులు మరియు తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# రామకృష్ణాపురం నివాసులకు ఇల్లు పట్టాలు మంజూరు చేయాలి

**- ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన**

ఆరిలోవ, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:జీవీఎంసీ, 13వ వార్డు లోగల రామకృష్ణాపురం గ్రామంలో ఇల్లు నిర్మించుకుని ఎప్పటినుంచో నివాస ముం టున్న గ్రామస్తులకు ఇల్లు పట్టాలు మంజూరు చేయాలని మంగళవారం రామకృష్ణాపురం గ్రామ సంఘం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అభ్యుదయ సేవా సంఘం ఆధ్వర్యంలో సిపిఎం పార్టీతో కలసి చినగదిలి ఎమ్మార్వో కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవో నెంబర్ 296, 388,30 ప్రకారంగా రామకృష్ణాపురం గ్రామంలో నివా సం ఉన్నవారికి రెగ్యులరేషన్ చేసి పట్టాలు ఇవ్వాలని రామకృష్ణాపురం గ్రామ అధ్యక్షులు వంకర బాబురావు, గౌరవ అధ్యక్షులు కాకర గోవింద్ మిగతా సభ్యులతో కలిసి డిప్యూటీ తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మద్దిలపాలెం జోన్ కార్యదర్శి ఆర్ కె ఎస్ వి కుమార్ మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన రామకృష్ణాపురం ప్రజల కు న్యాయం జరగట్లేదని అది క్యాచ్ మెంట్ ఏరియా అంటూ ఎటువంటి వసతులు కల్పించకుండా వదిలేస్తున్నారని అన్నారు. రైల్వే జోన్ అదే స మీపంలో రావడంతో వీరికి ఇల్లు పట్టాలు మంజూరు చేయాలని కోరారు.




డిప్యూటీ తాసిల్దార్ స్పందించి కలెక్టర్, ప్రభుత్వం నిర్ణయాలతో అర్హులందరికీ ఇల్లు పట్టాలి మంజూరు చేసే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి. కృష్ణారావు, సిఐటియు ఆదినారా యణ, సిపిఎం సభ్యులు ఐ సి నాయుడు, కుమారి కొండమ్మ, గ్రామ కమిటీ సభ్యులు ఎన్. శివ గిరి, కే వెంకటేశ్వరరావు, ఎం చిన్నారావు, ఎం.గోపి కృష్ణ , ఆర్ ఎస్ కె రంజిత్, ఎన్. వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# సకల జీవులకు ప్రాణాధారం భూమి

శ్రీకాకుళం ఏప్రిల్ 22, మేజర్ న్యూస్: భూమాత కన్నతల్లితో సమానమని ఎన్ని జన్మలు ఎత్తినా కన్నతల్లి ఋణం తీర్చలేము అన్న చందంగా భూమాత ను రక్షించుకోవలిసిన అవసరం, అవశ్యకత ఎంతైనా ఉందని శ్రీకాకుళం జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కోరాడ త్రినాథస్వామి అన్నారు. ఆర్ట్స్ కళాశాల ఆవరణలో స్టార్ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రపంచ ధరిత్రి దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జేడీ మాట్లాడుతూ మన తల్లి తొమ్మిది నెలలు మోస్తే భూమి మనం పుట్టినప్పటి నుండి కడవరకు మోస్తుందని అటువంటి భూమితో ఉన్న బంధాన్ని మరిచి విచక్షణా రహితంగా మానవుడు ప్రవర్తించడం వల్ల అనేక అనర్ధాలు జరుగుతున్నాయి అని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ తరుణంలో పుడమి తల్లి ఆయుస్సును పెంచేందుకు ప్రతీ ఒక్కరూ విధిగా మొక్కలు నాటి వాటి పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. జీవకోటికి ఆహారాన్ని అందించే నేలతల్లి రక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని లేనిచో శాంతియుత జీవనం కష్టమని అన్నారు.. అభివృద్ధి పేరుతో మనిషి చేసే విధ్వంసానికి భూమి బలైపోతుందని, ఈ పరిస్తితి నుండి భూమాతను పరిరక్షించేందుకు ప్రభుత్వాలతో పాటు స్వచ్ఛంద సంస్థలు ప్రజా సంఘాలు పర్యావరణ వేత్తలు కలిసికట్టుగా ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. 1970 లో మొదటి సారిగా కలకత్తాలో భూమాత దినోత్సవ వేడుకలు జరిపారని నాటి నుండి ప్రతి ఏటా ఈ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నామని జేడీ అన్నారు. రైతులు మోతాదుకు మించి వ్యవసాయరంగంలో ఎరువులు పురుగుమందులు వాడటం వల్ల భూసారం తగ్గుతుందని అన్నారు. శ్రీకాకుళం జిల్లాలో 36,250 మట్టి నమూనాలు సేకరిస్తున్నామని భూసార పరీక్షలు పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నామని చెప్పారు. వ్యవసాయ రంగంలో అధిక ఉత్పత్తులు సాధించేందుకు మారుతున్న కాలానికి అనుగుణంగా విచక్షణా రహితంగా ఎరువులు క్రిమి సంహారక మందులు వాడుతున్నారని ఇది ముమ్మాటికీ తప్పే అని అన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు సూచించిన మేరకు మాత్రమే భూమిని కాపాడుకోవడం ఎంతో కష్టమని అందుకే భూమి పరిరక్షణ కోసం ఇట్లాంటి దినోత్సవాలు జరుపుకొని అందరకీ అవగాహన కల్పించడం మన కర్తవ్యమని జేడీ స్పష్టం చేశారు. స్టార్ వాకర్స్ క్లబ్ కో ఆర్డినేటర్ శాసపు జోగినాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వాకర్స్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు గేదెల ఇందిరాప్రసాద్, పీజీ గుప్తా, బివి రవిశంకర్, డాక్టర్ జి ఎన్ రావు, గుడ్ల జగ్గారావు, గేదెల లక్ష్మీ, జీ. వాసుదేవరావు, ఎస్. సంజీవరావు, నందిగామ కామేశ్వర రావు,గీత, శాంతి,జ్యోతి, మల్లిబాబు, మోహన్, గోలీ, ఉమా మహేశ్వరరావు, సంతోష్... మామిడి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.అనంతరం పర్యావరణ హితాన్ని కాంక్షించి విరివిగా మొక్కలు నాటి వాటి పరిరక్షణకు చర్యలు తీసుకుంటున్న జామి చంద్రశేఖర్, జై శ్రీరామ్ లను సత్కరించారు.



# గొర్లె నాగేశ్వరరావు కు నంది అవార్డు



పలాస,ఏప్రిల్ 22,మేజర్ న్యూస్.

ఉగాది నంది అవార్డు పురస్కారాలు పురస్కారోత్సవం 2025 పిక్ సొసైటీ సౌజన్యంతో,పాన్ ఇండియా సోషల్ కల్చరల్ అసోసియేషన్ వారు పలువురు వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారికి వారి ఆనందం కోసం నంది అవార్డులు అనేది ఇవ్వడం పరిపాటి.ముఖ్యంగా పలాస మండలం లొద్దబద్ర ఎంపీయుపి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ గొర్లి నాగేశ్వరరావు కు నంది అవార్డు వరించింది.ప్రతిష్టాత్మక నంది అవార్డు పొందిన సందర్భంగా గొర్లె నాగేశ్వరరావు కు పలాస మండలం రామకృష్ణాపురం శ్రీ సత్యసాయి విద్యావిహార్ లో మంగళవారం దుశ్శాలువతో సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు,ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి,వైస్ ప్రిన్సిపాల్ మురళి,ప్రైమరి ఇంచార్జి సూర్యతేజ,ఉపాధ్యాయులు అనుదీప్,శ్రీనివాస్, రవి శంకర్, హేమంత్,సాంబమూర్తి తోపాటు ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కృషి, పట్టుదల ఉంటేనే

# లక్ష్యాన్ని చేరుకోగలం

**ఎమ్మెల్యే శంకర్**



శ్రీకాకుళం, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:

కృషి, పట్టుదల రెండు ఉంటేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవడం సులువు అవుతుందని శ్రీకాకుళం నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. కష్టపడే తత్వాన్ని విద్యార్థులు అలవర్చుకోవాలని అప్పుడే ఉన్నత శిఖరాలని అధిరోహించొచ్చని అన్నారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ బోర గోపి ఆధ్వర్యంలో యువతా మేలుకో.... జగతిని ఏలుకో అనే కార్యక్రమాన్ని బాపూజీ కళామందిర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ సంకల్పం మంచిదైతే విజయం తనంతట తానే దరి చేరుతుందని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణగా విద్యను అభ్యసిస్తే జీవితంలో ముందుకెళ్లడం పెద్ద పనేమీ కాదు. విద్యార్థులు సెల్ ఫోను అవసరానికి వాడాలె తప్ప అనవసరంగా వాడొద్దని... విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని సూచించారు. నేటి ప్రపంచంలో అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాల్సిన అవసరం ఉందని లేకుంటే మోసపోయే ప్రమాదం ఉందని అన్నారు. చక్కగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకొచ్చి సమాజానికి ఉపయోగపడేలా ఉండాలన్నారు. ఈ ఏడాది ఇంటర్మీడియట్లో మంచి ఫలితాలు సాధించిన విద్యార్థినులకు ప్రతిభా పురస్కారం- సేవా పురస్కారాలు ఏబీవీపీ ఆధ్వర్యంలో ఇవ్వడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఏబీవీపీ అంటే విద్యార్థుల సమస్యలు పరిష్కరించడమే వారి లక్ష్యంగా పనిచేస్తున్నారని కితాబు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు సిరిపురపు తేజేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులంతా డాక్టర్లు అవుతాం, ఇంజనీర్లు అవుతాం అనే ఆలోచనతోనే చదవడం కంటే సమాజానికి ఉపయోగపడే విద్యను అభ్యసిస్తామన్నదే ప్రధానమన్నారు. ప్రతిభా పురస్కారం అందుకోవడం అంటే మీ మీద మరింత బాధ్యతని పెంచడమేనని అన్నారు. ఈ సందర్భంగా ప్రతిభా గల ప్రభుత్వ బీసీ బాలికల కళాశాల వసతి గృహం-4 చదువుతున్న విద్యార్థులు చెన్నం శెట్టి జ్యోతి, చెన్నం యామిని, ప్రైవేట్ కళాశాలలో చదివి ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దుస్సాకువతో సత్కరించి మెమొంట్యాను అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పోకతోట సింహాచలం, ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ సూర శ్రీనివాసరావు, అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ అధికారి చంద్రమౌళి, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ జి. లలిత, ఏబీవీపీ జాయింట్ సెక్రెటరీ కీర్తి భార్గవ నాయుడు, మాదారపు వెంకటేష్ లతో పాటు.... ఏబీవీపీ నాయకులు, పలు కళాశాలల ప్రిన్సిపాల్ లు, విద్యార్థినిలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలే మహాసభల ఎజెండా

విశాఖపట్నం : అల్లిపురంఏప్రిల్ 22 మంగళవారం మే 10, 11 తేదీల్లో నగరంలోని మురళి నగర్ లో జరుగనున్న సిపిఐ విశాఖ జిల్లా 25 మహాసభలని జయప్రదం చేయాలనీ ఆ పార్టీ జిల్లా సమితి నగర ప్రజానికానికి విజ్ఞప్తి చేసింది.మహాసభల సందర్భంగా రూపొందించిన గోడ పత్రికలను సిపిఐ జిల్లా నాయకత్వం మంగళ వారం అల్లిపురం జిల్లాపార్టీ కార్యాల యంలో విడుదల చేశారు.ఈ సంద ర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం పైడి రాజు మాట్లాడుతూ విశాఖ నగ రం చుట్టుపక్కల ఉన్న విలువైన ప్రభుత్వ భూములు కాపాడడానికి పార్టీ అనేక ఉద్యమాలు నిర్వహిం చిందన్నారు.సింహాచలం దేవస్థానం పంచ గ్రామాల భూసమస్యను



తక్షణమే పరిష్కరిం చాలని, పరిశ్ర మలనుండి విడుద లౌతున్న కాలు ష్యాన్ని అరికట్టి ప్రజల ప్రాణాలు కాపాడే పోరాటాలకు సిద్ధం కాను న్నట్టు తెలిపారు. నగరంలోని పరిశ్ర మల్లో 75% ఉద్యోగ అవకాశాలు స్థానికులకు కల్పించాలని,విశాఖ నగరంలో మంచి నీటి సమస్య పరిష్కరించాలని ప్రభుత్వంని డిమాండు చేశారువిశాఖ నగరంలో గాజువాక, సత్యం జంక్షన్, మద్దిలపాలెం, హనుమంతువాక, కారుషడ్ జంక్షన్ నుండి కొమ్మాది జంక్షన్లలో ఫ్లైఓవర్ల నిర్మాణం పూర్తి చేసి ప్రజలు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలు పరిష్కరించేలా ఉద్యమాలకు సమయాత్తం అవుతామని పేర్కొన్నారుభోగాపురం విమానాశ్రయం వరకు ఎక్స్‌ప్రెస్ హైవే నిర్వహించాలని, మెట్రో రైలు ప్రాజెక్టు నిర్మాణం కోసం కృషి చేయాలని, జిల్లాలో అర్హులైన పేద ప్రజలందరికీ పట్టణ ప్రాంతంలో 2 సెంట్లు స్థలాలు ఇచ్చి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయిలు మంజూరు, టిడ్కో ఇళు ళ్ళ త్వరితగతిన పూర్తి చేసి మౌళిక సదుపాయాలు కల్పన, నగరంలో ఐటి అభివృద్ధి తదితరుల సమస్యలను మహాసభల్లో చర్చించి భవిష్యత్ కార్యక్రమాలను సిద్ధం చేయనున్నామని తెలిపారుఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కె సత్యనారాయణ, కె సత్యాంజనేయ, ఎం మన్మధరావు, జి రాంబాబు, సి ఎన్ క్షేత్రపాల్ రెడ్డి, ఎన్ సూరిబాబు, జి కాసులరెడ్డి, ఎన్ నాగభూషణం తదితరులు పాల్గొన్నారు

# ఉద్యోగమేలాకు స్పందన

అనకాపల్లి ప్రతినిధి, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్: స్థానిక ఆదినారాయణ మహిళా డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మెగా జాబ్ మేళాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎన్.గోవింద రావు మాట్లాడుతూ జాబ్ మేళాకు సుమారుగా 15 ఎమ్మెల్సీ కంపెనీలు హాజరయ్యాయని, వివిధ కంపెనీలలో ఉన్న 1100 ఖాళీలకు ఇంటర్వ్యూలు నిర్వహించడం జరిగిందని మరియు ఈ జాబ్ మేళాకు 10వ తరగతి నుండి పీజీ వరకు (ఐటి డిప్లమో, బీటెక్, బిబిఏఎం, బి.ఏ, బీకాం, బీఎస్సీ ) అర్హతలు కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారని తెలిపారు. స్థానికంగా కానీ మరియు ఇతర ప్రదేశాల్లో ఉద్యోగ అవకాసం పొందినటువంటి వారు నియామకం పత్రం తీసుకున్న ఆ కంపెనీలో జాయిన్ అయ్యి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేసారు.జాబ్ మేళలో 15 బహుళ జాతీయ కంపెనీలు పాల్గొన్నాయని 455 మంది నిరోద్యోగ యువతీ, యువకులు హాజరయ్యారని, 171 మంది వివిధ కంపెనీ లకు ఎంపిక



కావటం జరిగిందని, సుమారు 50 మందికి ఉద్యోగ మేళా నిర్వహించిన చోటే ఉద్యోగ నియామక పత్రాలు అందిచటం జరిగింధని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ సత్యనారాయణ, కంపెనీ ప్రతినిధులు, నిరుద్యోగ యువతీ యువకులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీ పటిష్టతకు కృషి చేయాలి:ఎమ్మెల్యే



అరకులోయ,ఏప్రిల్ 22,మేజర్ న్యూస్:నియోజకవర్గంలో వైయని స్సార్ కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు,పార్టీ కార్యకర్తలకు అరకులోయ ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం సూచించారు.స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల నూతన కార్యవర్గ కమిటీ సభ్యులు మంగళవారం అత్యవసరంగా సమావేశమై ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేగం.మత్స్యలింగం మాట్లాడుతూవైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం రేయింబవళ్లు కష్టపడే ప్రతి ఒక్కరికి గుర్తిస్తామన్నారు.పార్టీ కోసం పనిచేసే వారికి సముచిత స్థానం కల్పిస్తామని ఆయన చెప్పారు.నియోజకవర్గ వ్యాప్తంగా జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యకలాపాలపై విస్తృతంగా ప్రచారం చేయడంతో పాటు గ్రామాల్లో సభలు,సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ కోసం పాటుపడాలని కార్యకర్తలకు ఆయన పిలుపునిచ్చారు. ఎప్పటికప్పుడు ప్రజా సమస్యలపై దృష్టి సారించి వాటి పరిష్కారానికి కృషి చేయాలన్నారు.సమస్యలతో సతమతమయ్యే ప్రజలకు అండదండలుగా ఉంటూ వారి ఎదుర్కొనే సమస్యలను పాలకులు అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన కోరారు.పాడేరు ఐటీడీఏ పాలకవర్గ సమావేశం దృష్టికి గిరిజనుల సమస్యలను తీసుకువెళ్లి వాటిని వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేసినట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఐటీడీఏ పాలకవర్గ సమావేశంలో ప్రజా సమస్యలపై అధికారులు, పాలకులను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలు, జడ్పిటిసిలు,ఎంపీపీలు నిలదీసినట్టు ఆయన తెలిపారు.

### పలు అభివృద్ధి పనులకు
## శంకుస్థాపన, ప్రారంభోత్సవం
### ఎమ్మెల్యే బండారు.



కె.కోటపాడు,ఏప్రిల్ 22( మేజర్ న్యూస్) మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన ప్రారంభోత్సవాలు ఎమ్మెల్యే బండారు చేశారు . కింతాడ పంచాయతీ గ్రామాల్లో మహాత్మా గాంధీ ఎన్.అర్.ఇ.జి.ఎస్, సమగ్ర శిక్ష, మనబడి–మనభవిష్యత్ నిధులు కోటి 82లక్షల అంచనా వ్యయంతో కేజీబీవీ, ఎలిమెంటరీ స్కూల్స్ కు నిర్మించిన భవనాలు, ప్రహరీ గోడల నిర్మాణాలను మంగళవారం మాడుగుల ఎమ్మెల్యే, రాష్ట్ర మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్ తో కలిసి ప్రారంభించారు. బొట్టవానిపాలెంలో రూ. 5.20 లక్షలు అంచనా వ్యయం, మెరక రామచంద్రపురంలో రూ.17.40 లక్షలు, బత్తివానిపాలెంలో రూ. 8.70లక్షలు కింతాడలో రూ.18.27లక్షలు గొల్లల పాలెంలో రూ.13.92లక్షలు అంచనా వ్యయంతో ఎలిమెంటరీ స్కూళ్లకు నిర్మించిన కాంపౌండ్ వాల్స్ ను, అలాగే కేజీబీవీలో రూ.18లక్షల 50వేల అంచనా వ్యయంతో నిర్మించిన క్రాఫ్ట్ రూమ్ ను, అలాగే రూ. 18లక్షల 50 వేలతో అంచనా వ్యయంతో నిర్మించిన కంప్యూటర్ రూమ్ ను, రూ. 48 లక్షల అంచనా ఖర్చుతో నాలుగు తరగతులకు నిర్మించిన భవనా లను, అలాగే రూ. 47లక్షల .క్లస్టర్ ఇంచార్జి కన్నూరు సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన ఈ ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో టీడీపీ సంస్థాగత ఎన్నికల మాడుగుల నియోజకవర్గం పరిశీలకులు వాసిరెడ్డి ఏసుదాస్, రాష్ట్ర కొప్పుల వెలమ డైరెక్టర్ రొంగలి మహేష్, జిల్లా విద్యా శాఖ అధికారి జి.అప్పారావునాయుడు, సమగ్ర శిక్ష ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నరసింగరావు, ఎంపీడీఓ సాంబశివరావు, తహసీల్దార్ రమేష్ బాబు, ఉపసర్పంచ్ బండారు ముత్యాల నాయుడు, ఎంపీటీసీ సభ్యురాలు పల్ల కన్నమ్మ, ఎంఈఓలు సత్యనారాయణ, ప్రసాద్, కేజీబీవీ ప్రిన్సిపాల్ బి.చ?

### వడదెబ్బకు గురికాకుండా
## గిరిజనులు జాగ్రత్తలు తీసుకోవాలి



రావికమతం ఏప్రిల్ 22 మేజర్ న్యూస్: ఈ వేసవిలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నందున వడదెబ్బకు గురికాకుండా గిరిజనులు జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తకోట పిహెచ్సి వైద్యాధికారిణి డాక్టర్ సురేఖ కోరారు. మంగళవారం చీమలపాడు పంచాయతీ కుంజుర్తి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారిని మాట్లాడుతూ సాధ్యమైనంత వరకు ఉదయం 10 గంటల మంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ప్రయాణాలు మానుకోవాలని సూచించారు. అత్యవసరం అయితే వెంట త్రాగునీరు మజ్జిగ ఓఆర్ఎస్ వంటి ద్రవపదార్థాలు తాగాలని తెలిపారు. దోమల నుంచి రక్షణకు విధిగా దోమతెరలు వాడాలని వివరించారు. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి పి రామారావు తదితరులు పాల్గొన్నారు.

### డాక్టర్ ప్రదీప్ కృషితో విద్యార్థులకు
## వాటర్ ప్యూరిఫైయర్ వితరణ




మునగపాక ఏప్రిల్ 23 మేజర్ న్యూస్ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు వేసవికాలంలో మంచి నీరు అందించే ఉద్దేశంతో స్థానిక మండల పశు వైద్యాధికారి డాక్టర్ ఆర్ఎం ప్రదీప్ చొరవతో విర్బాక్ యానిమల్ హెల్త్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు సుమారు 60 వేల రూపాయల ఆర్ఓ వాటర్ ప్యూరిఫైయర్ ను మునగపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు అందజేశారు. ప్యూరిఫైయర్ రావడానికి కారణం అయిన మండల పరిషత్ పశువైద్యాధికారి ఆర్ఎం ప్రదీప్ ను ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు కమిటీ సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఏబీఎమ్ కే.రంగా చారి, బీఓ సంతోష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎమ్.శ్రీనివాసరావు, స్కూల్ కమిటీ చైర్మన్ ఆడారి పూర్ణచంద్ర రామారావు, దాడి చిన్నారావు, కరణం నాయుడు మాస్టారు, జగన్నాథ రావు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

### కాలుష్య రహిత ధరిత్రి కి
## ప్రజలను చైతన్యవంతులు చేయాలి

రావికమతం ఏప్రిల్ 22 మేజర్ న్యూస్: రోజురోజుకి పెరిగిపోతున్న వివిధ రకాల కాలుష్యం వలన భూమి పొరలు కాలుష్యం తో నిండిపోతుందని ఎండిఓ కే వెంకన్న బాబు ఆందోళన వ్యక్తం చేశారు. ధరిత్రి దినోత్సవం సందర్భంగా మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ శాఖల సిబ్బందికి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిధ రకాల రసాయనాలు, క్రిమిసంహారక మందులు, ప్లాస్టిక్ వ్యర్థాలు, వాయు కాలుష్యం వలన భూమి పొరల్లో కాలుష్యం పెరుకు పోతుందని తెలిపారు. దీనివలన భూగర్భ జలాలు కలుషితం కావడంతో మానవాళి వివిధ రకాల రోగాలకు గురవుతున్నారు. అలాగే పంటల దిగుబడి తగ్గి రైతులను నష్ట పరుస్తుందన్నారు. ఈ కాలుష్యం వలన వరదలు తదితర ప్రకృతి కూడా సంభవించే అవకాశం ఉందన్నారు. ఈ విషయాలను ప్రభుత్వ సిబ్బంది వారి పరిధిలోని గ్రామాలలో ప్రజలకు వివరించి భూ కాలుష్యాన్ని నివారించేందుకు చైతన్యవంతుడు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సూపర్డెంట్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో భర్త వేధింపులు, భరించలేని భార్య.

పరవాడ, ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ :ఇంటి వద్ద మంచంపై నిద్రిస్తున్న భర్త పై మరిగే వేడి నూనెను పోసి గోడ దూకి పరారైన భార్య . భార్యా బాధితున్నీ వైద్య చికిత్సలకు తరలించిన పోలీసులు. ఈ సంఘటన మండలంలో గల సాలాపువానిపాలెంలో మంగళవారం వెలుగులోనికి వచ్చింది .ఈ సంఘటన జరిగిన ఇంటి యజమాని తెలిపిన వివరాల మేరకు గుంటూరుకు చెందిన ఈ రామకృష్ణ రమణమ్మ దంపతులు కూర్మన్నపాలెంలో నివాసం ఉండేవారని గత 14 రోజుల క్రితమే సాలాపు వానిపాలెంలో తన ఇంట్లో అద్దెకు దిగారని తెలిపారు . కానీ ఇంటిలో రాక రాగానే రాకముందు నుంచి భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవని రోజు రామకృష్ణ తాగి రావడంతో రమణమ్మ గొడవపడేదని అన్నారు.రామకృష్ణ భార్య రమణమ్మ



ప్రస్తుతం గర్భిణీ అని చెప్పారు.భర్తపై నూనె పోసిన తర్వాత రమణమ్మ ఇంటి ప్రహరీ గోడ దూకి వెళ్లిపోయిందని తెలిపారు. ఇంటిలో వేడి నూనె పడటంతో ఇంకా మెరుగైన వైద్యచికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్ కు తరలించారు. కేసు నమోదు చేసిన పరవాడ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు బాధితుని శరీరంపై వేడి నూనె పడటంతో 40 శాతం మేర శరీరం కాలిపోయిందని ప్రాథమికంగా నిర్ధారించారు. రమణమ్మ ఆచూకీ కోసం పోలీసులు గాలిస్తున్నారు.

# పోర్టు హాస్పిటల్ ప్రైవేటీకరణ ఆపాలి




అక్కయ్యపాలెం ఏప్రిల్ 22 మేజర్ న్యూస్


టెండర్స్ వాయిదా వేయడం కాదు, రద్దు చేయాయునైటెడ్ పోర్ట్ అండ్ డాక్ ఎంప్లాయిస్ యూనియన్, వి డి ఎల్ బి యూనియన్( సిఐటియు ) మరియు పెన్షనర్స్ పోర్ట్ గోల్డెన్ జూబ్లీ ఆసుపత్రి వద్ద 204వ రోజున నిరసన కార్యక్రమం జరిగినది.యూనియన్ కార్యదర్శి బి జగన్ మాట్లాడుతూ ఈరోజు ఓపెన్ చేయాలన్న టెండర్ మళ్లీ 28వ తేదీకి వాయిదా వేశారు ఇలా వాయిదాలు వేయడం కాదు పూర్తిగా హాస్పిటల్ ప్రైవేటు ఇవ్వాలని టెండర్స్ రద్దు చేయాలి. ప్రభుత్వ నిర్ణయం పూర్తిగా ఉద్యోగుల హక్కులను, వారి కుటుంబాల ఆరోగ్య భద్రతను క్షీణింపజేసే దిశగా ఉందని విమర్శించార724.4 కోట్ల రూపాయల లాభాలను సొంతం చేసుకున్న విశాఖపట్నం పోర్ట్, 171 కోట్ల రూపాయల పన్నులను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు చెల్లిస్తున్నారు. అయినా పోర్ట్ హాస్పిటల్‌ను ప్రైవేటు వర్గాలకు అప్పగించడం సిగ్గుచేటు. ప్రజలకు సేవలు అందించాల్సిన ప్రభుత్వ హాస్పిటల్‌ను కేవలం లాభాల కోసం ప్రైవేటు వారికి ఇచ్చేయడం అన్యాయం. కార్మిక వర్గాల హక్కులను హరిస్తుంది అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారుప్రభుత్వం కార్మికుల సంక్షేమం, ఆరోగ్యాన్ని హరించడమే కాకుండా, ప్రజలకు మెరుగైన సేవలను అందించాల్సిన బాధ్యతను విస్మరించి, ప్రైవేటు సంస్థల ప్రయోజనాలను కాపాడడంలో మాత్రమే ఆసక్తి చూపుతుందనే విమర్శలు చేశారు. "ఇది కేవలం కార్మికులపై దాడి మాత్రమే కాకుండా, ప్రజా రంగ సంస్థలను నిర్వీర్యం చేసే ప్రయత్నం. 40,000 కుటుంబాలు తమ ఆరోగ్యానికి సంబంధించిన సేవలకు దూరం అవుతాయి, దీనికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి," అని ఆయన వ్యాఖ్యానించారసిఐటియు యూనియన్ ప్రభుత్వాన్ని తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, కార్మికులకు, ప్రజలకు హాస్పిటల్ సేవలను అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేస్తోంది. ప్రైవేటీకరణ ద్వారా లాభం పొందేది ప్రైవేట్ సంస్థలే, ప్రజలు, కార్మికులు మాత్రం అనేక ఇబ్బందులు ఎదుర్కొంటారు అని హెచ్చరించారుఈ నిరాహార దీక్షలకు సిఐటియు నాయకులు కే సత్యనారాయణ జై సత్యనారాయణ బి లక్ష్మణరావు గణేశు సంకలు ఎల్లారావు రాఘవులు, నాయుడు కె ఎస్ కూమార్ తదితరులు పాల్గొన్నారు.

## అరకులోయలో డాగ్ స్క్వాడ్‌తో వాహనాల తనిఖీ



అరకులోయ,ఏప్రిల్ 22,మేజర్ న్యూస్:అరకులోయలో డాగ్ స్క్వాడ్ తో మంగళవారం స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి వాహనాల తనిఖీ నిర్వహించారు.వాహనాల్లో గంజాయి అక్రమ రవాణా జరుగుతున్నట్టు సమాచారం అందుకున్న పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ తమ సిబ్బందితో కలిసి డాగ్ స్క్వాడ్ సహకారంతో ముమ్మరంగా వాహనాల తనిఖీను చేపట్టారు.మునుపెన్నడూ లేని విధంగా డాగ్ స్క్రాడ్ తో స్థానిక ప్రభుత్వ నివాసానుబంధ పారిశ్రామిక శిక్షణ సంస్థ (ఆర్ ఐ టి ఐ) ప్రధాన ద్వారం సమీపంలో తిష్ట వేసి మైదాన ప్రాంతాలకు వెళ్లే వాహనాలను క్షుణంగా సోదా చేశారు. అంతర్ రాష్ట్రం ఒడిస్సా,పాడేరు,అరకులోయ వైపు నుంచి విశాఖపట్నం, శృంగవరపుకోట, విజయనగరం వంటి నగరాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులు,కార్లు,జీపులు, లారీలు,వ్యాన్లు,బొలెరోలు వినోవాలతో పాటు చివరకు ద్విచక్ర వాహనాలను సైతం వదిలిపెట్టకుండా తనిఖీ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా స్థానిక పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్. హిమగిరి విలేకరులతో మాట్లాడుతూ గంజాయి అక్రమ రవాణాను అరికట్టేందుకు విశ్వప్రయత్నం చేస్తున్నామన్నారు.గంజాయి అక్రమ రవాణాకు సంబంధించి సమాచారం తెలిసినవారు తమకు వివరాలను పక్కాగా తెలియజేసి సహకరించాలని ఆయన కోరారు.సమాచారం ఇచ్చే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని, బయటకు పొక్కనీయబోమని సీఐ హిమగిరి తెలిపారు.

## బీజేపీ లో వసప సర్పంచ్ చేరిక



కొత్తూరు ఏప్రిల్ 22(మేజర్ న్యూస్) కొత్తూరు మండలం వసప పంచాయితీ సర్పంచ్ వలురౌతు ఆఫీస్, ఆయన తో సహా సీనియర్ రాజకీయ నేత వైసీపీ గ్రామ కమిటీ చైర్మన్ మండా రాంమూర్తి,విద్యా కమిటీ చైర్మన్ తవిటి నాయుడు లు, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నేత,యం యల్ సి సోము వీర్రాజు, జిల్లా అధ్యక్షులు సిరిపురం తెజేశ్వరరావు,సమక్షంలో బిజెపి లో చేరారు . వీరిని శ్రీకాకుళం జిల్లా కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ కండువా వేసి పార్టీ లోనికి ఆహ్వానించారు. వీరితో పాటు ఉప్పర పేట పాఠశాల విద్యాకమిటి చైర్మన్ సద్దున పల్లి కస్తూరి,నేరడి సివిల్ సూపర్ వైజర్ పాగోటి భీమారావు, కటారీజ్యోతి, గురండి గ్రామానికి చెందిన బోర లింగం నాయుడు, అదపాక శంకరరావు,తామాడ అప్పలనాయుడు,రేగేటి భాస్కర రావు పార్టీలో చేరారు. ఈ కార్యక్రమం లో కొత్తూరు మండల అధ్యక్షులు బూరాడ భాస్కరరావు, జిల్లా కార్యదర్శి వి ప్రసాదరావు, తదితరులు పాల్గొన్నారు.

## గొర్లె నాగేశ్వరరావు కు నంది అవార్డు



పలాస,ఏప్రిల్ 22,మేజర్ న్యూస్.

ఉగాది నంది అవార్డు పురస్కారాలు పురస్కారోత్సవం 2025 పిక్ సొసైటీ సౌజన్యంతో,పాన్ ఇండియా సోషల్ కల్చరల్ అసోసియేషన్ వారు పలువురు వివిధ రంగాల్లో నిష్ణాతులైన వారికి వారి ఆనందం కోసం నంది అవార్డులు అనేది ఇవ్వడం పరిపాటి.ముఖ్యంగా పలాస మండలం లొద్దబద్ర ఎంపీయుపి స్కూల్ ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ గొర్లి నాగేశ్వరరావు కు నంది అవార్డు వరించింది.ప్రతిష్టాత్మక నంది అవార్డు పొందిన సందర్భంగా గొర్లె నాగేశ్వరరావు కు పలాస మండలం రామకృష్ణాపురం శ్రీ సత్యసాయి విద్యావిహార్ లో మంగళవారం దుశ్శాలువతో సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ మల్లా రామేశ్వరరావు,ప్రిన్సిపాల్ ప్రీతీ చౌదరి,వైస్ ప్రిన్సిపాల్ మురళి ,ప్రైమరి ఇంచార్జి సూర్యతేజ,ఉపాధ్యాయులు అనుదీప్,శ్రీనివాస్,రవి శంకర్, హేమంత్,సాంబమూర్తి తోపాటు ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వడగళ్ల వర్షం బీభత్సం..



డుంబ్రిగుడ, ఏప్రిల్ 22,మేజర్ న్యూస్:-మండలంలోని ఉదయం 9 గంటల నుంచి భీభత్సమైన ఎండలు కాస్తుండడంతో మండల ప్రజలు ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. మధ్యాహ్నం ఉరుములు మెరుపులతో వడగల్లు వర్షం బీభత్సం గా రావడంతో మండల ప్రజలు కాస్త ఉపశమనం పొందారు. వడగళ్ల వర్షం ఉరుములు మెరుపులతో సుమారు రెండు గంటల పాటు ఏకధాటిగా కురవడంతో పలు ప్రాంత రహదారులు జలమయమయ్యాయి.

## సీనియర్ జర్నలిస్ట్ కుటుంబాన్ని పరామర్శించిన లోతుగెడ్డ.



కొత్తూరు ఏప్రిల్ 22(మేజర్ న్యూస్) కొత్తూరు మండలం లో పనిచేస్తున్న సీనియర్ జర్నలిస్ట్ కలిశెట్టి వెంకట రమణమూర్తి సతీమణి రాధాదేవి అనారోగ్య కారణాలతో మృతి చెందడం వలన జర్నలిస్ట్ కుటుంబానికి మంగళవారం కొత్తూరు మండల పరిషత్ నేత దేశం నాయకుడు లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు పరామర్శించారు. జర్నలిస్ట్ స్వగ్రామం భామిని మండలం బిల్లుమడ తులసీ వర ప్రసాదరావు ఆయన అనుచరులతో మంగళవారం వెళ్లారు. మృతురాలు చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి ఆమె ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. ఆమె మృతికి కారణాలు అడిగి తెలుసు కొన్నారు. ఆయన వెంట కొత్తూరు మాజీ సర్పంచ్ లోతుగెడ్డ లక్ష్మీనారాయణ నాయుడు, కోయిలాపు సంజీవరావు, రేగేటి కన్నయ్య స్వామి, పడాల వెంకట కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో తారకరామ మహా యజ్ఞం



సరుబుజ్జిలి, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ సరుబుజ్జిలి మండలం రొట్టవలస గ్రామం శ్రీ రామ ఆనందాశ్రమంలో గడచిన మూడు రోజులుగా శ్రీరామ కోటి లిఖిత జప మహాయజ్ఞం ఘనంగా కొనసాగుతుంది. రిత్విలు, వేద పండితులు, తిరుపతి ఇస్కాన్ టెంపుల్‌కు చెందిన అచ్చుత రాఘవ దాస్, పొన్నాడ ఇస్కాన్ టెంపుల్ కు చెందిన లక్ష్మీపతి దాస్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమం జరుగుతుంది. ఆనందాశ్రమ నిర్వాహకులు తొత్తిడి వెంకటరమణ ఆధ్వర్యంలో ఆశ్రమ వద్ద శ్రీరామ కోటి మహా స్తూప ప్రతిష్టాపన మహోత్సవ పూజా కార్యక్రమాలు చేపడుతున్నారు. మూడో రోజులో భాగంగా ఆశ్రమ వద్ద తారక మంత్ర మహా యజ్ఞం నిర్వహించారు. ఈ యజ్ఞ కార్యక్రమంలో మండలం నుండే కాకుండా జిల్లాలో అనేక ప్రాంతాల నుండి వచ్చి రామకోటి మహా యజ్ఞంలో పాల్గొన్నారు.

## కొనసాగుతున్న జనసేన చలివేంద్రం



సరుబుజ్జిలి, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్

గిడుగు రామ్మూర్తి పేరుతో ఇటీవల ప్రారంభించిన చలివేంద్రాన్ని సరుబుజ్జిలి మండలం కేంద్రంలో కొనసాగుతుంది. తీవ్రమైన ఉష్ణోగ్రతను దృష్టిలో పెట్టుకొని ఇటీవల సరుబుజ్జిలి కేంద్రంలో జనసేన మండల నాయకుడు పైడి పైడి మురళీమోహన్ ఆధ్వర్యంలో నాలుగవ రోజు మంగళవారం సబ్జా వాటర్ తో పాటు మజ్జిగ, నిమ్మరసం తో ప్రజలు దాహాన్ని తీరుస్తున్నారు. ఈ సందర్భంగా పైడి మురళీమోహన్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రజలు రద్దీగా ఉంటారని గ్రహించి నిరంతరం పలు రకాల పానీయాలను అందిస్తున్నామన్నారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో గిడుగు రామ్మూర్తి స్ఫూర్తితో ఈ చలివేంద్రమును ఏర్పాటు చేశామని తెలిపారు. జన సైనికులు సహకారముతో నిరంతరము ప్రజలకు సేవలు అందించడమే జనసైనికుల ధ్యేయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు తులగాపు ధనుంజయ్, ప్రధాన కార్యదర్శి, సతివాడ రామకృష్ణ, మురాల మిన్నారా వు, బెండి సురేష్, పైడి కళ్యాణ్, నారాయణ, రమణ, దుర్గాప్రసాద్, జన సైనికులు పాల్గొన్నారు.

## అవంతిలో నిర్వహించిన వరల్డ్ ఎర్త్ డే



భీమునిపట్నం, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ : వరల్డ్ ఎర్త్ డే సందర్భంగా తగరపువలస, అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో అవర్ పవర్ అవర్ ప్లానెట్ అనే థీమ్ తో వరల్డ్ ఎర్త్ డే కార్యక్రమాన్ని నిర్వహించడము జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు వివిధ రకాలైన కాంపిటీషన్స్ పెయింటింగ్, ఎస్సే రైటింగ్, క్విజ్ వంటి కార్యక్రమాలను నిర్వహించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ బి. మురళీకృష్ణ విద్యార్థులకు మనం బలం మన ప్లానెట్ అని కాపాడుకోవలసిన భాద్యత మన అందరిదీ అని వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ ఎ. చంద్రశేఖర్ మరియు ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షరీఫ్ బేసిక్ సైన్స్ డిపార్ట్మెంట్ విభాగాదిపతి పట్నాయక్, గోండు చిన్నయ్య, కనకమాలక్ష్మి మేడం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పలాస పురపాలక సంఘంలో తాగునీటి సమస్య తలెత్తకూడదు

### మున్సిపల్ కమిషనర్ ఎన్.రామారావు.



పలాస,ఏప్రిల్ 22,మేజర్ న్యూస్.పలాస కాశీబుగ్గ పురపాలక సంఘంలో తాగునీటి సమస్య తలెత్తకూడదని మున్సిపల్ కమిషనర్ నడిపేన.రామారావు కోరారు.ఈ దిశగా మంగళవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల శివారు ప్రాంతంలో ఉన్న వార్డుల్లో తాగునీటి సమస్యపై మున్సిపల్ కమిషనర్ రామారావు ఆరా తీశారు.మున్సిపాలిటీ శివారు గ్రామాలైన చిన్నబాడాం,అంతరకుడ్డ, పెసరపాడు,నీలాపురం కాలనీ,తాళ్ల భద్ర, కోసంగిపురం లో కమిషనర్ వారి శానిటేషన్ విధులలో భాగంగా పరిశీలించారు. ప్రధానంగా వేసవి కాలం దృశ్య త్రాగునీటి పై శివారు గ్రామాల ప్రజలతో కలిసి వారితో మాట్లాడారు.ఎక్కడ కూడా మంచినీటి సమస్య లేనట్లుగా ప్రజల నుంచి తెలుసుకున్నారు.అలాగే వీధి దీపాలు కొరకు కూడా ఆరా తీయగా అవి కూడా బాగుగానే పని చేస్తున్నట్లు పర్యటనలో తెలుసుకోవడం జరిగిందని కమిషనర్ తెలిపారు.శానిటేషన్ పరంగా పారసాంబ లో కొన్ని మౌలిక సదుపాయంలు లేకపోవడం వలన కచ్చా కాలువలు ఉండటం వలన అక్కడ ప్రజలు కమిషనర్ దృష్టికి తీసుకురాగా,వెంటనే జెసిబి సహాయంతో మరియు పారిశుధ్య కార్మికులను ఉపయోగించి కచ్చా కాలువ లో పూడికను తీయించడం జరిగిందని తెలిపారు.అలాగే పారసాంబలో రెండు సిసి రోడ్లు,రెండు సిసి కాలువలు అత్యవసరంగా కావాలని అక్కడ ప్రజలు విజ్ఞాపన చేయగా వాటిని మంజూరు కొరకు పలాస శాసనసభ్యులు,కౌన్సిల్ వారి దృష్టికి తీసుకువెళ్లి మంజూరు కొరకు ప్రతిపాదించడం జరుగుతుందని తెలిపారు. అలాగే నీలాపురం కాలనీ,తాళ్లభద్ర లో గల కొన్ని ఆక్రమణలను గుర్తించి వాటిని తొలగించడం జరిగిందన్నారు.అక్కడ బస్ స్టాప్ నిర్మాణానికి స్థానిక ప్రజలు కోరగా సదరు పనిని శాసనసభ్యులు,కౌన్సిల్ దృష్టికి తీసుకొని వెళ్లేటట్లుగా నిర్ణయించామని చెప్పారు.జయ రామచంద్రపురం లో శానిటేషన్ మెరుగుపరచడానికి మరియు మరింత మెరుగైన శానిటేషన్ అందించడానికి అక్కడ గల శానిటేషన్ సిబ్బందిని ఆదేశించడం జరిగిందని,చినబాడాం లో కూడా కొన్ని అనాథరైజ్డ్ లేఔట్లను గుర్తించి వాటిపై చర్యలు తీసుకొనుటకు గాను టౌన్ ప్లానింగ్ సిబ్బందిని ఆదేశించడం జరిగిందని అన్నారు.అడవికొత్తూరు,రాజపురం రెండు గ్రామాలలో కూడా రోజువారి శానిటేషన్ ను కొనసాగించమని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించడం జరిగిందని కమిషనర్ నడిపేన రామారావు స్పష్టం చేశారు.

### వెంకటేష్ ను అభినందించిన

## కేంద్ర మంత్రి రామ్మోహన్..



శ్రీకాకుళం ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ : శ్రీకాకుళం జిల్లా నుండి ఐఏఎస్ గా ఎంపిక కాబడుతున్న బాన్న వెంకటేష్ ను ఫోన్ లో కేంద్రమంత్రి అభినందనలు తెలియజేశారు.ఈ ఏడాది యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం అల్లాడపేట గ్రామా నికి చెందిన వెంకటేష్ ఆల్ఇండియా 15 వ ర్యాంకు సాధించి ప్రతిభ చాటిన సందర్భంగా కేంద్ర పౌర విమానాయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు ఆయనను ఫోన్‌లో అభినందించారు. వెంకటేష్ తండ్రితో కూడా మాట్లాడి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో దేశ సేవలో తన వంతు పాత్ర పోషిస్తూ, జిల్లాకి గర్వకారణంగా మరింతమందికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

## జనసేన పార్టీ కమిటీలు ఏర్పాటు చేయాలి



అరకులోయ,ఏప్రిల్ 22,మేజర్ న్యూస్:

నియోజకవర్గంలో జనసేన పార్టీ కమిటీలను ఏర్పాటు చేయాలని అరకులోయ నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి శెట్టి.చిరంజీవి అన్నారు.మండల కేంద్రం అరకులోయలో నియోజకవర్గ జనసేన పార్టీ విస్తృతస్థాయి సమావేశం మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి శెట్టి. చిరంజీవి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మొదటగా మండల స్థాయిలో 14 మందితో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు.మండల కమిటీ ఏర్పాటు తర్వాత పంచాయతీల వారీగా కమిటీలను ఏర్పాటు చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు.గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు జనసేన పార్టీని బలోపేతం చేయడానికి ఈకమిటీలు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన చెప్పారు.రానున్న సంస్థాగత ఎన్నికల్లో పార్టీ బలపరిచే అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేసే వారికి సముచిత స్థానం కల్పిస్తామని శెట్టి.చిరంజీవి తెలిపారు. తనపై నమ్మకంతో నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలు అప్పగించిన జనసేన పార్టీ అధినేత కొణిదెల.పవన్ కళ్యాణ్ కు పత్రికా ముఖంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానని ఆయన చెప్పారు.ఈ సమావేశంలో జనసేన పార్టీ నాయకులు సమర్ధి. రఘునాథ్,ముల్లంగి. శ్రీనివాసరెడ్డి,బంగురు. రాందాస్,రామకృష్ణ, చిట్టం.మురళి,కోటేశ్వరరావు పడాల్,పెసా కమిటీ ఉపాధ్యక్షులు సుంకరి. ఆనందరావు,సమర్ధి. గురుమూర్తి, బుద్ధు,పెదలబుడు మేజర్ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్ కిల్లో. సత్యానందం,కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రభుత్వ పాఠశాలలను

## బలోపేతానికి కృషి చేయండి

### - ఉప విద్యాశాఖాధికారి జె. విలియమ్స్




కోటబొమ్మాళి, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్: విద్యతో పాటు, క్రీడలు, సహ పాఠ్యాంశాలలోనూ ఉత్తమ ఫలితాలు సాధిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించి, పాఠశాలలను బలోపేతం చేయాలని ప్రజలను టెక్కలి ఉప విద్యాశాఖ అధికారి జె. విలియమ్స్ కోరారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు పిల్లలను పాఠశాలల్లో చేర్పించే ప్రత్యేక కార్యక్రమాన్ని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. గోవిందరావు ఆధ్వర్యంలో ఎం.ఇ.ఓ. సీ.హెచ్. గోవింద్, ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసి ఛైర్మన్ బి. వెంకటరమణ, విద్యార్థులు మంగళవారం వినూత్నంగా చేపట్టారు. ఈ సందర్భంగా ఆటపాటలతో తమ పాఠశాల ప్రత్యేకతలు, విద్యార్థులు సాధించిన పగ్రతి, పాఠశాలలోని సౌకర్యాలు వివరిస్తూ భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ ర్యాలీలో పాల్గొన్న విలియమ్స్ స్థానిక మెయిన్ రోడ్‌లో మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు, తగినన్ని తరగతి గదులు, క్రీడల మైదానం సౌకర్యాలు ఉన్నాయని, విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం సైతం పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, విద్యార్థులకు ఉచిత పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, మధ్యాహ్న భోజనంతోపాటు తల్లికి వందనం పేరుతో ఆర్థిక సహాయం అందిస్తుందని తెలిపారు. పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో గడచిన ఏడాది శతశాతం ఉత్తీర్ణతతో పాటు రాష్ట్రస్థాయిలో నాలుగవ స్థానం, అలాగే క్రీడల్లో జాతీయస్థాయిలో విద్యార్థులు గుర్తింపు పొందారని హెచ్.ఎం. గోవిందరావు తెలిపారు. తల్లిదండ్రులు ఆలోచించి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా తీవ్ర ఎండను కూడా లెక్క చేయక పాఠశాల విద్యార్థినిలు చేసిన కోలాటాలు అందరిని అలరించాయి. తమ పాఠశాలలోనే పిల్లలు ఎందుకు ప్రవేశించి చదవాలనే విషయమై విద్యార్థులు ఆంగ్లంలో మాట్లాడిన తీరు అందరినీ ఆకర్షించింది. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల నుంచి వైశ్యుల వీధి, 1,2,3 వార్డులు, రెడ్డిక వీధి, కరణాల వీధి, నాయి బ్రాహ్మణ వీధి, మెయిన్ రోడ్డు మీదుగా మండల విద్యాశాఖ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు.

### సివిల్ సర్వీస్‌లో మండల

## వాసికి 790వ ర్యాంకు



కోటబొమ్మాళి, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్: మండలం తర్లిపేట పంచాయతీ, చలమయ్య పేట గ్రామానికి చెందిన లింగూడు జోషిబాబు మంగళవారం విడుదలైన సివిల్ సర్వీస్ ఫలితాల్లో 790 ర్యాంకు సాధించి ఎంపిక అయ్యాడు. జోష్ బాబు తండ్రి లింగుడు బాలయ్య మాజీ బీఎస్ఎఫ్ సైనిక ఉద్యోగి, తల్లి లింగూడు రాజ్యలక్ష్మి గృహిని, అలాగే జోషిబాబు చిన్నాన్న, అత్తయ్య పోలీస్ శాఖలో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. జోషిబాబు అగ్నికుల సామజిక వర్గం నుండి సివిల్ సర్వీస్‌లో మొదటి వ్యక్తి కావడం విశేషం. ఆయన ఎంపిక పట్ల అస్సాం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి డాక్టర్ కోత రవి, అభ్యుదయ రైతు కోత మధు సూదనరావు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. అలాగే గ్రామ పెద్దలు అంగ గున్నయ్య, గేదేల వీరన్న స్వామి, గ్రామ యూత్ సభ్యులు లింగూడు జోషిబాబుకు అభినందనలు తెలిపారు.

## టీడీపీ సభ్యత్వ కార్డులు పంపిణీ



గొలుగొండ ఏప్రిల్ 22 మేజర్ న్యూస్

గొలుగొండ లో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. మండల పార్టీ అధ్యక్షుడు శ్రీ అడిగర్ల నానిబాబుమరియు మండల నాయకులు మాజీ జెడ్పిటిసి చిటికెల వేణుగోపాల్ చోద్యం ప్రెసిడెంటు ఆదపు రెడ్డి గోపాలకృష్ణమండలం లో ఉన్న నాయకులు మరియు ప్రతి బూత్ కు సభ్యత్వం కార్డులు పంపిణీ చేశారు.మండలం లో మొత్తం 10800 సభ్యత్వాలు నమోదు అయ్యాయి %ూూ% పురం పంచాయితీ అత్యధికంగా 1623 సభ్యత్వాలు చేసి నియోజకవర్గ స్థాయి లో మొదటి స్థానం లో నిలిచింది.ఈ యొక్క కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీ అడిగర్ల అప్పలనాయుడు గారు , మరియు క్లస్టర్ ఇంచార్జి లు , యూనిట్ ఇంచార్జి లు , బూత్ ఇంచార్జి లు మరియు మండల నాయకులు పాల్గొన్నారు ??

# ఒక్కరితోనే సరిపెట్టొద్దు... ఇద్దరు కంటే ఎక్కువ సంతానానికి ప్రాధాన్యం ఇవ్వండి

## జపాన్ దేశంలో మాదిరిగా ఇక్కడ కూడా పిల్లలకు ఆరోగ్యకర అలవాట్లను నేర్పించాలి : కలెక్టర్ హరేంధిర ప్రసాద్

విశాఖపట్టణం, ఏప్రిల్ 22 ః జనాభా వృద్ధి సిద్ధాంతాన్ని, మేనేజ్మెంటు విధానాన్ని అర్థం చేసుకొని అధిక సంతానానికి ప్రాధాన్యం ఇవ్వాలని, ఒక్కరి కంటే ఎక్కువ మంది పిల్లల్ని కనాలని రాష్ట్ర గిరిజన, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి అన్నారు. ఒకప్పుడు ఇద్దరు ముద్దు అనే వారని, రానురాను ఇద్దరు వద్దు ఒక్కరే ముద్దుగా మారిందని, ఇప్పుడు అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఇద్దరు లేదా ముగ్గురు, అంతకంటే ఎక్కువ అనే నినాదాన్ని ఇవ్వాల్సిన ఆవశ్యకత ఉందని పేర్కొన్నారు. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలున్నా ప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజనాలు ఆగవని, సంక్షేమ పథకాలపై ప్రభావం ఉండబోదని మంత్రి స్పష్టం చేశారు. దీనికి సంబంధించి అధికారిక ఉత్తర్వు కూడా వెలువడినట్లు మంత్రి గుర్తు చేశారు. విశాఖపట్టణంలోని ఉడా చిల్డ్రన్ ఎరీనాలో మంగళవారం జరిగిన పోషణ్ పఖ్వాడా –2025 రాష్ట్ర స్థాయి కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.మహిళలు ఆరోగ్యంగా... ఆనందంగా ఉండాలిమహిళలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి అభిమతమని దానిలో భాగంగా ఇప్పటికే మహిళా శిశు సంక్షేమానికి సంబంధించి పలు నిర్ణయాలు తీసుకున్నారని మంత్రి సంధ్యారాణి గుర్తు చేశారు. అంగన్వాడీ కార్యకర్తలకు, ఆశాలకు గ్రాట్యుటీ, మట్టి ఖర్చుల విషయంలో సానుకూలంగా వ్యవహరించారని, వివిధ రకాల నిధులు మంజూరు చేశారని చెప్పారు. అందుకే చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలను అర్థం చేసుకొని క్షేత్రస్థాయి సిబ్బంది కష్టపడి పని చేయాలని ఐసీడీఎస్, వైద్యారోగ్య శాఖల అధికారులు సమన్వయం వహించి సేవలను మరింత విస్తృతం చేయాలని సూచించారు. అంగన్వాడీల ద్వారా క్రమం తప్పకుండా గర్భిణులకు, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని, పర్యవేక్షించాలని చెప్పారు. పోషణ్ పఖ్వాడా కార్యక్రమంలో భాగంగా మొదటి 1000 రోజులు



పిల్లల సంరక్షణకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికారు. ఊబకాయం లేని పిల్లలు ఉండేలా, ఆరోగ్యకర వాతావరణంలో పెరిగేలా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పోషణ్ ట్రాకర్, సమాజ స్థాయిలో తీవ్రమైన, మితమైన పోషక లోపాలతో బాధపడుతున్న పిల్లలను గుర్తించడానికి నిర్దేశించిన %జహీూవీ (జశీఎఎబఅత్ఎ-దీ్ఖంవ‌స మీుఖుస్త్రవఎవత్ శీట ూఎఛ్వ మీుశ్రీఅబ్‌తీఈఅశీఅ%) మాడ్యూల్‌ను అమలు పటిష్టంగా అమలు చేయాలని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాలతో (40%) పోలిస్తే మైదాన ప్రాంతాల్లో (70%) సిజేరియన్లు అధికంగా ఉంటున్నాయని ఈ పరిస్థితి మారాలని, సాధారణ ప్రసవాలు అధికంగా జరగాలని ఆశా భావం వ్యక్తం చేశారు.

పిల్లల పెంపకం విషయంలో పక్షపాతం వద్దు...

పిల్లల పెంపకం విషయంలో పక్షపాతం ప్రదర్శించరాదని, ఆడ, మగ అనే తేడా ఎట్టిపరిస్థితుల్లోనూ చూపించరాదని తల్లిదండ్రులకు మంత్రి హితవు పలికారు. ఇద్దరికీ సమాన ప్రాధాన్యం ఇవ్వాలని, మంచి విలువలు నేర్పించాలని సూచించారు. టీవీ, ఫోన్ల వినియోగానికి పెద్దలు దూరంగా ఉంటూ పిల్లన్ని కూడా దూరంగా ఉంచాలన్నారు. క్రమశిక్షణతో కూడిన జీవితాన్ని అందించాలని సూచించారు. వారి ముందు తప్పులు చేయరాదని హితవు పలికారు.

# పౌష్టికాహార 7వఉత్సవ వారోత్సవాలు



గొలుగొండ ఏప్రిల్ 22,మేజర్ న్యూస్:–

గొలుగొండ మండలంలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో 7వ పౌష్టికాహార పక్షో ఉత్సవాలు ఏప్రిల్ 8 నుండి 22 వరకు జరిగాయి. పౌష్టిక ఆహార ఉత్సవాలు భాగంగా మండల కేంద్రంలోని ఐ సి డి ఎస్ సి డి పి ఓ శ్రీ గౌరీఆధ్వర్యంలో మంగళవారం అంగన్వాడి కార్యకర్తలు పౌష్టికాహారం, చిన్నారులు తీసుకోవలసిన ఆరోగ్యకరమైన జాగ్రత్తలపై ఈ సందర్భంగా చిన్నారులను కావలసిన ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలపై, చిన్నారులకు జ్ఞానము రావాలన్న తల్లిపాలతోనే మొదలవుద్దని, చిన్నారుల ఆకలి గుర్తించి సమయానికి పౌష్టికాహారం అందించాలని, చిరుధాన్యాలను మరవద్దు ఆరోగ్యానికి అవి ముద్దని ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మరియు గొలుగొండ వైద్యాధికారి వెలుగు ఏపిఎం మరియుఐసిడిఎస్ సూపర్వైజర్ సత్య శ్రీ మరియు అంగన్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సంతబొమ్మాళిలో మద్దతు ధర పై రాగుల కొనుగోళ్లు ప్రారంభం.



సంతబొమ్మాళి, ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ :

మండల కేంద్రంలో పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో రబీ2024–25 కు సంబంధించి కనీస మద్దతు ధర పై రాగుల(రాగి పంట) కొనుగోలు చేయుటకు గాను కొనుగోలు కేంద్రం స్థానిక పి ఏ సి ఎస్ ప్రాంగణంలో మంగళవారం ప్రారంభించారు . కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు జీరు భీమారావు,రెడ్డి అప్పన్న మాట్లాడుతూ చిరుధాన్యపు పంట అయిన రాగి పంటకు మద్దతు ధరపై ప్రభుత్వపరంగా కొనుగోలు కేంద్రం ఏర్పాటుకు ప్రత్యేకంగా కృషిచేసి రైతుల శ్రేయస్సే తన ఏకైక లక్ష్యమని ఆచరణలో చూపిస్తున్న గౌరవ వ్యవసాయ శాఖామాత్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు గారికి రైతులందరి తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతాభివందనాలు తెలిపారు. కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ అసిస్టెంట్ మేనేజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ పొట్టు తీసిన రాగులు క్వింటాల్ ఒక్కింటికి ?4290/–చొప్పున కొనుగోలు ప్రక్రియ పూర్తి చేసిన 20రోజుల్లోగా రైతుల ఖాతాల్లో జమచేస్తామన్నారు. మండల వ్యవసాయాధికారి రాళ్లపేట అప్పారావు మాట్లాడుతూ రాగి పంటను కొనుగోలుకు అనుగుణంగా ప్రాసెస్ చెయ్యడానికి ప్రత్యేక యంత్రం మండలంలోని రైతులకు అందుబాటులో ఉన్న దృష్ట్యా రానున్న సీజన్లలో మండలంలో రాగిపంట విస్తీర్ణం వేలల్లో పెరగడానికి మార్గం ఏర్పడిందని అన్నారు. కార్యక్రమంలో సంతబొమ్మాళి పి ఏ సి ఎస్ ఈ ఓ మాధురి, వ్యవసాయ సహాయకుడు వాదాల బాలకృష్ణ, తెలుగుదేశం పార్టీ నాయకులు పుక్కళ్ళ శ్రీనివాసరావు, కూచిట్టి కాంతారావు, దూపాన వెంకటరమణారెడ్డి, సూరాడ ధనరాజు, శవ్వాన ప్రసాదరావు, మెండ త్రినాధరావు, అట్టాడ తిరుపతిరావు, పల్లి జోగారావు, పప్పుకృష్ణారావు,మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# చేయి చేయి కలిపి రోడ్డు నిర్మించి...

### - ఆదర్శవంతంగా మారిన జయలక్ష్మి నగర్ వ్యాపారులు.



నరసన్నపేట ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ : గ్రామపంచాయతీ అధికారులకు రోడ్డు నిర్మాణం కోసం వినతి పత్రం అందించారు. ఎటువంటి చర్యలు లేకపోవడంతో చేయి చేయి కలిపి కొంత సొమ్మును పోగుచేసి రోడ్డు నిర్మాణ పనులు తనంతట తామే నిర్వహించుకున్న సంఘటన నరసన్నపేట పట్టణంలో జరిగింది. నరసన్నపేట పట్టణంలోని జట్టుకలసి యూనియన్ భవనానికి ఎదురుగా శ్రీరామ్నగర్ నాలుగు వీధులకు జయలక్ష్మి నగరకు వెళ్లే మార్గం చిద్రమై రాళ్లు తేలి, రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. అనేక ప్రమాదాలకు గురవుతున్నా, పలుమార్లు ద్విచక్ర వాహనాలు పల్టీ కొట్టడం వల్ల కాళ్ళు , చేతులు విరిగిన సంఘటనలు, దెబ్బలు తగిలిన సంఘటనలు పలుమార్లు జరిగాయని , మేజర్ పంచాయతీ పాలకవర్గం అధికారులు స్పందించి రోడ్డు నిర్మాణం చేయాలని విజ్ఞప్తి చేస్తూ స్థానిక వీధివాసులు మేజర్ పంచాయతీ ఈవో కు వినతి పత్రం అందించారు. రోడ్డు నిర్మాణానికి చర్యలు చేపడతామని ఈ హామీ ఇచ్చారు. కాలం గడిచింది కానీ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టలేదు. ఎప్పటికీ గ్రామపంచాయతీ అధికారులు పాలకవర్గం స్పందించకపోవడంతో చేయి చేయి కలిపి కొంత మొత్తాన్ని సేకరించి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి పూర్తి చేశారు. స్థానికుల సహకారంతో రోడ్డు నిర్మించుకుని ప్రమాదాల నివారణకు తమ వంతు ప్రయత్నం చేసి పలువురికి ఆదర్శవంతంగా నిలిచారు. స్థానికుల ప్రయత్నానికి పట్టణవాసులు అభినందనలు తెలియజేశారు. స్థానిక వర్తకులు షాపుల యజమానులు తంగుడు తిరుపతిరావు ఆధ్వర్యంలో కొత్తగా బాగుచేసిన సీసీ రోడ్ శ్రీరాంనగర్ 1,2,3,4 వీధులకు జయలక్ష్మి నగర్ 1,2వీధులకు, మారుతి నగర్ చేరుకునేందుకు అత్యవసరమైన ఈ రోడ్డు నిర్మాణానికి వీరు కృషి అభినందనీయం.

# వాహనదారులు హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరి ధరించాలి

### కశింకోట సిఐ అల్లు స్వామి నాయుడు

కశింకోట, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్ :కశింకోట జంక్షన్‌లో ఇన్స్పెక్టర్ అల్లు స్వామి నాయుడు సబ్ ఇన్స్పెక్టర్ మనోజ్ కుమార్ నేతృత్వంలో వాహన తనిఖీలు మంగళవారం నిర్వహించారు. ఈ తనిఖీల సమయంలో వాహనదారులకు హెల్మెట్ ధరించడం, కారులో ప్రయాణించేటప్పుడు సీటబెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవడం గురించి అవగాహన కల్పించారు.ఇటీవల పెరిగిన చలానాలపై కూడా స్థానిక ప్రజలకు వివరించారు. కొత్త చలానాల విధానం ప్రకారం ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన పక్షంలో భారీ జరిమానాలు విధించబడతాయని పోలీసులు హెచ్చరించారు. ప్రజలు తమ ప్రాణాలను రక్షించుకోవడం కోసం, చట్టాలను గౌరవిస్తూ నిబంధనలు పాటించాలని అన్నారు.కశింకోట పోలీసులు ఈ తనిఖీలను నిరంతరం కొనసాగించనున్నారని పేర్కొన్నారు.

# ఎన్. ఆర్. ఐ. మెడికల్ విద్యార్థులు కొవ్వొత్తుల ర్యాలీ



భీమునిపట్నం, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్: తగరపువలస ఎన్. ఆర్. ఐ. మెడికల్ కళాశాలలో గత శనివారం కళాశాల మెడ పై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న మెడికో శ్రీరామ్ దత్త ఆత్మకు శాంతి చేకూరాలని కళాశాల ఆవరణలో సహచర విద్యార్థులు మంగళవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వందలాది మంది మెడికల్ విద్యార్థులు డాక్టర్లు పాల్గొని ,శ్రీరామదత్త అమర్ రహేఅంటూ నినాదాలు చేస్తూ సంఘీభావం తెలిపారు.

# సంతబొమ్మాళి వెల్ఫేర్ అసిస్టెంట్లు నూతన కార్యవర్గం ఎన్నిక



సంతబొమ్మాళి, ఏప్రిల్ 22,మేజర్ న్యూస్ : మండలంలో వెల్ఫేర్ అసిస్టెంట్ ల అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక. ఈ కార్యవర్గంలో అధ్యక్షులుగా బెండి మనోజ్ కుమార్, కార్యదర్శిగా సోమిరెడ్డి వంశీ, కోశాధికారిగా బోర హేమావతి ఎన్నిక కాబడ్డారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి ఎంపిడిఓ, డిప్యూటీ ఎంపీడీవో హర్షం వ్యక్తం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

### ఘనంగా లక్ష్మీ నరసింహ స్వామి

# ప్రధమ వార్షికోత్సవం



సంతబొమ్మాళి, ఏప్రిల్ 22,మేజర్ న్యూస్ : మండలంలో మరువాడ గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రధమ వార్షికోత్సవం మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి జలాభిషేకం చేసి పూజలు చేశారు . రాత్రి శ్రీ లక్ష్మీనరసింహ భజన బృందం వారిచే భజన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, లక్ష్మీ నరసింహ యూత్ పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా గ్రానైట్ క్వారీ లారీ..



మెలియాపుట్టి. ఏప్రిల్ 22. మేజర్ న్యూస్

మెళియాపుట్టి- టెక్కలి రహదారిలో రోడ్డుకు అడ్డంగా భారీ గ్రానైట్ క్వారీ లారీ నిలిచిపోవడంతో సుమారు గంటపాటు ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.మండలంలోని దీనబంధుపురం పంచాయతీ పరిధిలో గల చింతల పోలూరు వద్ద మంగళవారం సాయంత్రం గ్రానైట్ రాయితో టెక్కలి వైపుగా వెళ్తుండగా వంపు తిరుగుతున్న సమయంలో తక్కువ ప్రదేశంలో భారీ వాహనం తిప్పడానికి వీలు కాకపోవడంతో డ్రైవర్ రోడ్డు మధ్యలో నిలవడంతో సుమారు గంటపాటు రోడ్డు పై ట్రాఫిక్ నిలిచింది.దీంతో ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. మెళియాపుట్టి ఎస్ఐ. రమేష్ బాబు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్ క్లియర్ చేయించారు.

## భవిత కేంద్రంలో ఉపకరణాలు పంపిణీ.



మెలియాపుట్టి. ఏప్రిల్ 22. మేజర్ న్యూస్...

మెళియాపుట్టి భవిత కేంద్రంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఉపకరణాలను ఎంఈఓ లు, ఎస్ దేవేంద్రరావు, ఎం పద్మనాభరావు మంగళవారం అందజేశారు. వారు మాట్లాడుతూ ఆల్మికో సంస్థ ద్వారా విద్యార్థులకు ఉపకరణాలు అందించడం అభినందనీయం అన్నారు. గతంలో నిర్వహించిన వైద్య నిర్ధారణ శిబిరంలో అర్హులైనటువంటి 13 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు ఆల్మికో సంస్థ ఏడిఐపి పథకంలో భాగంగా సామాజిక న్యాయం, సాధికారతను సాధించుటకు గాను రోలేటర్స్ (3),బీటీఈ (4),కమోడేటు కుర్చీలు (2),సిపి వీల్ చైర్ (1),ట్రై సైకిల్ (1),ఎల్బో స్టిక్స్(2) విద్యార్థులకు అవసరమైన ఉపకరణాలను అందజేశారు..ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు గణపతి రావు, చైర్మన్ బూర్గాన చినబాబు,సహిత ఉపాధ్యాయులు ఝాన్సీ,శివప్రసాద్, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ సవరణ బిల్లు ఆమోదం దుర్మార్గపు చర్య

### పింఛనుదారులపై కుట్రలు పన్నుతున్న ఎన్డిఏ ప్రభుత్వం




శ్రీకాకుళం ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ :

ఒకపక్క దేశమంతటా పాత పెన్షన్ అమలుకు ఉద్యోగుల అంతా కలిసి పోరాటం చేస్తుంటే ఇవేవీ పట్టని కేంద్రప్రభుత్వం పాత పింఛన్ దారులకు హాని చేసేలా పెన్షన్ సవరణ బిల్లు పేరిట 2025- 2026 ఆర్థిక బిల్లులో భాగంగా మార్చి25వ తేదీన గుట్టు చప్పుడు కాకుండా లోక్ సభ చేత ఆమోదింప చేసిందని ఈ బిల్లును త్వరలోనే రాజ్యసభ కూడా ఆమోదిస్తే తర్వాత రాష్ట్రపతి సంతకంతో ఇది చట్టంగా మారనుందని ఈరకంగా ఎన్నికైన ప్రజాప్రభుత్వాలే వేతన జీవులు పట్ల ఇంత కర్కశంగా వ్యవహరించడం తమను ఎంతో ఆందోళనకు గురి చేస్తుందని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఎస్వీ రమణమూర్తి ఆవేదన చెందారు. నేడు స్థానిక ఎన్ ఆర్ దాసరి క్రాంతి భవన్ నందు ఎస్టీయు నాయకులు లోక్ సభలో పెన్షన్ సవరణ బిల్లు ఆమోదంపై చర్చా కార్యక్రమం ఏర్పాటు చేశారు. పెన్షన్ అనేది ఉద్యోగి హక్కుఅని చివరి దశలో ఒక సామాజిక భద్రతా పథకంఅని అటువంటి పెన్షన్ తొలగింపునకు ప్రభుత్వాలు కుట్రలు చేయరాదని లోగడ సుప్రీంకోర్టు ఎన్నోసార్లు ప్రభుత్వాలను ఆదేశించినా కుటిల నీతితో దుర్మార్గపు ప్రభుత్వాలు పెడచెవిన పెడుతున్నాయని ఎస్వీ రమణమూర్తి అన్నారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రమణ మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పెన్షన్ సవరణ బిల్లు అమలులోకి వస్తే పదవీ విరమణ తేదీ ఆధారంగా పించినధారులు రెండు వర్గాలు అవుతారని వేతన సవరణ కమీషన్ అమలు తేదీ తర్వాత పదవీ విరమణ చెందిన వారికే కొత్త వేతన సవరణ ప్రయోజనాలు వర్తిస్తాయని ముందు పదవి విరమణ చేసిన వారికి పదవీ విరమణ ప్రయోజనాలు వర్తించవని దీనివల్ల పింఛనుధారులు ఎంతగానో నష్టపోనున్నారని దేశంలో ఉన్న ఉద్యోగులు అందరూ సిపిఎస్ రద్దుకు ఉద్యమాలు చేస్తుంటే ప్రభుత్వాలు కేంద్ర ప్రభుత్వం పాత పింఛను పొందే వారికే ఎసరు పెట్టేలా వ్యవహరించడం చేయడం ఎన్డీఏ ప్రభుత్వానికి తగదని పాలక వర్గాన్ని దుయ్య బట్టారు. ఈ సవరణ బిల్లును అమలు చేయడానికి వివధ రాష్టాలు పోటీ పడతాయని తద్వారా మన రాష్ట్రంలో కూడా భాగస్వామ్య ప్రభుత్వం ఉన్నది కాబట్టి మన రాష్టంలో వెంటనే అమలు చేస్తారని దీని వలన లక్షలాది పింఛనుధారులు నష్టపోనున్నారని ఒకపక్క కార్పోరేటర్లకు అన్ని రకాల ఉపశమనాలు కల్పిస్తూ లక్షల కోట్లు మాఫీ చేస్తూ వేతన జీవులు పట్ల మాత్రం దుర్మార్గపు ఆలోచన చేస్తూ వేతన జీవుల నడ్డి విరుస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై మున్ముందు పోరాటాన్ని ఉధృతం చేయవలసిన ఆవశ్యకతను నొక్కి వక్కాణించారు.పై చర్చా కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా కార్యవర్గ సభ్యులు సీపీఎస్, ఓపిఎస్ ఉపాధ్యాయులు, ఉద్యోగులు మాట్లాడి సీపీఎస్, జీపీఎస్,యూపీఎస్ పథకాలలోని లోపాలను ప్రస్తావిస్తూ భవిష్యత్ పోరాటాలకు సిద్ధం కావాలని ఉద్యోగులకు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఎస్టీయు జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రామకృష్ణ, చింతల రామారావు,కె. శ్రీనివాసరావు,జి. తిరుమల రావు, జి.శ్రీనివాసరావు, హెచ్.రామకృష్ణ పలువురు సీపీఎస్,ఓపీఎస్ ఉద్యోగులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నాడు ఐపీఎస్ - నేడు ఐఏఎస్..

**- యు పి ఎస్ సి పరీక్షల్లో సత్తా చాటిన బాన్న వెంకటేష్.**



నరసన్నపేట/ జలుమూరు ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ : శ్రీకాకుళం జిల్లా జలుమూరు మండలం అల్లాడపేట గ్రామానికి చెందిన బాన్న వెంకటేష్ ఈరోజు విడుదలైన సివిల్స్ ఫలితాలలో ఆల్ ఇండియా 15 ర్యాంక్ సాధించి ఐఏఎస్ క్యాడర్ కి ఎంపికయ్యారు. ప్రస్తుతం వెంకటేష్ 2023 ఐపీఎస్ బ్యాచ్ సెలెక్ట్ సెలెక్ట్ హైదరాబాదులో శిక్షణ పొందుతున్నారు. రెండవ ప్రయత్నంలో ఐఏఎస్ సాధించడం పట్ల తల్లిదండ్రులు భాన్న చంద్రరావు, రోహిణి ఆనందం వ్యక్తం చేస్తున్నారు. తమ ఇద్దరు పిల్లలు చిన్ననాటి నుండి చదువుల్లో అమిత ఆసక్తితో ఏదో సాధించాలనే తపనతో ఉన్నత ఆశయాలతో ముందుకు సాగారని, వెంకటేష్ ఎన్ఐటి తిరుచనూరులో బీటెక్ విద్యను అభ్యసించి ఒక ప్రైవేటు సంస్థలో సంవత్సరానికి 16 లక్షల ప్యాకేజీ తో ఉద్యోగం చేస్తూ, ప్రభుత్వ ఉద్యోగ లక్ష్యంతో ఉద్యోగాన్ని విడిచిపెట్టి సివిల్స్ వైపు అడుగులు వేశారు. మొదటి ప్రయత్నంలో ఐపీఎస్ సాధించడం, రెండవ ప్రయత్నంలో ఐఏఎస్ సాధించడం హర్షించదగ్గ పరిణయం. చంద్రరావు రెండవ కుమారుడు బాన్న వంశీ ఇస్రో శ్రీహరికోటలో సైంటిస్ట్ గా పని చేస్తున్నారు. మొదటినుంచి వ్యవసాయ ఆధారిత కుటుంబమైనా పిల్లలను పెద్ద చదువులు చదివించాలనే లక్ష్యంతో చంద్రరావు ఇద్దరు కుమారులను తీర్చిదిద్దారు. బాన్న వెంకటేష్ సివిల్స్ 2023 ఫలితాలలో 467 వ ర్యాంకు సాధించి ప్రస్తుత ఐపీఎస్ శిక్షణలో ఉన్న బాన్న వెంకటేష్ సివిల్స్ 2024 ఫలితాలలో అంతకంటే మెరుగుగా సాధించి 15వ ర్యాంకు కైవాసం చేసుకున్నాడు. మంగళవారం సివిల్స్ ఫలితాలలో 15వ ర్యాంకు సాధించిన విషయం తెలిసిన వెంటనే అతడి తల్లిదండ్రులు చంద్రరావు,రోహిణి అతని కుటుంబ సభ్యులు ఆనందము వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి,అల్లాడ గ్రామానికి చెందిన జలుమూరు మండలం జడ్పీటీసీ మెండ విజయశాంతి రాంబాబు, గ్రామ సర్పంచ్ కళ్యాణము శ్రీనివాసరావు తో పాటు గ్రామస్తులు బాన్న వెంకటేష్ కు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వెంకటేష్ తమ్ముడు కూడా ఇస్రోలో సైంటిస్ట్ గా పని చేస్తున్నాడు. వెంకటేష్ తండ్రి రైతు, తల్లి గృహిణి, వెంకటేష్ ప్రాథమిక విద్యాభ్యాసం అంతా అల్లాడుపేటలోనే సాగింది. పదవ తరగతి వరకు మనసబ్ పేట ఓ ప్రైవేటు స్కూలులో విద్యను అభ్యసించాడు. అనంతరం ఇంటర్ ఓ ప్రైవేట్ కళాశాలలో పూర్తి చేశాడు. చిన్నతనం నుంచి కృషి పట్టుదలతో చదివి వెంకటేష్ ఈ స్థాయికి చేరుకున్నట్లు ఆయన మిత్రులు, శ్రేయోభిలాషులు పేర్కొన్నారు.

### వైభవముగా జడ్డమ్మతల్లి

## ఆలయ వార్షికోత్సవం వేడుకలు.



మెలియాపుట్టి. ఏప్రిల్ 22. మేజర్ న్యూస్.....మెళియాపుట్టి మండలం కోసమాల లో జడ్డమ్మతల్లి ఆలయ ప్రథమ వార్షికోత్సవం వేడుకలుమ వైభవముగా మంగళవారం నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారికి మహిళలు ముర్రాటలతో పాటు పసుపు కుంకుమ, నైవేద్యం సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మధ్యాహ్నం అన్నదాన సంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. కోసమాల, వసుంధర, తదితర గ్రామాల ప్రజలు నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమములో డి .సుందర్ రావ్, ఎస్. దయానంద్, సురేష్, ఆదినారాయణ, ప్రసాద్ , రవి , భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## జలవనరుల మంత్రికి కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి అభినందన ఆహ్వానం.



నరసన్నపేట ఏప్రిల్ 22 మేజర్ న్యూస్ : ఉత్తరాంధ్ర ప్రాజెక్టుల పరిశీలన పర్యటనలో భాగంగా శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం వంశధార లెఫ్ట్ ఛానల్ మదనగోపాల సాగరం ప్రాజెక్ట్ పరిశీలనకు విచ్చేసి రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాము అందజేషి శాలువతో సత్కారించిన ఆంధ్రప్రదేశ్ కళింగ కార్పొరేషన్ చైర్మన్ రొనంకి కృష్ణం నాయుడు. రాష్ట్ర మంత్రి వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడును మర్యాదపూర్వక ఆహ్వానం పలికారు . ఈ కార్యక్రమంలో నరసన్నపేట నియోజకవర్గ తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# జిఓ నెం 30 ప్రకారం పేదల ఇళ్ళకు పట్టాలు మంజూరుచేయాలి

మధురవాడ, ఆరిలోవ ప్రాంతాల్లో లక్షలాదిమంది పేద, మధ్యతరగతి ప్రజలకు 2015, 2017 సంవత్సరంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 296, 388 జిఓల ప్రకారం ఇచ్చిన పట్టాలను రిజిస్ట్రేషన్ చేయాలని, జిఓ 30 ప్రకారం పేదల ఇళ్ళకు పట్టాలు మంజూరు చేయాలని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆర్ కె ఎస్ వి కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. మద్దిలపాలెం జోన్ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం విశాఖ రూరల్ తహశీల్దార్ కార్యాలయం వద్ద కొత్త పట్టాలు, గతంలో ఇచ్చిన పట్టాలకు రిజిస్ట్రేషన్‌కోసం వేలాదిమందితో ఆందోళన చేపట్టింది. జోన్ కార్యదర్శి వి కృష్ణా రావు అధ్యక్షతన జరిగిన ఈ ధర్నాలో కుమార్ పాల్గొని మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా ప్రభుత్వభూముల్లోనూ, పోరంబోకు స్థలాల్లోనూ, కొండవాలు, మురికివాడల ప్రాంతాల్లోనూ రేకులు షెడ్, శ్లాబులు వేసుకొని జీవిస్తున్నవారికి ప్రభుత్వం రిజిస్ట్రేషన్‌తో కూడిన పట్టా మంజూరు చేయాలని డిమాండ్ చేసారు. వివాదస్పద స్థలాల్లో ఉన్న వారికి ప్రభుత్వమే పరిష్కారం చూపి వారికి పట్టాలు మంజూరు చేయాలన్నారు. ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబాలు తలదాచుకోవడానికి ప్రభుత్వ సొంతంటి కళ ఎలాగూ నెరవేర్చలేకపోతున్నదని, కనీసం పేదలు వేసుకున్న ఇళ్ళకు పట్టా కాగితం ఎందుకు ఇవ్వడం లేదన్నారు. జైల్ రోడ్డులో ఉన్న రామకృష్ణాపురం లో 600 మంది బడుగు బలహీన వర్గాలకు పట్టాలు ఇవ్వకుండా మోసగిసాగిస్తున్నారని ఆరోపించారు. నేడు ప్రభుత్వం ఇళ్ళు, ఇళ్ళపట్టాలు ఇస్తున్నామని ఆర్భాటం, జివోలు తప్ప వాటిని పేదవాడికి అమలు చేయడంలేదని విమర్శించారు. జిఓ నెం 296, 388 ప్రకారం కొంతమందికి పట్టాలు జారీచేయగా వీటికి మార్కెట్ వాల్యూ పట్టాలు మంజూరు చేస్తామని చెప్పి కొద్దిమందికి పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుంది. ఈ పట్టాలు రిజిస్ట్రేషన్ చేస్తామని చంద్రబాబు ఇచ్చిన హామీ నెరవేరలేదు. తరువాత అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం రిజిస్ట్రేషన్లు అయిపోతున్నాయని ప్రజల్ని నమ్మించి మోసగించడంతో వైసిపిని ఓడించి నేడు టిడిపి కూటమికి పట్టంకట్టారు. ప్రజలకు ఇచ్చిన హామీలు



నిలబెట్టుకోవాలని కోరారు. పట్టా రిజిస్ట్రేషన్ అయితే పట్టాదారుని తదనంతరం పిల్లల పేరుకు మారడంతో పాటు వారి కుటుంబ అవసరాలకోసం బ్యాంకులో తనఖాపట్టి లోన్లు తీసుకోవడానికి, ఆడపిల్లలు పసుపుకుంకుమల క్రింద ఇవ్వడానికి ఉపయోగపడుతుందన్నారు. కనుక తక్షణమే పట్టాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ ప్రారంభించాలని, పట్టాలు లేనివారికి పట్టా మంజూరు చేయాలని డిమాండ్ చేసారు కబ్జాదారులకు, రాజకీయ అండదండలున్నవారికి ఎటువంటి ఆటంకాలు లేకుండా పట్టాలు ఇవ్వడమే కాకుండా వాటిని రిజిస్ట్రేషన్ కూడా చేయడానికి సహకరించకపోవడం దురదృష్టకరమన్నారు. పేదలు, బలహీనవర్గాల ప్రజలకు కూడా ఆటంకాలను తొలగించి ప్రతి ఇంటి యజమానికి శాశ్వత పట్టా మంజూరు చేయాలని కోరారు. లేనిపక్షంలో మండలంలో అన్ని కాలనీల నుండి ప్రజలను కదిలించి ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మద్దిలపాలెం జోన్ సభ్యులు డి.అప్పలరాజు, డి.కొండమ్మ, డి.నాగరాజు, పి.శంకరరావు, పి.వెంకటరావు, కె.కుమారి, కాంత, ఐసి నాయుడు, ఈ ఆదినారాయణ, జే ఆర్ నాయుడు, రామకృష్ణ పురం గ్రామ సంఘం నాయకులు బాబురావు, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

### మదనగోపాలసాగరం

## అభివృద్ధిపై మంత్రి హామీ



టెక్కలి మేజర్ న్యూస్ 22:

శ్రీకాకుళం జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు స్పష్టం చేశారు. మంగళవారం టెక్కలి నియోజకవర్గంలోని మదనగోపాలసాగరం వద్ద ఆయన జిల్లా అధికారులతో కలిసి రిజర్వాయర్‌ను పరిశీలించారు. ఆయనతో పాటు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పాల్గొన్నారు. మదనగోపాలసాగరయవందల ఎకరాల సస్యశ్యామలంటెక్కలి మండలం సమీపంలోని మదనగోపాలసాగరం వందల ఎకరాలకు సాగునీరు అందించే ముఖ్య రిజర్వాయర్‌గా ఉన్నదని గుర్తించిన మంత్రులు... దీన్ని పర్యాటకంగా అభివృద్ధి చేయడమే కాకుండా, అవసరమైన నిధులు మంజూరు చేసి పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. వెనుకబడిన సాగునీటి రంగానికి ఊపిరితిత్తులుగా కూటమి పాలన"2014-19 మధ్య కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేసినా, ఆ తర్వాత ప్రభుత్వం మారిన తర్వాత సాగునీటి రంగం పూర్తిగా నిర్వీర్యమైంది" అని అచ్చెన్నాయుడు విమర్శించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించి, రైతులకు సకాలంలో సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టుతోందని తెలిపారు. చైన్ ఆఫ్ ట్యాంక్ అభివృద్ధిపై దృష్టిఈ సందర్భంగా వంశధార ఎడమ ప్రధాన కాలువ పరిధిలోని సీత సాగరం సహా 22 చెరువులను "చైన్ ఆఫ్ ట్యాంక్స్" మోడల్‌గా అభివృద్ధి చేయాలని సూచించారు. డీసిల్టేషన్, గట్ల బలోపేతం, శాశ్వత భద్రతపై చర్యలు తీసుకోవాలని దీనిపై పూర్తి నివేదికల రూపొందించి త్వరగా అందజేయాలని వంశధార ఎస్ఈ పీవీ. తిరుపతిరావును మంత్రి నిమ్మల ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ, నీటిపారుదల శాఖ అధికారులు పాల్గొన్నారు

### రేషన్ డీలర్ల నియామక పత్రాలను

## అందజేసిన ఎమ్మెల్యే బేబినాయన:



బొబ్బిలి, ఏప్రిల్ 22: మేజర్ న్యూస్:

బొబ్బిలి రెవెన్యూ డివిజనల్ కార్యాలయంలో నూతనంగా నియమించబడిన రేషన్ డిపో డీలర్లు కు మంగళవారం బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన), ఆర్డీవో రామ్మోహన్ రావు లు నియామక పత్రాలు అందజేశారు. బొబ్బిలి రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉన్న నాలుగు మండలాలకు, మునిసిపాలిటీ కి సంబంధించిన 16 మందికి రేషన్ డీలర్ల నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ నమ్మకంగా ప్రజలకు సేవ చేసి,తూనికలో హెచ్చుతగ్గులు లేకుండా చూడాలని, సకాలంలో సరుకులు అందించాలన్నారు. నియామక పత్రాలు పొందిన రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం శ్రీను, బొబ్బిలి డివిజనల్ పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దారు రెడ్డి సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చిలకలపల్లి గ్రామంలో విద్యుత్ అభివృద్ధి పనులు కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బోనాల

బలిజపేట మంగళవారం చిలకలపల్లి గ్రామంలో సుమారుగా 42 లక్షల రూపాయలతో విద్యుత్ సంబంధించిన పనులు మార్పిడి కొరకై నిధులు కేటాయించిన పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే బోనాల విజయ్ చంద్ర గ్రామంలో బీసీ కాలనీ వద్ద రోడ్డు మార్గంలో విద్యుత్తు తీగలు ప్రమాద స్థాయిలో ఉన్నాయని మరియు మార్గాన్ని మధ్యలో స్తంభాలతో ఉండటంతో రహదారికి ఇబ్బంది ఉందని గ్రామస్తులు తెలియపరచుగా చొరవ తీసుకుని తన నిధుల నుంచి 42 లక్షలు మంజూరు చేసి పనులకు శంకుస్థాపన నేడు చేశారు విద్యుత్ ఘాతకానికి గురైన వ్యక్తిని పర్యమర్శించి నేనున్నాను అంటూ భరోసా ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పెంకి వేణు నాయుడు బూరాడ రవికుమార్ గులుపల్లి మురళి జనసేన నాయకులు మరియు తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత.



కొత్తూరు ఏప్రిల్ 22(మేజర్ న్యూస్) కొత్తూరు నుండి అక్రమం గా రవాణా చేస్తున్న పశువులను స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ అమీర్ అలీ పట్టుకొన్నారు. రవాణా చేస్తున్న వ్యక్తి పై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. మండలం లోని కుంచాలపేట జంక్షన్ వద్ద వాహనాలు తనికీ చేస్తుండగా బోలారా వ్యాన్ లో పశువులను బలద గ్రామానికి చెందిన బోరవేల్లి షణ్ముఖరావు ను అదుపు లోనికి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.


### కమ్యూనిటీ పోలీసింగ్ భాగంలో

## ఉచిత పాలిటెక్నికల్ కోచింగ్ శిక్షణ పూర్తి



గొలుగొండ ఏప్రిల్ 22 మేజర్ న్యూస్కృష్ణ దేవి పేటకమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా పోలీసుల అధికారి వై తారకేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పాలిటెక్నిక్ ,ఏపీఆర్జేసీ కోచింగ్లో భాగముగా 32 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మా ఆహ్వానం మేరకు ఉచితంగా క్లాసులు చెబుతున్న ముగ్గురు డీఎస్సీ కి ప్రిపేర్ అవుతున్న వాలంటీర్స్ 1 మ్యాథ్స్ ఎమ్ నాని బాబు ఎమ్మెస్ సి బి ఈ డి ఫిజిక్స్ బి రాజేష్ ఎమ్మెస్ సి బి ఈ డి కెమిస్ట్రీ సిహెచ్ రాజు ఎం ఎస్ సి ఆర్గానిక్ కెమిస్ట్రీ వారికి కృష్ణాదేవి పేట పోలీసు వారి తరఫున నుండి ఈరోజు వారికి సన్మానించి డీఎస్సీకి ఉపయోగపడే కొన్ని బుక్స్ మరియు జ్ఞాపకాలు ఇవ్వడమైనది అదేవిధంగా విద్యార్థులు కుకూడా ఒక్కొక్కరికి 300 రూపాయలు విలువచేసే పాలిటెక్నికల్ కోచింగ్ బుక్స్ ఇవ్వడమైనది ఈ కార్యక్రమంలో కృష్ణా దేవి పేట ఎస్ఐ వైతారకేశ్వరరావు వారి సిబ్బంది పాల్గొనమైనది

## శ్రీ నీలమ్మ తల్లి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



అల్లిపురం మేజర్ న్యూస్:ఈజు పోర్ట్ వెంకటేశ్వర స్వామి ఆలయం లో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో పూజా నిర్వహించి, తీర్థ ప్రసాదములు అందజేశారు. అనంతరం వేద పండితులు ఆశీర్వచనం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి సంబంధించిన వివరాలను స్వయంగా అడిగి తెలుసున్నారు. త్వరలో ఆలయంలో మరిన్ని సౌకర్యాల కల్పనలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక వార్డు కార్పొరేటర్ సాధిక్ గారు, జనసేన పార్టీ అధ్యక్షులు చిన్న గారు, వార్డు నాయకులు ప్రణీత్, తాతారావు, శ్రీను , టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..వెలంపేటలో కొలువైన శ్రీశ్రీశ్రీ నీలమ్మ తల్లి పండుగ మహోత్సవ వేడుకలో ఎమ్మెల్యే శ్రీ వంశీకృష్ణ శ్రీనివాస్ గారు పాల్గొన్నారు. అమ్మవారి ఆలయ కమిటీ ,స్థానిక నాయకులు ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ గారికి ఘనంగా సాదర స్వాగతం పలికార అనంతరం అమ్మవారి గర్భాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టేజ్ ప్రోగ్రాంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ అమ్మవారి జాతర మొహొత్సవములు మరింత ఘనంగా జరగడానికి కృషి చేస్తానని, వచ్చే సంవత్సరం సాంస్కృతిక కార్యక్రమాలు పెరిగే విధంగా సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ విల్లూరు భాస్కరరావు గారు, పార్టీ శ్రేణులు శంకర్ గారు, అశోక్ గారు, నాగేష్, శ్రీను , గణేష్, తదితర నాయకులు పాల్గొన్నారు..

## జిల్లాలో 8 కోట్ల రూపాయలు హౌసింగ్ బకాయి లు చెల్లించాం.

### పిడి జి. మురళీమోహన్.



రామభద్రపురం ( మేజర్ న్యూస్ ఏప్రిల్ 22. జిల్లాలో హౌసింగ్ బకాయిలు 8 కోట్ల రూపాయలు వరకు చెల్లించామని హౌసింగ్ పీడీ జి. మురళీమోహన్ అన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక హౌసింగ్ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో జూన్ 12న గృహప్రవేశాలు టార్గెట్ కు లక్ష్యంగా పెట్టుకున్నామని, 11, 6 48 గృహాలు గాను4,006 పూర్తి అయ్యాయన్నారు. లేఔట్ లో సొంతస్థలాల్లో నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. మధ్యలో ఆగిపోయిన గృహాలకు ఎస్సీ ఎస్టీ 70 వేల రూపాయలు, బీసీలకు 50 వేల రూపాయలు వాళ్ళు అకౌంట్లో జమ చేయడం జరిగిందన్నారు. కొత్త గృహాలకు34,719 దరఖాస్తుల వచ్చాయని, బొబ్బిలి, అర్బన్లలో 918 మంజూరుకు ఎల్ పి కు పెట్టాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. గృహాలు నిర్మాణమునకు రెండు లక్షల 50 వేల రూపాయలు మంజూచేయడం జరుగుతుందన్నారు. ఎన్టీఆర్ గృహకల్ప కింద 12 వేల గృహాలకు బిల్లులు చెల్లించడం జరుగుతుందన్నారు. వచ్చే నెల17 తేదీ నాటికి గృహాలు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. హౌసింగ్ పరంగా ఎటువంటి నిధులు పెండింగ్లో లేవని చెప్పారు. ఇతని వెంట హౌసింగ్ ఈ ఈ జి.వి రంగారావు, ఏఇఏ.వెంకటేష్, సిబ్బంది ఉన్నారు.

## డ్రోన్ సహాయంతో ఓపెన్ డ్రింకింగు రైడ్స్ నిర్వహించిన పోలీసులు

### - విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



విజయనగరం క్రైమ్, ఏప్రిల్ 22, మేజర్ న్యూస్:విజయనగరం పట్టణం వన్ టౌన్, టూ టౌన్ పోలీసు స్టేషను పరిధిలోని శివారు ప్రాంతాల్లో ఏప్రిల్ 21న ఓపెన్ డ్రింకింగు చేస్తున్న వారిపై పోలీసులు డ్రోన్స్ సహాయంతో రైడ్స్ నిర్వహించి, ఓపెన్ డ్రింకింగుకు పాల్పడుతున్నవారిని అదుపులోకి తీసుకొని, వారిపై కేసులు నమోదు చేసారని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, ఐపిఎస్ మాట్లాడుతూ - విజయనగరం 1వ, 2వ పట్టణ పోలీసులకు వచ్చినఖచ్చితమైన సమాచారంతో ఉడా కాలనీ, దుప్పాడ, అయ్యన్నపేట, గాజులరేగ, వైఎస్ఆర్ నగర్, నారాయణపురం, బాబామెట్ట ఏరియాల్లో బహిరంగ ప్రదేశాల్లో ఓపెన్ డ్రింకింగుకు పాల్పడుతున్న వారిపై డ్రోన్ ను పంపి, శివారు ప్రాంతంలో కొంతమంది వ్యక్తులు ఓపెన్ డ్రింకింగుకు పాల్పడుతున్నట్లుగా నిర్ధారించుకొని, వారిపై రైడ్స్ నిర్వహించినట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. వన్ టౌన్ పోలీసు స్టేషను పరిధిలో ఓపెన్ డ్రింకింగుకు పాల్పడుతున్న వారిపై 12 కేసులు, టూ టౌన్ పోలీసు స్టేషను పరిధిలో ఓపెన్ డ్రింకింగుకు పాల్పడుతున్న వారిపై 9 కేసులను నమోదు చేసామన్నారు. పేకాట, ఓపెన్ డ్రింకింగు, ట్రాఫిక్ రెగ్యులేషను, జాతర్లు, దర్నాల నిర్వహణలో అనుమానస్పద వ్యక్తుల ఆచూకీని కనిపెట్టేందుకు డ్రోన్వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ తెలిపారు.నేర నియంత్రణలోను, శివారు ప్రాంతాల్లో అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు డ్రోన్స్ ను వినియోగించాలని, శివారు ప్రాంతాలపై నిఘా పెట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

# తోటపల్లి కాలువ సమస్యలపై మంత్రికి వినతి



చీపురుపల్లి ఏప్రిల్ 22 మేజర్ న్యూస్: చీపురుపల్లిలో గల తోటపల్లి కాలువకు సంబంధించి పలు సమస్యలపై జిల్లా పర్యటనకు వచ్చిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు కి టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ మల్లిక్ నాయుడు వినతిపత్రం అందజేశారు. జిల్లా పర్యటనలో భాగంగా నెల్లిమర్లలో గల తారకరామ తీర్థసాగరం ప్రాజెక్టు సందర్శనకు విచ్చేసిన రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రివర్యులు నిమ్మల రామానాయుడు ని రామ మల్లిక్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి చీపురుపల్లి నియోజకవర్గ ఇరిగేషన్ ప్రోజెక్టుల పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యువనేత రామ మల్లిక్ నాయుడు మాట్లాడుతూ టైటిల్ వివాదాలు, తప్పుడు చెల్లింపులు, తక్కువ నష్టపరిహారం కారణంగా రైతుల నుండి ప్రతిఘటన వంటి పలు కారణాల తో చీపురుపల్లి నియోజకవర్గం యొక్క పరిహారం మొత్తం పెండింగ్లో రెవెన్యూ డిపాజిట్లలో ఉందని ఎస్ డి సి యూనిట్ 1 కింద రెవెన్యూ డిపాజిట్లలో ఉంచబడిన మొత్తం రికార్డుతో పాటు పరిహారం మొత్తాన్ని యూనిట్ 3 అధికార పరిధికి భూమి కోల్పోయిన వారికి నష్టపరిహారం ఏర్పాటు చేయడానికి కృషి చేయాలని మంత్రి నిమ్మల రామానాయుడుని ఆయన కోరారు. ఆయకట్టుకు టెయిల్ ఎండ్ రీచ్‌ల వరకు నీటి సరఫరా విజయవంతం కావడానికి, శాశ్వత ప్రాతిపదికన లస్కర్లను నియమించడం తక్షణ అవసరం ఉందన్నారు. ఎస్ జీ ఎల్ తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్ట్ యొక్క కుడి ప్రధాన కాలువ కి.మీ 107.500 నుండి కి.మీ. 108.500 దేవాడ మైనింగ్ ప్రాంతం గుండా వెళుతోందని మరియు ఆర్ బి ఎస్ ఎస్ డి అండ్ ఎఫ్ ఎన్ దాస్ కంపెనీ అధికారులు, ప్రభుత్వం మధ్య పరస్పర అవగాహన మేరకు గతంలో కాలువను తవ్వడం జరిగిందని వివరించారు.ఖరీఫ్ 2024-25 నీటి నియంత్రణ సమయంలో ఎస్ జి ఎల్ తోటపల్లి బ్యారేజీ ప్రాజెక్ట్ కుడి ప్రధాన కాలువను ఇటీవల పరిశీలించిన సందర్భంగా సదానందపురం మైనింగ్‌లోకి కి.మీ.107.500 మరియు కి.మీ.108.300 మధ్య కాలువ నీరు కొనసాగడం గమనించి, తక్షణమే మైనింగ్ కార్యకలాపాలను పునరుద్ధరించకపోతే బెంచ్‌ల పునరుద్ధరణ జరగదని పేర్కొన్నారు. కాలువ గట్టు వైఫల్యం ఇది రాబోయే ఖరీఫ్ 2025 సీజన్‌లో ఐదు మండలాల్లోని 81 గ్రామాలలో 28,804 ఎకరాల ఆయకట్టును కోల్పోయే అవకాశం ఉందన్నారు. త్వరగా ఈ సమస్యను పరిష్కారం చేయాలని మంత్రి ని రామ మల్లిక్ నాయుడు కోరారు.గుర్ల మండలం తాతవారికిట్టలి గ్రామం వద్ద ఉన్న గడిగెడ్డ రిజర్వాయర్ పనులు నత్తనడకన సాగుతున్నాయని త్వరితగతిన పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని రామ మల్లిక్ నాయుడు మంత్రి రామానాయుడు గారికి విజ్ఞప్తి చేశారు.

## విజిలెన్స్, లీగల్ మెట్రాలాజి మరియు రెవెన్యూ అధికారులు సమక్షంలో పెట్రోల్ బంక్, హెుటల్ తనిఖీ:



బొబ్బిలి, ఏప్రిల్ 22: మేజర్ న్యూస్:

బొబ్బిలి పట్టణం లో గల పలు పెట్రోల్ బంక్ లు, హెుటల్ ను మంగళవారం లీగల్ మెట్రాలాజీ, విజిలెన్స్ మరియు రెవెన్యూ అధికారులు ఆకస్మికంగా తనిఖీ చేశారు. గృహ అవసరాల నిమిత్తం వాడవలసిన డొమెస్టిక్ సిలిండర్ లను హెుటల్ లో వాడుతున్నారని వచ్చిన సమాచారం మేరకు ఈ రోజు మధ్యాహ్నం విజిలెన్స్ మరియు సివిల్ సప్లై అధికారులు డాల్ఫిన్ హెుటల్ లో తనిఖీ పైకి చేయగా 3 డొమెస్టిక్ సిలిండర్ లను సీజ్ చేసి, సదరు హెుటల్ యాజమాన్యం పై కేసు నమోదు చేయడమైనదని తహసీల్దార్ ఎం. శ్రీను తెలిపారు.ఈ కార్యక్రమంలో సివిఎస్ డిటి రెడ్డి సాయికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి కేసులో మరొకరు అరెస్టు



రామభద్రపురం, మేజర్ న్యూస్ ఏప్రిల్ 22 గంజాయి రవాణా కేసులో నమోదు కాబడిన అయిదవ ముద్దాయిని మంగళవారం అరెస్టు చేసినట్టు బొబ్బిలి రూరల్ సీఐ నారాయణరావు తెలిపారు. ఈ నెల 14వ తేదీన కొట్టక్కి వద్ద గంజాయి అక్రమంగా రవాణా చేస్తు తప్పించుకుని తిరుగుతున్న అల్లూరి సీతారామరాజు జిల్లా అల్లూరి మండలంకు చెందిన కొర్ర యోగీశ్వరరావును అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్టు తెలిపారు. స్థానిక బైపాస్ రోడ్డు వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న ఇతనిని విచారించగా నేరాన్ని అంగీకరించాడని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ వెలమల ప్రసాదరావు, ఏఎస్ఐ అప్పారావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు

## పౌష్టికాహారం తీసుకోవడంతోనే ఆరోగ్యం మెరుగు






రామభద్రపురం, మేజర్ న్యూస్ ఏప్రిల్ 22గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని మెరుగు పరచుకోవచ్చునని ఐసీడీఎస్ సూపర్వైజర్ కృష్ణకుమారి తెలిపారు. పౌష్టికాహార వారోత్సవాల్లో భాగంగా మంగళవారం సోంపురం గ్రామంలో అవగాహనా సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పౌష్టికాహారం పై దృష్టి సారించాలని సూచించారు. ముఖ్యంగా పిల్లల్లో రక్తహీనత తగ్గించడానికి తమవంతు కృషి చేయాలని సూచించారు. అనంతరం వివిధ పౌష్టికాహార ఉత్పత్తులను ప్రదర్శించారు. అలాగే గ్రామంలో భారీ ఎత్తున ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సూర్యకుమారి, అంగన్వాడీ టీచర్లు, కార్యకర్తలు పాల్గొన్నారుు